25-11Pg1exHMNWJQE.qxd:25-11Pg1exHMNWJQE.qxd 01/01/01 10:00 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

25-11-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 297 పేజీలు: 12 వెల: 6.50

వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువత కీలకం: ప్రధాని
ఇక నాటో దేశాలపై రష్యా సైబర్ దాడులు 9



## విస్తృత అమరావతికి మెగా ప్రణాళిక!

### రాజధాని ప్రస్తుత విస్తీర్ణం: 217 చ.కి.మీ
### ప్రతిపాదిత విస్తరణ: 534 చ.కి.మీ
### వేగంగా అడుగులు వేస్తున్న సిఆర్‌డిఎ

**విజయవాడ, నవంబరు 24, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతి పరిధిని భారీగా విస్తరించే దిశలో రాష్ట్రప్రభుత్వం ఉన్నతాధికారులు,మేధావులతో సంప్రదింపులు జరుపుతుంది.రాజధాని ప్రస్తుతం 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉండి.భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదిత నగరాన్ని 534కి.మీకు విస్తరించాలని ప్రతిపాదనదిశలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. అమరా >>2

## అమరావతి, పోలవరం ఎపికి రెండు కళ్లు

### నిర్దిష్ట వ్యవధిలో పోలవరం పూర్తి
### ఎత్తు కచ్చితంగా 45.72 మీటర్లు
### ఇసుక అక్రమ తవ్వకాలపై ఫిర్యాదులకు సరికొత్త వ్యవస్థ: సిఎం చంద్రబాబు



**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి అమరావతి, పోలవరం రెండు కళ్లు లాంటివని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు. నిర్దిష్ట వ్యవధిలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు.ఇది రాష్ట్రానికి గేమ్ చేంజర్ అని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు కచ్చితంగా 45.72 మీటర్లు ఉంటుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, ప్రాజెక్టు ఇతరంశాలపై ఆయన ఎక్స్ (పూర్వపు ట్విటర్) వేదికగా వెల్లడించారు.

రాష్ట్రంలో ఇరిగేషన్ వ్యవస్థకు పునర్‌జీవమిస్తున్నట్లు తెలిపారు.కీలకంగా పోలవరం ప్రాజెక్ట్‌ను 2027 నాటికి పూర్తి చేసే దిశలో ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం సాగునీటి పథకాలపై అవగాహన లేని వారిని జలవనరుల శాఖ మంత్రులను చేసింది.గత ప్రభుత్వంలో జలవనరుల శాఖ మంత్రికి టీఎంసీకి, క్యూసెక్కులకు తేడా తెలియదని వ్యాఖ్యానించారు. పోలవరం పనులు గురించి గత ప్రభుత్వాన్ని అడిగితే పర్సెంటా, హాఫ్ పర్సెంటా అని హేళనగా మాట్లాడారన్నారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేవలం 3.08 శాతం పనులే చేసిందన్నారు. 2014-19 మధ్య కాలంలో పోలవరం ప్రాజెక్టుపై రూ.16,493 కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు వెల్లడించారు. జగన్ ప్రభుత్వం పోలవరంపై ఖర్చు చేసింది రూ.4,099 కోట్లేనని తెలిపారు. ఏపీకి జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిందని, రెండేళ్లలో రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించిందని చంద్రబాబు పేర్కొన్నారు. జనవరి నుంచి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభమవుతుందని చెప్పారు. డయాఫ్రం వాల్ నిర్మాణం 2026 మార్చి లోపు పూర్తవుతుందని అన్నారు. 2027 లోపు పోలవరం పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ఇక ఎక్స్‌వేదికలోని మరో పోస్టులో మద్యం అమ్మకాలు పారదర్శకంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేవలం వైన్ షాపుల ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని చెప్పారు. ఎవరైనా బెల్టు షాపులు పెడితే... వారి బెల్టు తీస్తామని మాస్ వార్నింగ్ ఇచ్చామన్నారు.. బెల్టు షాపులు లేకుండా స్థానిక >>2



## 29న రాష్ట్రానికి ప్రధాని మోడీ

### రూ. 149.16 కోట్లతో విశాఖ రైల్వే జిఎం కార్యాలయానికి శంకుస్థాపన
### దక్షిణకోస్తా రైల్వే జోన్ ప్రక్రియ షురూ

**గుంతకల్లు రైల్వే,నవంబరు 24,ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 29న ఆంధ్ర ప్రదేశ్ పర్యటనకు రానున్నారు. రాష్ట్ర విభజన హామీలలో అత్యంత కీలకమైన విశాఖ రైల్వే జోన్ నిర్మాణానికి ఆయన ఈ సందర్భంగా శంకుస్థాపన,భూమిపూజలు నిర్వహించనున్నట్లు రైల్వే అభిజ్ఞ వర్గాల సమాచారం. విభజన హామీలను అమలు చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు శరవేగంగా అడుగులు ముందుకు వేస్తున్నాయి. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్టోబరులో నిర్వహించిన న్యూఢిల్లీ పర్యటనలో కేంద్ర ప్రభుత్వ అగ్రనేతలతో నిర్వహించిన సమావేశాలు,చర్చలు ఫలవంతమై విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ తూర్పుకోస్తా రైల్వే నిర్మాణాల విభాగం అధికారులు విశాఖలో >>2

## జిల్లేడుబండ రిజర్వాయర్‌కు త్వరితగతిన భూసేకరణ

### ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలి: జలవనరుల మంత్రిని కోరిన ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్
### మొదటిదశ పెండింగ్ నిధులు కూడా వెంటనే విడుదలకు చర్యలు తీసుకోవాలన్న మంత్రి



**విజయవాడ, నవంబరు 24, ప్రభాతవార్తప్రతినిధి:** ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని జిల్లేడుబండ రిజర్వాయర్ ప్రాజెక్టు భూ సేకరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తయ్యేలా చూడాలని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు. ముదిగుబ్బ, బత్తలపల్లి, ధర్మవరం మండలాల్లో తాగు, సాగునీటిని సరఫరా చేసే ఈ ప్రాజెక్టు కోసం గతంలో ఆగిన పనుల్ని తిరిగి ప్రారంభమయ్యేలా చూడాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు. మొదటి దశ భూ సేకరణ పూర్తి చేసేందుకు రూ.93.59 కోట్ల పెండింగ్ నిధుల్ని విడుదల చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు, మంత్రి నిమ్మల రామానాయుడుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ లేఖ రాశారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేగా లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు.

జిల్లేడుబండ రిజర్వాయర్ ప్రాజెక్ట్ కోసం అవసరమైన భూమి 3,378 ఎకరాలు కాగా, అందులో 2,790 ఎకరాల సేకరణ వివిధ దశల్లో ఉందని వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రిజర్వాయర్ భూ సేకరణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని లేఖలో పేర్కొన్న సత్య కుమార్ యాదవ్, ఆగిన పనులను రికార్డు సమయంలో పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఎన్నికల ప్రచారంలో నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ప్రకారం, భూమి సేకరణ, ప్రాజెక్టు నిర్మాణాలు తిరిగి ప్రారంభమయ్యేలా చూడాలని మంత్రి రామానాయుడుకు విజ్ఞప్తి చేశారు. ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం అత్యంత కరవు పీడిత ప్రాంతాల్లో ఒకటని గుర్తు చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్ తాగు, సాగునీటి అవసరాలు తీరక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లేడుబండ రిజర్వాయర్ ఏర్పాటుతో తాగు, పారిశ్రామిక నీటి అవసరాలు మాత్రమే కాదని, ముదిగుబ్బ, బత్తలపల్లి, ధర్మవరం మండలాల్లోని 23 వేల ఎకరాల ఆయకట్టుకు కూడా నీరు అందుతుందని వివరించారు. జిల్లేడుబండ రిజర్వాయర్‌ను పూర్తి చేయడం ధర్మవరం నియోజకవర్గానికి చిరకాల స్వప్నమని వెల్లడించారు. ఇప్పటికప్పుడు పనులు ప్రారంభించినా లక్ష్యాన్ని చేరుకోవడానికి కనీసం రెండేళ్లు పడుతుందని లేఖలో పేర్కొన్నారు. జిల్లేడుబండ రిజర్వాయర్ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పన జరుగుతుంని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. రిజర్వాయర్‌ఏర్పాటు ద్వారా అభివృద్ధి చేసే పారిశ్రామిక హబ్ ఎంతటి >>2



ఆదివారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన లేఖను గవర్నర్‌కు అందజేస్తున్న హేమంత్ సోరెన్

## జార్ఖండ్ కొత్త సిఎంగా 28న హేమంత్ ప్రమాణం

### గవర్నర్‌ను కలిసి తమ మెజారిటీని తెలిపిన సోరెన్

**రాంచీ, నవంబరు 24:** జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి లేఖను రాజ్‌భవన్‌లో గవర్నర్ సంతోష్ గాంగ్వార్‌కుఅందజేశారు. అనంతరం ఆయన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తనను ఆహ్వానించాలని కోరుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ద్వారా ఎన్నికైన 56 మంది ఎమ్మెల్యేల జాబితాను అందజేశారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. దీంతో సిఎం హేమంత్ సోరేన్ సారథ్యంలో జార్ఖండ్ ముక్తి మోర్చా పార్టీకి ఆ రాష్ట్ర ప్రజలు మరోసారి పట్టం కట్టారు. దీంతో రాష్ట్రంలో వరుసగా మరోసారి హేమంత్ సోరేన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

ఈ క్రమంలో ఆదివారం జార్ఖండ్ రాజధాని రాంచీలో గవర్నర్ సంతోష్ గాంగ్వార్‌తో సిఎం హేమంత్ సోరెన్ సమావేశం కానున్నారు. ఈ ఎన్నికల్లో తమకు ప్రజలు మరోసారి అధికారం అందుకునేలా తీర్పు ఇచ్చారని ఆయనకు వివరించనున్నారు. ఈనేపథ్యంలో తనను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని గవర్నర్‌ను >>2

## హోంగార్డులకు ప్రాథమిక పరీక్షల్లో కనీస మార్కులు రావాలి

### హైకోర్టుకు స్పష్టం చేసిన పోలీసు నియామక బోర్డు



**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** హోంగార్డులకు కానిస్టేబుల్ ఉద్యోగాలపై ఏపీ ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ప్రాథమిక పరీక్షల్లో కనీస మార్కులు రావాల్సిందేనని పోలీస్ నియామక బోర్డు హైకోర్టుకు స్పష్టం చేసింది. కనీస అర్హత మార్కులు సాధించలేదంటూ అనర్హులుగా ప్రకటించారని హోంగార్డులు పిటిషన్లు దాఖలుచేశారు. ప్రాథమిక రాత పరీక్షల్లో కనీస మార్పులు రావాల్సిందేనని రాష్ట్రస్థాయి పోలీసు నియామక బోర్డు (ఎస్ఎల్‌పీఆర్‌బీ) స్పష్టం చేసింది. ఈ మేరకు ఎస్ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ ఎం.రవి ప్రకాశ్ హైకోర్టుకు నివేదించారు.

పోలీసు కానిస్టేబుల్ ఎంపిక కోసం నిర్వహించిన ప్రాథమిక రాత పరీక్షలో కనీస అర్హత మార్కులు సాధించలేదంటూ తమను అనర్హులుగా ప్రకటించారని పలువురు హోంగార్డులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి ఈ నెల 12న మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. హైకోర్టును ఆశ్రయించిన అభ్యర్థులను దేహదారుఢ్య, తుది రాత పరీక్షలకు అనుమతించాలని ఎస్ఎల్‌పీఆర్‌బీని ఆదేశించారు.

ఈ నేపథ్యంలో ఎస్ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ రవి ప్రకాశ్ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. పోలీసు కానిస్టేబుల్ నియామకాలకు సంబంధించిన ప్రాథమిక రాత పరీక్షలో అర్హులు కాని వారికి నోటిఫికేషన్‌ను ప్రశ్నించే హక్కు లేదని, ఇదే విషయాన్ని సుప్రీం కోర్టు సైతం స్పష్టం చేసిందని కౌంటర్‌లో పేర్కొన్నారు. వాటికి అంగీకరించిన తరువాతే వారంతా ప్రాథమిక రాత పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. ప్రాథమిక రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేకపోవడంతో వారంతా ఇప్పుడు నోటిఫికేషన్‌ను తప్పుపడుతున్నారని కౌంటర్‌లో వివరించారు. నోటిఫికేషన్‌లోని పేరా7లో పేర్కొన్న స్పెషల్ కేటగిరీలు హారిజాంటల్ రిజర్వేషన్ (హోం గార్డులు, ఎన్‌సీసీ, ప్రతిభావంతులైన క్రీడాకారులు, పోలీసు సిబ్బంది పిల్లలు, మరణించిన పోలీసులు పిల్లలు తదితరులు) కిందకు వస్తాయని కౌంటర్ స్పష్టం చేశారు. ఈ హారిజాంటల్ రిజర్వేషన్ కిందకు వచ్చే పోస్టులను కచ్చితంగా సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా భర్తీ చేసి తీరాల్సిందేనని అన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌తో సంబంధం లేకుండా హోంగార్డుల కోసం కేటాయించిన కోటాలో హోం గార్డులకు ప్రత్యేక మెరిట్ జాబితా తయారు చేస్తే రిజర్వేషన్లు 50 శాతం దాటిపోతాయని తెలిపారు. ఇది సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధం అవుతుందని హైకోర్టులో దాఖలుచేసిన కౌంటర్‌లో వివరించారు. తమ కేటగిరీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ కింద కనీస అర్హత మార్కులను మాత్రం ఆమోదించడం లేదన్నారు. స్పెషల్ కేటగిరీ కింద హోంగార్డుల్లో కూడా ఓసీ 40 శాతం, బీసీ 35 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 30 శాతం కనీస అర్హత మార్కులుగా నిర్ణయించామని తెలిపారు. కనీసఅర్హత మార్కుల్లో ఎలాంటి మినహాయింపులు కోరే హక్కు అభ్యర్థులకులేదని, వీటిని పరిగణనలోకి తీసుకుని మధ్యంతర ఉత్తర్వులు ఎత్తివేసి, పిటిషన్లు కొట్టివేయాలని హైకోర్టును అభ్యర్థించారు.

## బస్సులో యువకుడు ఆత్మహత్య

**రేణిగుంట, నవంబరు 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి-తిరుపతి మార్గంలో రేణిగుంట మండలం గుత్తివారిపల్లి వద్ద ఆర్టీసీ బస్సులో సుమారు 25 సంవత్సరాల యువకుడు ఆదివారం ఉదయం ఉరి వేసుకుని మృతి చెందడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. రేణిగుంట అర్బన్ ఎస్ఐ అరుణ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన వివరాల మేరకు శ్రీకాళహస్తి నుంచి తిరుపతి వెళుతున్న ఆర్టీసీ బస్సులో సుమారు 25 సంవత్సరాల యువకుడు ఏర్పేడు మండలం మేర్లపాక వద్ద బస్సు ఎక్కాడు. బస్సులో ఎక్కువ మంది ప్రయాణికులు లేరు. ఉన్న కొద్ది మంది ప్రయాణికులు బస్సు ముందు సీట్లలో కూర్చున్నారు. యువకుడు బస్సు వెనుక సీటు వద్ద పైన చేతులతో పట్టుకుని నిల్చుకునే రాడ్డుకు తన వద్ద ఉంచుకున్న తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రేణిగుంట మండలం గుత్తివారిపల్లి వద్ద ప్రయాణికులు అతను తాడుకు వేలాడుతుండడాన్ని గుర్తించారు. డ్రైవర్ బస్సును రోడ్డు పక్కన ఆపాడు. కండక్టర్ రేణిగుంట అర్బన్ పోలీసులకు సమాచారంఇచ్చాడు. వెంటనేస్పందించిన అర్బన్ పోలీసులు సీఐ శరత్‌చంద్ర ఆదేశాలతో ఎస్ఐ అరుణ్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో >>2




## 'కల్తీనెయ్యి'లో కల్తీ ఎంత?

### సిబిఐ సిట్ ఏమి తేల్చనున్నదో?
### గత విజిలెన్స్ అధికారులపై ఫోకస్!
### నేటినుండి కీలక దర్యాప్తు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** హిందువుల పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూల తయారీలో వినియోగించిన నెయ్యికల్తీచేశారనే కేసులో సిబిఐ సిట్ దర్యాప్తు నేటి నుండి(సోమవారం)మొదలుకానుంది. ఇప్పటికే సిబిఐసిట్‌లోని నలుగురు డిఎస్పీలు తిరుపతికి చేరుకుని సిట్ కార్యాలయంలో పలు అంశాలపై అధ్యయనం చేశారు. రెండురోజులుగా కార్యాలయంకే పరిమితమైన అధికారులు సోమవారం నుండి తమదైన శైలిలో విచారణకు కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు. లడ్డూప్రసాదాల తయారీలో కీలకమైన నెయ్యిలో జంతువుల కొవ్వు నూనెలతోబాటు ఇతరత్రా నూనెలు కలిపారనే వివాదం రెండు నెలల క్రిందటే దేశవ్యాప్తంగా దుమారంరేగింది. సామాన్యభక్తులనుండి కేంద్ర మంత్రులు, సినీప్రముఖులు, ప్రజాసంఘాలు తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తం చేశాయి. ఈవ్యవహారంపై రాజకీయంగాగాక దేవునికి అపచారం చేశారనే కోణంలో సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో డొంక కదిలించేందుకు సిట్ బృందం సిద్ధమైంది. విచారణలోనే కల్తీనెయ్యి సరఫరా చేసిన, ఇందుకు సహకరించిన గత ధర్మకర్తలమండలి నుండి కొనుగోళ్ల కమిటీసభ్యులు, టిటిడి మార్కెటింగ్, ప్రొక్యూర్‌మెంట్, పోటు అధికారులు కూడా విచారణ ఎదుర్కోనున్నారు.

ఇంకా కీలకమైన టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ విభాగంలో గత అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది. సిబిఐ సిట్ బృందం రాకతో టిటిడి పోటులో కలకలం రేగుతోంది. గత ఐదేళ్లలో కల్తీనెయ్యి వస్తున్నా మార్కెటింగ్ విభాగం అధికారులుగానీ,తిరుమలలో పోటు అధికారులు, సుమారు 70మందివరకు శాశ్వత, 400మందివరకు కాంట్రాక్టు కార్మికులుగానీ చివరకు తిరుమలేశుని నైవేద్య ప్రసాదాల తయారీని ముందుగానే పరీక్షించే ల్యాబ్ అధికారులుగానీ ఎందుకు గుర్తించలేకపోయారనేది ఇప్పుడు >>2

## ప్రేమోన్మాది వేధింపులకు యువతి బలి

**విశాఖపట్నం:** విశాఖ జిల్లా భీమిలి మండలం మజ్జివలస గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. ఒక ప్రేమోన్మాది వేధింపులు భరించలేక యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ప్రకారం... ఆ యువతి డిగ్రీ వరకూ చదివి ప్రస్తుతం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్య వాలంటీరుగా పనిచేస్తోంది. మజ్జివలస గ్రామానికే చెందిన పిల్లి రాజు అనే యువకుడు.. ప్రేమ పేరుతో ఆమె వెంట పడుతున్నాడు. ఇది చాలా ఏళ్లుగా జరుగుతోంది. బాధితురాలు ఇన్నాళ్లూ అతను పెట్టే టార్చర్ భరిస్తూ వచ్చింది. అయితే ఈ మధ్య రాజు వేధింపులు తారస్థాయికి చేరడంతో ... ఈ నరకం భరించడం కన్నా మరణమే మేలని భావించింది. పొలానికి చల్లే పురుగు మందును >>2

## ఏలూరు కాలువలో మునిగి ఇద్దరు చిన్నారుల దుర్మరణం

**గన్నవరం(కృష్ణా), నవంబరు 24 , ప్రభాతవార్త :** కాలువలో స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు నీట మునిగి ఇరువురు చిన్నారులు మృతిచెందిన విషాదఘటన కృష్ణాజిల్లా బాపులపాడు మండలం ఏ.సీతారాంపురం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రెడ్డి విజయలక్ష్మి ఆదివారం మధ్యాహ్నం బట్టలు ఉతకటానికి సమీపంలోని ఏలూరు కాలువ వద్దకు వెళ్లింది. బట్టలు ఉతుకుతుండగా ఆమెతోపాటు కాలవ వద్దకు వెళ్లిన ఆమెకుమారుడు 4వ తరగతి చదువుతున్న అజయ్ (10), అతని స్నేహితుడు 5వ >>2



ఆదివారం పాట్నాలో వర్కర్స్ సమావేశంలో పాల్గొన్న ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్

# మరో ఎన్నికకు షెడ్యూల్ సిద్ధం

## డిసెంబరు 5న సాగునీటి సంఘాలకు నోటిఫికేషన్

**ఒంగోలు, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో మరో ఎన్నికకు షెడ్యూల్‌ను అధికారులు సిద్ధం చేశారు. రాష్ట్రంలో సాగు నీటి సంఘాల ఎన్నికలకు కొత్త షెడ్యూల్‌ను సిద్ధం చేశారు. శాసనసభ సమావేశాలు జరుగుతుండటంతో గతంలో అనుకున్న షెడ్యూల్ వాయిదా పడింది. తాజాగా డిసెంబర్ 5న ఉమ్మడి 13జిల్లాల్లో సాగునీటి వినియోగదారుల సంఘాలకు డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. దీని ప్రకారం డిసెంబరు 8న సాగునీటి సంఘాల ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యుల ఎన్నిక సంఘాల అధ్యక్షుల, ఉపాధ్యక్షుల ఎన్నిక పూర్తవుతుంది. డిసెంబరు 11న జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించి డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులను ఎన్నుకున్నారు. మధ్యతరహా, భారీ నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టు కమిటీల చైర్మన్ ఎన్నిక డిసెంబర్ 14న ఉంటుంది. జిల్లాలో 342 డబ్ల్యూఏలో 10 టీసీల ఓటర్ల జాబితాలు ప్రాదేశిక నియోజకవర్గాల (టీసీ) గుర్తింపు ఎన్నికల అధికార నియామకం వారికి శిక్షణ వంటి అంశాలను ఆటు రెవెన్యూ, ఇటు ఇరిగేషన్ అధికారులు పూర్తి చేశారు. అయితే నోటిఫికేషన్ విడుదల చేసే రెండు రోజుల ముందు తాత్కాలికంగా ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. నీటి సంఘాల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో ఎమ్మెల్యేలు కీలకం కావా వారంతా అసెంబ్లీ సమావేశాల్లో బిజీగా ఉన్నారు. దీంతో తాత్కాలికంగా నీటి సంఘాల ఎన్నికలను వాయిదా వేశారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ప్రక్రియ నిలిపివేయాలని జిల్లా అధికారులకు అప్పట్లో సమాచారం ఇచ్చారు. ఆ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారంతో ముగియనుండటంతో నీటి సంఘాల ఎన్నికలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఆగిపోయిన ప్రక్రియ కొనసాగింపునకు సంబంధించి షెడ్యూల్‌ను శుక్రవారం ప్రకటించింది. దీంతో అధికారులు అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి పెట్టారు.

## విద్యుత్ శాఖలో పలు ఉద్యోగాల భర్తీకి ఏపి ట్రాన్స్‌కో ప్రకటన

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ శాఖలో పలు ఉద్యోగాల భర్తీకి ఏపీ ట్రాన్స్‌కో ప్రకటన జారీ చేసింది. ఈ మేరకు విజయవాడలోని ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ నోటిఫికేషన్ కింద కాంట్రాక్ట్ ప్రాతిపదికన ట్రాన్స్‌కో, ఏపీపీసీసీలో కార్పొరేట్ లాయర్ పోస్టులను భర్తీ చేయనుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఆఫ్‌లైన్ దరఖాస్తులకు డిసెంబర్ 10, 2024వ తేదీని చివరి తేదీగా నిర్ణయించింది. ఈ ప్రకటన కింద మొత్తం 5 కార్పొరేట్ లాయర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిల్లో ట్రాన్స్‌కో పోస్టులు ఒకటి, ఏపీపీసీసీలో కార్పొరేట్ లాయర్ పోస్టులు నాలుగు ఉన్నాయి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు మూడేళ్ల ఎల్ఎల్‌బీ లేదా ఎల్ఎల్ఎం లేదా ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే బార్ కౌన్సిల్‌లో నాలుగేళ్ల ఉద్యోగానుభవం ఉండాలి. ఎలాంటి వయోపరిమితి లేదు. ఏడాది కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఈ ఉద్యోగాలు భర్తీ చేస్తారు. ఎంపికైన ప్రొఫెషనల్ ఫీజు కింద నెలకు రూ.1,20,000 వరకు చెల్లిస్తారు. ఆసక్తి కలిగిన వారు ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. ప్రకటన ఇచ్చిన తేదీ నుంచి 21 రోజులలోపు దరఖాస్తులను ఈ కింది అడ్రస్‌కు పంపించాలి. ఎలాంటి రాత పరీక్ష ఉండదు. విద్యార్హతలు, ఉద్యోగానుభవం, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. పూర్తి వివరాలు అధికారిక నోటిఫికేషన్‌లో చెక్ చేసుకోవచ్చు.

# ఎపికి రెండు కళ్లు

>> ఎమ్మెల్యేలు చూసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానని హెచ్చరించారు. అమ్మాయిలు, మహిళలపై సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెడితే అదే వారికి ఆఖరి రోజని పునరుద్ఘాటించారు.

నాలుగు దశాబ్దాలుగా ప్రజలు తనను ఆదరించారని... ఎన్నిసార్లు ప్రజలు తనను సీఎం చేశారని చెప్పారు. గత వైకాపా ప్రభుత్వంలో తనను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని , జైలుకు కూడా పంపించారని పేర్కొన్నారు.అధికారం ఉన్నా, లేకున్నా తాను ప్రజల కోసమే పని చేశానని చెప్పారు. జగన్ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని అన్నారు. కీలక సమయంలో తమకు ఘన విజయం అందించారని చెప్పారు. కేంద్రం అన్ని విధాలుగా సాయం చేస్తోందని చెప్పారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని అన్నారు. అధికారంలోకి రాగానే పెన్షన్ల రూ. 4 వేలకు పెంచామని చంద్రబాబు చెప్పారు. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. అప్పులను లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని చెప్పారు. పేదలకు పక్కా ఇళ్లను నిర్మించిన ఘనత టీడీపీ దక్కుతుందన్నారు. ఇక ఎంఎల్ఏలు,మంత్రులు,ఇతర నేతలు మద్యం, ఇసుక వ్యవహారాలలో ఎవరూ జోక్యం చేసుకోవద్దని మరో మారు హెచ్చరించామని తెలిపారు. ఏపి నుంచి తమిళనాడులోని చెన్నై, తెలంగాణాలోని హైదరాబాద్, కర్ణాటకలోని బెంగళూరు రహదారుల్లో అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతోందన్నారు. కావున.. ఆయా మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఫ్రీ శాండ్ పాలసీలో ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలపై ఎవరైనా ఫిర్యాదు చేసే విధంగా సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీల పరిధిలో సొంత అవసరాలకు ట్రాక్టర్ ద్వారా కూడా ఇసుక తరలించుకునేందుకు అనుమతులు ఇవ్వాలని గుర్తు చేశారు. అయితే ఇసుక తీసుకువెళ్లేవారు గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇసుక రీచ్‌లో తవ్వకాలు, లోడింగ్ నిర్వహణను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే అంశంపై ఆలోచన చేయాలని సిఎం చెప్పారు.

# త్వరితగతిన భూసేకరణ

>> కీలకమైన వివరించే కొన్ని ప్రధానాంశాల్ని తన లేఖలో ఆయన ఉదహరించారు. జెబికార్ ప్రాజెక్టు అనంతపురం కదిరి తిరుపతి చెన్నై హైవేకి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉంటుందని వెల్లడించారు. ధర్మవరం రేణిగుంట సెక్షన్‌లో ఉన్న ముదిగుబ్బ రైల్వే స్టేషన్‌కు కేవలం 5 కిలోమీటర్ల దూరంలో ఉందని తెలిపారు. ఈ ప్రాజెక్టు విజయవాడ-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలోని మొలకలచెరువు ఇంటర్‌చేంజ్‌కు సమీపంలో ఉందని లేఖలో పేర్కొన్నారు. కదిరిముదిగుబ్బ బత్తలపల్లి ప్రాంతాల మధ్య భారీ బంజరు భూములు అందుబాటులో ఉన్నాయని తెలిపిన మంత్రి సత్యకుమార్ ఈ ప్రాంతానికి మెరుగైన అనుసంధానత ఉన్నందున పారిశ్రామిక హబ్ అభివృద్ధికి అత్యంత అనుకూలమైనదని తెలిపారు. ప్రతిపాదిత కదమమడనపురుముదిగుబ్బబెంగుళూరు రైల్వే లైన్ పనులు ప్రారంభమైతే ఈ ప్రాంతానికి మరింత అనుసంధానత అందుబాటులోకి రావడంతో పాటు బాగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం అన్ని రకాల వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఉన్నందున, రిజర్వాయర్ నుంచి నీటిని సరఫరా చేస్తే ఉద్యాన పంటలు పెరిగే అవకాశాలున్నాయని తన లేఖలో మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు. ఇది ప్రజల ఆదాయ మార్గాల్ని, జీవన ప్రమాణాల్ని మెరుగుపరుస్తుందని లేఖలో రాశారు.

# 29న రాష్ట్రానికి ప్రధాని మోడీ

>> దక్షిణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంగా జనరల్ మేనేజర్ కార్యాలయం కాంప్లెక్స్‌ను రూ.149.16కోట్ల అంచనా వ్యయంతో చేపట్టేందుకు ఈ నెల13న ఈ మేరకు ఆన్‌లైన్ ద్వారా(ఇటిసి ఇసిఓఎన్ఐవిఎస్‌కెపి2024048),టెండర్లనుపిలిచింది. టెండర్ దాఖలుకు చివరితేదీగా 27-12-2024 (మద్యాహ్నం 12గంటలలోపు) టెండర్ దాఖలుకు గడువు విధిస్తూ టెండర్ నోటీసులో పేర్కొంది. ధరావత్తుగా రూ.76,08,200లను నిర్ణయించింది. రెండేళ్లలో రైల్వే జీఎం కార్యాలయ నిరా ్మణాన్ని పూర్తి చేయాలని రైల్వే శాఖ టెండర్ నోటీసులో పేర్కొంది. ఇదిలా వుండగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 29న విశాఖపట్నంకు రానున్నారు. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ శంకుస్థాపన చేయనున్న దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ ప్రధాన కార్యాలయ కార్యక్రమానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో పాటు రాష్ట్ర గవర్నర్ యస్ అబ్దుల్ నజీర్,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు,డాక్టర్ పిమ్మసాని చంద్రశేఖర్,జీ కిషన్‌రెడ్డిలతో పాటు పలువురు కేంద్ర,రాష్ట్రాల మంత్రులు,అధికారులు,ప్రముఖులు ఈ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కానున్నట్లు సమాచారం.




ఆదివారం కోల్‌కతాలో నేవీడే వేడుకలకు హాజరైన ఔత్సాహికులు

# 28న హేమంత్ ప్రమాణం

>> సిఎం హేమంత్ సోరెన్ కోరనున్నారు. గవర్నర్ ఆహ్వానించిన వెంటనే .. ఈ నెల 28వ తేదీ అంటే.. గురువారం సిఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయనతోపాటు పలువురు ఎమ్మెల్యేలు మంత్రులగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

జార్ఖండ్ అసెంబ్లీకి మొత్తం 81 స్థానాలు ఉన్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్.. రెండు విడతలుగా జరిగాయి. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, జార్ఖండ్ ముక్తి మోర్చా తదితర పార్టీలు మొత్తం 56 అసెంబ్లీ సీట్లను గెలుచుకున్నాయి. దీంతో జార్ఖండ్ ప్రజలే మరోసారి ఇండియా కూటమికి పట్టం కట్టినట్లు అయింది.

జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం చేపట్టాలనే లక్ష్యంతో బిజెపి అగ్రనేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఆ క్రమంలో ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రి అమిత్‌షా పాటు అసోం సిఎం హేమంత్ బిశ్వశర్మలు సుడిగాలి ప్రచారం నిర్వహించారు. అలాగే ప్రస్తుత అధికార జార్ఖండ్ ముక్తి మోర్చాపై విమర్శలు గుప్పించారు. కానీ ఆయా విమర్శలను ఆ రాష్ట్ర ప్రజలు ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో జెఎంఎంకు ప్రజలు మరోసారి పట్టం కట్టారు.

ఈ యేడాది మొదట్లో భూ కుంభకోణం వ్యవహారంలో సిఎం హేమంత్ సోరెన్‌ను ఇడి అధికారులు అరెస్టు చేశారు. అనంతరం ఆయనను బిర్సా ముండా జైలుకు తరలించారు. అయితే ఆయన సమీప బంధువు చంపయిసోరెన్.. సిఎంగా బాధ్యతలు చేపట్టారు. అయితే అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది నెలల ముందు.. హేమంత్ సోరెన్ బెయిల్‌పై విడుదలయ్యారు. మళ్లీ సిఎంగా హేమంత్ బాధ్యతలు చేపట్టేందుకు రంగం సిద్ధం కావడంతో.. చంపయి సోరెన్.. తన ముఖ్యమంత్రిపదవికి రాజీనామాచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ కొద్ది రోజులకే చంపయి.. బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు ఎన్నికల్లో హేమంత్ సోరెన్ కుటుంబసభ్యులు సైతం విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధించిందంటే.. అందుకు తమ హయాంలోని గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలే కీలక భూమిక పోషించాయని జెఎంఎం అగ్ర నేతలు ఈ సందర్భంగా వెల్లడించారు. అలాగే ఈ ఎన్నికల్లో జెఎంఎం పార్టీ మళ్లీ గెలిచిందంటే.. అందుకు హేమంత్ సోరెన్ తండ్రి శిబుసోరెన్‌తోపాటు ఆయన కుటుంబానికి ప్రజలతో ఉన్న సన్నిహిత సంబంధాలు సైతం ఓ కారణమనే ఓ చర్చ సైతం సాగుతోంది.

# యువతి బలి

>> తాగేసింది. విషయం గమినించిన తల్లిందండ్రులు ఆమెను చికిత్స నిమిత్తం ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె మృత్యువుతో పోరాడి చివరకు ఈనెల 21న మృతి చెందింది. 22వ తేదీన అంత్యక్రియలు వారి కుటుంబ సభ్యులు స్వగ్రామమైన మజ్జి వలసలోనే నిర్వహించారు. బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువుల ఫిర్యాదు మేరకు రాజును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మొదట్లో ఈ కేసును బయటకు రానివ్వకుండా దాచిపెట్టే ప్రయత్నం చేశారు. అయితే బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం రాజు రిమాండ్‌లో ఉన్నాడు.

# ఆత్మహత్య

>> సంఘటనా స్థలం చేరుకున్నారు. అప్పటికే యువకుడు మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. యువకుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో పోలీసులు యువకుని వివరాలు, ఆత్మహత్యకుగల కారణాలు తెలుసుకోవడానికి వివిధకోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# దుర్మరణం

>> తరగతి విద్యార్థి కోలా యశ్వంత్‌లు ఇదే కాలువలో దిగి స్నానం చేస్తున్నారు. ఈక్రమంలో స్నానం చేస్తున్న వీరిద్దరూ లోతుకు వెళ్ళి నీటమునిగిపోయారు. వెంటనే గమనించిన తల్లి విజయలక్ష్మి గట్టిగా కేకలు వేయటంతో స్థానికులు వచ్చి కాలువలో దిగి నీటమునిగిన ఇద్దర్నీ బయటకు తీసేసరికే ఇద్దరూ మృతి చెందారు. వీరవల్లి పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 424361
2nd Prize Rs.7000/- 41818
3rd Prize Rs.3500/-
18033 19093 27131 29842 43632
51309 71670 73723 94196 99230
4th Prize Rs.200/-
0948 1652 1862 1960 2459
4414 4658 5219 5904 6247
5th Prize Rs.100/-
0156 0239 0592 1476 2899
5066 7564 8482 8936 9579
6th Prize Rs.50/-
0146 2320 4073 4962 6734 8540
0186 2427 4102 4973 6773 8550
0542 2512 4330 5148 6818 8657
0667 2677 4358 5170 6866 8716
0768 3008 4392 5553 6913 8780
1112 3071 4491 5697 6996 8799
1262 3099 4595 5815 7155 8808
1281 3117 4636 5892 7587 8838
1407 3242 4654 5914 7639 8911
1474 3343 4681 5977 8025 8918
1640 3383 4709 6100 8136 8991
1647 3446 4715 6322 8168 9326
1792 3666 4737 6328 8197 9542
1864 3814 4767 6560 8291 9803
2117 3836 4807 6564 8385 9879
2164 3840 4808 6584 8409
2302 3941 4844 6689 8509

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 069883
2nd Prize Rs.7000/- 09675
3rd Prize Rs.3500/-
02253 27714 32287 35727 38635
56975 73994 80150 81530 83625
4th Prize Rs.200/-
0422 1626 1648 6081 6243
7210 7939 8343 8939 9464
5th Prize Rs.100/-
0145 0535 3588 4039 5140
6228 8249 8384 8614 9087
6th Prize Rs.50/-
0104 1482 3902 5446 6657 8327
0111 1688 4004 5602 6703 8629
0123 1743 4119 5646 6750 8789
0237 1767 4124 5649 6781 8815
0262 2115 4215 5667 6867 8864
0289 2122 4354 5736 7011 8914
0485 2214 4426 5815 7012 8916
0653 2262 4435 5822 7352 9000
0939 2334 4468 5898 7419 9025
1055 2446 4619 5964 7537 9043
1133 2598 4635 5991 7633 9205
1164 2622 4802 6097 7678 9233
1185 2991 4923 6140 7848 9541
1285 3319 5194 6156 8124 9743
1320 3620 5211 6179 8166 9786
1426 3694 5281 6441 8180
1439 3695 5397 6596 8237

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 575587
2nd Prize Rs.7000/- 71322
3rd Prize Rs.3500/-
27779 28218 29009 36174 39517
40187 41004 89369 95934 98363
4th Prize Rs.200/-
1295 1323 1415 2253 4346
6143 6166 7043 7322 7771
5th Prize Rs.100/-
1255 1993 2527 2699 3671
4550 6291 6681 8271 9764
6th Prize Rs.50/-
0007 1622 2919 5401 7147 8729
0010 1675 2956 5411 7253 8746
0200 1686 2965 5447 7393 8938
0227 1695 2975 5469 7455 9087
0316 1737 3131 5473 7498 9215
0375 1914 3434 5506 7500 9387
0428 1922 3513 5527 7620 9406
0474 1926 3746 5547 7631 9444
0633 1936 4133 5812 7637 9486
0696 2126 4216 5847 7700 9567
0760 2168 4261 5939 8012 9583
0784 2211 4300 6055 8137 9598
0846 2368 4321 6077 8330 9788
1135 2429 4355 6785 8377 9889
1285 2529 4812 6792 8502 9951
1309 2614 5094 6898 8670
1494 2898 5351 7044 8697

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 155947
2nd Prize Rs.7000/- 37803
3rd Prize Rs.3500/-
00598 18028 24794 39215 39953
54182 59920 72980 79302 89240
4th Prize Rs.200/-
0707 0977 1718 1921 3552
5335 6349 6890 7257 9527
5th Prize Rs.100/-
0972 2347 2442 3914 4016
5739 6513 8732 8983 9069
6th Prize Rs.50/-
0077 1722 3838 5215 6679 8164
0134 1974 3873 5246 6694 8332
0297 2295 3969 5289 7192 8358
0320 2362 4001 5378 7255 8407
0511 2718 4130 5616 7309 8430
0757 2860 4214 5645 7312 8746
0985 2957 4222 5647 7377 8851
1013 3134 4294 5749 7419 8958
1133 3182 4295 5843 7565 8992
1179 3200 4314 5847 7691 9275
1265 3298 4322 5997 7861 9383
1281 3499 4455 6066 7866 9488
1306 3601 4514 6107 7950 9503
1397 3658 4557 6187 7983 9759
1448 3700 4756 6449 8055 9947
1472 3747 4856 6480 8095
1514 3819 4870 6672 8123

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 611150
2nd Prize Rs.7000/- 72808
3rd Prize Rs.3500/-
07968 20272 41798 43702 44351
44423 47290 65255 89814 99088
4th Prize Rs.200/-
1113 1289 3855 5710 7463
7594 7727 8889 9255 9693
5th Prize Rs.100/-
0056 1876 2843 4095 4470
5300 6160 9326 9608 9938
6th Prize Rs.50/-
0043 1887 3496 5082 7365 8647
0096 2035 3617 5246 7401 8698
0147 2053 3645 5316 7417 8772
0266 2181 3647 5400 7513 8778
0279 2381 3672 5506 7629 8847
0377 2442 3705 6120 7641 9010
0494 2470 3793 6189 7665 9118
0554 2584 3871 6453 7749 9325
0618 2696 3890 6468 7870 9464
0815 2814 4091 6766 7879 9521
0842 3031 4314 6860 7952 9551
0962 3071 4315 7007 8062 9671
1100 3106 4395 7044 8082 9778
1128 3114 4480 7148 8182 9826
1217 3275 4538 7159 8327 9944
1788 3297 4872 7202 8614
1851 3415 4879 7288 8632

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 729350
2nd Prize Rs.7000/- 67464
3rd Prize Rs.3500/-
29830 37222 40594 52049 60975
66288 72663 90488 93307 98200
4th Prize Rs.200/-
0789 2881 3301 3953 4004
4515 6791 6869 8676 9118
5th Prize Rs.100/-
1829 2988 4971 5019 5064
5470 7099 8861 9458 9779
6th Prize Rs.50/-
0062 1465 2441 4538 6557 7697
0068 1478 2588 4677 6574 7843
0245 1505 2672 4894 6593 7957
0395 1544 3128 5012 6625 7976
0398 1615 3130 5213 6678 8042
0471 1852 3170 5221 6753 8228
0484 1874 3240 5379 6873 8411
0564 1976 3434 5386 6900 8413
0581 2038 3476 5471 7125 8509
0697 2105 3503 5516 7149 9102
0716 2122 3543 5678 7239 9258
0796 2167 3670 6135 7255 9600
0973 2182 3806 6347 7260 9770
1054 2244 3933 6419 7284 9839
1258 2302 4459 6455 7457 9996
1379 2338 4466 6459 7537
1392 2368 4500 6473 7563

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 355214
2nd Prize Rs.7000/- 02124
3rd Prize Rs.3500/-
09991 26708 27865 36264 45196
48303 53872 55159 83532 93061
4th Prize Rs.200/-
1254 4153 4477 5832 6033
6596 7053 7948 8278 8453
5th Prize Rs.100/-
0525 2829 3094 4806 5076
5360 6319 6413 7272 8179
6th Prize Rs.50/-
0121 1886 3674 4848 6761 8767
0150 1899 3900 5082 6791 8800
0205 2084 3962 5120 6878 8888
0563 2130 4110 5478 6917 9134
0626 2280 4118 5504 6968 9198
0764 2334 4158 5755 7045 9213
1009 2435 4198 5767 7087 9278
1080 2549 4248 5811 7406 9428
1189 2694 4282 5842 7433 9434
1232 2885 4295 6057 7566 9443
1336 3078 4358 6221 7575 9555
1488 3226 4399 6360 7895 9565
1563 3234 4413 6436 8070 9620
1628 3298 4507 6457 8237 9698
1629 3384 4652 6539 8575 9837
1716 3511 4786 6620 8581
1736 3527 4816 6638 8688

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 168631
2nd Prize Rs.7000/- 45567
3rd Prize Rs.3500/-
05430 06838 22616 31321 40843
55809 57633 67175 73159 79863
4th Prize Rs.200/-
0212 0863 1939 3453 3486
3821 5078 5706 6133 8668
5th Prize Rs.100/-
2467 5714 5768 5823 5867
6227 7077 7117 9085 9607
6th Prize Rs.50/-
0234 1490 3363 5177 7069 8904
0469 1707 3962 5194 7143 9088
0502 1757 3973 5211 7470 9164
0640 1794 4012 5339 7488 9284
0847 2222 4027 5385 7578 9336
0870 2407 4109 5584 7598 9378
0906 2420 4286 5762 7606 9380
0956 2442 4361 6095 7645 9548
0987 2488 4418 6134 7694 9556
1139 2774 4510 6148 7706 9648
1302 2816 4523 6324 7777 9743
1320 2981 4790 6431 7854 9754
1322 3186 4879 6517 7857 9847
1325 3193 4898 6683 8005 9927
1354 3208 5097 6932 8474 9998
1388 3223 5109 6959 8538
1476 3258 5166 6968 8577

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 453594
2nd Prize Rs.7000/- 99153
3rd Prize Rs.3500/-
02192 23263 26308 33567 55909
62697 72031 74966 84647 91530
4th Prize Rs.200/-
0548 0865 1550 1824 2603
3717 5824 5973 7844 8586
5th Prize Rs.100/-
2909 3373 4919 6512 6555
6618 6629 9162 9381 9706
6th Prize Rs.50/-
0023 2174 3752 5440 7337 8814
0374 2211 3783 5471 7357 8977
0395 2313 3981 5683 7399 9061
0414 2628 4104 5827 7402 9078
0461 2630 4144 5868 7412 9096
0560 2788 4158 5921 7448 9146
0704 2945 4255 5995 7551 9493
0785 2970 4311 6204 7709 9495
0960 2971 4402 6677 7765 9561
1162 2995 4427 6923 8088 9602
1182 3086 4641 6933 8330 9609
1341 3214 4817 7014 8359 9784
1475 3283 4860 7033 8382 9838
1651 3320 4888 7043 8489 9858
1818 3430 4942 7080 8520 9985
1944 3548 4994 7154 8647
1983 3662 5223 7255 8668

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 584895
2nd Prize Rs.7000/- 72588
3rd Prize Rs.3500/-
21971 30975 31402 42065 44635
56734 62517 66481 72732 92870
4th Prize Rs.200/-
0146 0915 1044 1394 2087
3047 3483 4352 5028 7957
5th Prize Rs.100/-
1964 1981 3969 4562 4680
4932 5606 8679 9214 9307
6th Prize Rs.50/-
0186 1846 3847 5444 7668 9124
0372 2009 3921 5448 7671 9144
0766 2028 3957 5870 7769 9145
0875 2039 4091 5871 7947 9277
0934 2096 4105 6016 7969 9312
1067 2147 4179 6190 8249 9313
1135 2279 4214 6459 8294 9315
1153 2475 4237 6493 8323 9341
1206 2484 4460 6504 8346 9610
1329 2559 4505 6776 8550 9702
1566 2668 4652 6816 8558 9787
1571 2830 4666 6871 8605 9867
1592 2999 4667 7072 8684 9920
1663 3244 4751 7082 8685 9924
1716 3253 4862 7196 8735 9927
1734 3553 5159 7328 8817
1736 3845 5235 7366 9105

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 321766
2nd Prize Rs.7000/- 54164
3rd Prize Rs.3500/-
19576 21390 32486 43114 54869
65539 76633 87905 98461 98579
4th Prize Rs.200/-
2159 2554 2611 2946 3964
5547 7446 7480 8248 9416
5th Prize Rs.100/-
1110 2491 2869 3143 3190
6855 7146 7759 8039 8888
6th Prize Rs.50/-
0060 1977 3430 4912 5643 7665
0230 2025 3440 4948 6105 8280
0237 2088 3465 4992 6131 8292
0462 2117 3543 5049 6140 8473
0483 2157 3702 5149 6230 8697
0807 2214 3742 5165 6259 8820
0883 2226 3748 5246 6362 9100
1057 2340 3854 5284 6465 9381
1216 2564 3996 5347 6507 9404
1286 2637 4197 5401 6644 9489
1443 2737 4315 5451 6734 9581
1517 2896 4336 5452 6923 9642
1570 3029 4376 5489 6953 9661
1607 3068 4515 5573 7263 9726
1773 3147 4592 5582 7303 9921
1825 3390 4625 5610 7310
1965 3391 4692 5627 7598

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 831125
2nd Prize Rs.7000/- 64221
3rd Prize Rs.3500/-
18288 29607 31953 53592 64915
75294 75635 86569 97278 97698
4th Prize Rs.200/-
0232 0266 0557 1315 1710
2498 4123 5747 8052 9077
5th Prize Rs.100/-
0803 0930 1333 2116 3470
3624 3733 7327 7368 9337
6th Prize Rs.50/-
0030 1943 3408 5403 6820 8185
0049 2019 3448 5623 6845 8240
0249 2117 3465 5647 6847 8375
0417 2331 3579 5677 7265 8408
0494 2381 3706 5759 7277 8526
0683 2529 3738 5770 7279 8627
0842 2714 3954 5912 7302 8680
0985 2762 4019 5984 7310 9011
1003 2777 4174 5985 7549 9137
1019 2913 4363 6205 7585 9302
1064 2988 4552 6270 7594 9430
1253 2993 4731 6335 7598 9617
1475 3156 4753 6385 7615 9675
1645 3158 4898 6399 7750 9821
1766 3204 5057 6645 7836 9905
1834 3352 5134 6655 7956
1896 3368 5136 6690 7979

# అమరావతికి మెగా ప్రణాళిక!

>> వతిని మూడేళ్లలో అభివృద్ధిచేయాలని ఎపి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. సిఎం చంద్రబాబు, నగరాభివృద్ధిశాఖా మంత్రి పొంగూరు నారాయణ పలు సందర్భాల్లో ఈ విషయాన్ని ప్రకటించారు. తొలివిడతలో భాగంగా రాజధానిలో కీలకమైన పనులు పూర్తిచేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే షెడ్యూల్ కుడా ప్రకటించారు. ప్రస్తుతం మధ్యలో ఆగిపోయిన పనులు పూర్తి చేసేందుకు కనీసంగా రెండున్నర సంవత్సరాల కాలపరిమితిని విధించారు. ఈ పనులు ప్రారంభమైన వెంటనే చుట్టుపక్కల నగరాలను అమరావతికి విలీనం చేయడంపై దృష్టి సారించారు. దీనికోసం కార్యాచరణ రూపొందించేదిశగా సిఆర్‌డిఏ అడుగులు వేస్తోంది. తొలివిడతలో రాజధానిలో సదుపాయాల కల్పన, రెండో విడతలో చుట్టుపక్కల నగరాల అభివృద్ధి అనుసంధానం చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇన్నర్‌రింగురోడ్డుకూ అనుమతి రావడంతో దీనికి అనుగుణంగా దాని మధ్యలో ఉన్న ప్రాంతం మొత్తాన్ని కలిపేలా సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఇప్పటికే ఇన్నర్‌రింగు రోడ్డుకు సర్వే నెంబర్లు కూడా ప్రకటించారు. కేంద్రం కూడా నిధులు ఇస్తామని చెబుతున్న నేపథ్యంలో అతిత్వరలో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. దీని పరిధిలోకే ప్రస్తుతమున్న విజయవాడ కార్పొరేషన్, తాడిగడప, కొండపల్లి మున్సిపాలిటీతోపాటు, కీలకమైన మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కూడా రానుంది. వీటిల్లో విజయవాడ నగరంలో సుమారు 61.88 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉంటే, మంగళగిరి తాడేపల్లి 194.41 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. తాడిగడప 5.23 చదరపు కిలోమీటర్ల పరిధిలోనూ, కొండపల్లి 11.58 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోనూ ఉంది. రెండోవిడతగా ఇన్నర్‌రింగురోడ్డు మధ్యలో ఉండే ఈ ప్రాంతాలన్నీ అమరావతికి పూర్తిస్థాయిలో అనుసంధానం చేయాలని నిర్ణయించారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న రైల్వేలైన్‌కు కూడా ఎంటిఎంసి శివారుగా ఉండే నంబూరు, అలాగే మంగళగిరి, కృష్ణాకెనాల్ జంక్షన్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నారు. వీటికి అనుగుణంగా ప్లాను రూపొందించే ప్రక్రియలో సిఆర్‌డిఏ అధికారులు ఉన్నట్లు తెలిసింది. అమరావతి, మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్లు కలిస్తే 411 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం అవుతుంది. దీనికి 61 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న విజయవాడ, 65 చదరపు కిలోమీరట్ల పరిధిలో ఉన్న గుంటూరు కూడా కలిపితే సుమారు 530 చదరపు కిలోమీటర్లకుపైగా పెరుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే కొత్త రైల్వేలైను ప్రధాన జంక్షన్‌ను నంబూరు వద్ద పెట్టేలా ప్లాను రూపొందించినట్లు తెలిసింది. అయితే నగర విస్తీర్ణం పెరుగుదల అలా ఉంచితే దాని పేరుతో ప్రస్తుతం అమరావతి చుట్లుపక్కల ప్రాంతాలన్నీ పట్టణీకరణ చేయడం ద్వారా కొంత పన్నుల రూపంలోనూ, డెవలప్‌వమెంట్ ఛార్జీల రూపంలో సిఆర్‌డిఏకూ ఆదాయం పెరుగుతుందనే ఆలోచన కూడా ఉన్నట్లు తెలిసింది. మంగళగిరి, విజయవాడలతోపాటు గుంటూరు, తెనాలినగరాలను కూడా రాజధానికి అనుసంధానం, విలీనం చేయడం ద్వారా భవిష్యత్‌లో భారీ మెట్రోపాలిటన్ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణా ళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.అదే జరిగితే విజయవాడ,గుంటూరు,తెనాలి నగరాల వాటి ప్రత్యేక ఉనికిని కొల్పోయే అవకాశంఉంది.వీటిని అమరావతిలో అంతర్భాగంగా ఉంచడంపట్ల గతంలోనే వ్యతిరేకత వచ్చింది. న్యాయస్థానాలను ఆశ్రయించే పరిస్థితులు 2018కి ముందే వచ్చాయి.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాజధాని విస్తరించే దిశలో ప్రభుత్వం అందరితో మాట్లాడినతరువాతనే నిర్ణయం తీసుకుంటుందంటున్నారు.

# 'కల్తీనెయ్యి'లో కల్తీ ఎంత?

>> సందేహాలకు తావిస్తోంది. ల్యాబ్‌కు ఇన్‌ఛార్జిగా ఆరోగ్యఅధికారి హోదాలో ఉన్న అధికారితోబాటు నమూనాలు పరీక్షించే ఉద్యోగి ఉంటారు. దేవుని నైవేద్యాల ప్రసాదాల తయారీలో "కల్తీ"పై తేల్చడంలో ప్రధానంగా ఉంటుంది. వీరు పరీక్షించి నివేదిక ఇస్తేనే దేవునికి నైవేద్యం సమర్పిస్తారనే విషయం కూడా ఆలయ ప్రధానఅర్చకులకు, అర్చకులకు చివరకు టిటిడి ఉన్నతాధికారులకు తెలిసిన వాస్తవం. మరీ అలాంటిది గతంలో కల్తీ నెయ్యితో లడ్డూప్రసాదాలు తయారీ జరిగినా ఎందుకు కనిపెట్టలేకపోయారనేది జవాబులేని ప్రశ్నలుగా మారాయి. అంతేగాక పోటులో పనిచేసే కార్మికులు కల్తీనెయ్యి వాసనను గుర్తించి ఉన్నతాధికారులకు ఎందుకు చేరవేయలేదనేది అనుమానాలే.ఇంత అపచారం, మహాపాపం జరిగినా, కొందరు ఒడిగట్టినా ఇప్పటివరకు టిటిడి అధికారులు పోలీసు కేసుల వరకు వెళ్లకపోవడం మరో విశేషం. ఇంతభారీమొత్తంలో దేవుని పవిత్రతను మంటగలిపేలా, అపవిత్రంగా జంతువుల కొవ్వునూనెతో కల్తీనెయ్యి సరఫరాచేసిన కాంట్రాక్టర్లపై ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం వెనుక ఆంతర్యమేమిటనేది తెలియాల్సి ఉంది. గతంలో టిటిడిలో కొనుగోళ్ల కమిటీలో కీలకంగా ఉన్నతాధికారులు, బోర్డు సభ్యులు, ఎఫ్ఎసిఎఒ,జిఎం ప్రోక్యూర్మెంట్ అధికారులును విచారణ చేస్తారా?అనేది ఇప్పుడు హాట్‌టాఫిక్. గతంలో కొంతకాలంగా కల్తీ నెయ్యి ట్యాంకర్లు తిరుమలకు చేరినా తిప్పిపంపకుండా ఎందుకు,ఎవరు అనుమతించారనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న సందేహాలు, తిరుమలతిరుపతిదేవస్థానంలో తప్పిదాలు, పొరబాట్లు అక్రమాలు ,అవినీతి గుర్తించి నివేదికలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా విజిలెన్స్ విభాగం ఉంది. ఈ విభాగంలో ఐపిఎస్ స్థాయి అధికారి సివిఎస్‌ఒగా ఆయన ఆధ్వర్యంలో ముగ్గురు డిఎస్పీ హోదా అధికారులు విఎస్‌ఒలుగా, సిఐ హోదా అధికారులు ఏవిఎస్‌ఒలుగా, ఎస్ఐ స్థాయి అధికారులు విఐలుగా, సెక్యూరిటీ సిబ్బంది ఉంది. ఇంత పెద్దవిభాగంలో దేవుని నైవేద్యం లడ్డూల తయారీలో భారీగా కల్తీనెయ్యి వాడారంటే విజిలెన్స్ విభాగం నామమాత్రంగా మారిందనే విమర్శలు ఇప్పుడు గుప్పుమంటున్నాయి.

## వారం - వర్జ్యం

తేదీ : 25-11-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
దశమి రా.1.02
ఉత్తర రా.1-23
వర్జ్యం : ఉ.6.24-8.12
దు.ము.12.25-1.10, 2)ము.2.40-3.25
శుభసమయం: ఉ.9.15-9.40,
(2) సా.4.00-4.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** వివాహ యత్నాలు సాగిస్తారు. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**వృషభం:** ఆర్థికపరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది. విందు, వినోద కార్యక్రమాలలో పాలు పంచుకుంటారు.

**మిథునం:** అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వ్యవహారాలు నిదానంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** కుటుంబసభ్యుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహం.

**సింహం:** క్రయవిక్రయాలలో తొందరపాటు వద్దు. విద్యార్థినీ విద్యార్థులకు అనుకూలంగా వుంటుంది.

**కన్య :** వాయిదా పద్ధతులలో భూమి కొనుగోలు చేసే సూచనలు. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల :** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు సమసిపోతాయి. మేలు చేకూర్చే అవకాశాలు దరికి చేరతాయి.

**వృశ్చికం:** ఉన్నతాధికారుల మెప్పును అందుకొనే విధంగా కార్యదక్షతను కనబరుస్తారు. నేర్పుగా అందిపుచ్చుకోండి.

**ధనుస్సు:** తలనొప్పి లేక వెన్నునొప్పి విసుగు పుట్టిస్తుంది. వ్యాపార పురోభివృద్ధి బాగుంటుంది.

**మకరం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడి కొంతవరకు ఋణాలను తీరుస్తారు. నూతన అవకాశాలు కలిసి వస్తాయి.

**కుంభం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. వ్యాపారాలు లాభిస్తాయి.

**మీనం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. నూతన వస్తు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

25-11Pg3exHMNWJQE.qxd:25-11Pg3exHMNWJQE.qxd 01/01/01 8:10 AM Page 1





## అదానీతో ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి

### సిపిఐ నేత నారాయణ

**విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** అదానీ ముడుపుల వ్యవహారం రాష్ట్రం దేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. ప్రధానీ మోదీకి అదానీ, మాజీ సీఎం జగన్ అనుకూలంగా ఉన్నారని ఆరోపించారు. అదానీపై అమెరికాలో కేసు నమోదైనందున ప్రధాని జోక్యం చేసుకోకూడదన్నారు. రూ.1750 కోట్ల ముడుపులు ఇచ్చి రూ.లక్ష కోట్ల భారాన్ని ప్రజలపై మోపేందుకు గత ప్రభుత్వ ఒప్పందాల చేసుకుందని విమర్శించారు. ఆ ఒప్పందాలను రద్దు చేసి ప్రజలపై భారం పడకుండా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నారాయణ కోరారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఓ వీడియోను విడుదల చేశారు. గత ప్రభుత్వ అవినీతి వ్యవహారాలపై విచారణకు ఆదేశించాలన్నారు. అభియోగాలున్న ప్రతి వ్యవహా రంపై విచారణ అవసరమన్నారు. జగన్ ప్రభుత్వ అవినీతి, అవతవకలను బహిర్గతం చేయాలన్నారు. ఏపీలో అప్పులు భారీగా పెరిగిన అంశాలు, బడ్జెట్ ఇతర విషయాలపైన నారాయణ కామెంట్స్ చేసారు.



## అనంతపురం జిల్లా రోడ్డు ప్రమాదంపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి విచారం

**విజయవాడ, నవంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వ్యక్తం చేశారు. గార్లదిన్నె మండలం, కలగాసుపల్లె వద్ద ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృత్యువాత పడటంపై తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఘటనపై స్పందించి బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చి ఒక్కో మృతుని కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. సాధారణ కుటుంబానికి చెందిన మృతులు కూలీ పనులకు వెళ్లొస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

## సైబర్ నేరగాళ్ల బారిన పడి రూ.8 లక్షలు పోగొట్టుకున్న బాధితుడు

**తిరుపతి కార్పొరేషన్, నవంబరు 24, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల బారిన పడి 8 లక్షల 30 వేల రూపాయిలు ఓ బాధితుడు పోగొట్టుకున్నారని తిరుపతి రూరల్ సిఐ చిన్న గోవిందు తెలిపారు. రూరల్ సిఐ చిన్న గోవిందు వివరాలు మేరకు తిరుపతి రూరల్ మండలం, ఆవిలాల పంచాయతీ, ఆంధ్రా బ్యాంక్ కాలనీకి చెందిన బాధితుడు సతీష్(46) అతను లాజిస్టిక్ మేనేజర్‌గా ఆరోగ్య మిల్క్ కంపెనీ నందు ఉద్యోగం చేస్తున్నాడు. అతనికి ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఆక్సిస్ అను మూడు సేవింగ్ బ్యాంకు అకౌంట్ వున్నాయన్నారు. అతనికి సైబర్ నేరగాళ్ళు వాట్సప్ ద్వారా ఆన్లైన్ లింకును పంపి జేపి మోర్గాన్ అను వాట్సప్ గ్రూప్ నందు జాయిన్ చేయించి జేపిఎంసెక్యూరిటీ.కామ్ అను ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా స్టాక్ ట్రేడింగ్ చేయించి సుమారు 9 లక్షల రూపాయలను వారు పంపిన 05 బ్యాంక్ అక్కౌంట్‌లలోకి డిపోసిట్ చేయించుకొని సదరు మొత్తం నగదుకు గాను అదనంగా ప్రాఫిట్‌తో కలిపి 19 లక్షలు రూపాయలు వున్నట్లు వాలెట్ నందు డిస్ప్లేలో చూపిస్తూ విత్ డ్రా చేసుకొనివ్వ కుండా, ఐపిఒ షేర్‌లు మీకు మంజూరు అయినవి అందుకు ఇంకా 14 లక్షల రూపాయలతో సదరు ఐపిఒ షేర్‌లు కొనుగోలు చేస్తేనే నగదు విత్ డ్రా చేసుకునే అవకాశం వుంటుందని చెప్పి అతని నగదును విత్ డ్రా చేసుకొనివ్వకుండా మోసం చేసారని తెలుసుకొని తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చాడన్నారు. అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ చిన్న గోవిందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అమరావతి స్వయం ప్రతిపాదనపై ఆలోచన

### మంత్రి పొంగూరు నారాయణ

**విజయవాడ, నవంబరు 24, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నగరం స్వయం ప్రతిపాదనపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని రాష్ట్ర పురపాలక, పట్టణ, నగరాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర లిమిటెడ్ (సిడ్కో) అధికారులతో మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణ, సిఆర్‌డిఎ అధికారులు భేటీ అయ్యారు. విజయవాడ లెనిన్ సెంటర్‌లోని సిఆర్‌డిఎ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. అమరావతికి స్వీయ సంపద సృష్టికి కేంద్ర బిందువుగా రూపొందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు సిడ్కో అధికారుల బృందం విజయవాడకు చేరుకుంది. ఈ సందర్భంగా సిడ్కో ఎకనమిస్ట్ షేక్, విశ్రాంత ఎకనమిస్ట్ కళ్యాణర్కరు నవీ ముంబయిలో




చేపట్టిన భూ సమీకరణ, ఆర్థిక క్రమం గురించి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. కొత్తగా ఏర్పాటయ్యే నగరానికి కావాల్సిన పనుల రూపకల్పనపై సిడ్కోలో ఏర్పాటు చేసుకున్న ఆర్థిక క్రమ శిక్షణాంక్షాలపై చర్చించారు. వీటితోపాటు సిడ్కో పరిధిలో వ్యాపార, వాణిజ్య రంగాల అభివృద్ధిపై సిడ్కో పాత్రపైనా చర్చించారు. సమాంతర రోడ్లు, రవాణా వ్యవస్థ, కమ్యూనికేషన్ వ్యవస్థల అభివృద్ధి, డిజిటల్ కనెక్టివిటీ అంశాలతోపాటు సిడ్కో స్థూలంగా అభివృద్ధి చేసి ఆర్థిక మోడల్ సిటీగా తయారుచేసినట్లు వివరించారు. నవీ ముంబయి బ్రాండు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చేపట్టిన ప్రాజెక్టుల గురించి వివరించారు. ఆర్థిక కార్యకలాపాలకు దోహదం చేసే రోడ్లు, రైలుమార్గాల నిర్మాణాలు, విమా నాశ్రయ అభివృద్ధి నగరాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై ప్రధానంగా చర్చిం చారు. అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దే దిశలో ప్రణాళికలు ఉండాలని సమావేశం మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేసారు. ఈ సమావేశంలో మున్సిపల్‌శాఖ కార్యదర్శి కన్నబాబు, సిఆర్‌డిఎ కమిషనరు కాటంనేని భాస్కర్, అదనపు కమిషనరు మల్లారపు నవీన్, డిటిసిపి విద్యుల్లత, సిడ్కో మాజీ ప్లానింగ్ అధికారి, ఎడిసి అర్బన్ ప్లానింగ్ విభాగాధిపతి సురేష్‌బాబు పాల్గొన్నారు.

# కురుబలు అన్ని రంగాల్లో రాణించాలి

### శ్రీకనకదాస కాంస్య విగ్రహావిష్కరణ సభలో రాష్ట్ర చేనేతజౌళి మంత్రి సవితమ్మ



ఆదివారం భక్త కనకదాస కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సవితమ్మ

**గుంతకల్లు, నవంబరు 24 పభాతవార్త:** కురుబలు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర చేనేతజౌళి శాఖామంత్రి ఎస్.సవితమ్మ అన్నారు. ఆదివారం పట్టణంలోని బీరప్పగుడి సర్కిల్‌లో కురుబల ఆరాధ్యదైవం శ్రీభక్తకనకదాస కాంస్య విగ్రహావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్క రించారు. అనంతరం గుంతకల్లప్ప కళ్యాణమండపంలో కురుబ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు సోమశేఖర్ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడుతూ కురుబలు ఐక్యంగా వుంటే ఏదైనా సాధించవచ్చన్నారు. బడుగు బలహీన వర్గాలను చైతన్యం చేసిన ఘనత కనకదాసకు దక్కుతుందన్నారు. 1982లో నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించిన రోజే బలహీనవర్గాలకు స్వాతంత్ర్యం వహించదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా అదేబాటలో నడుస్తూ బలహీనవర్గాలకు పెద్దపీట వేస్తూ ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే నైపుణ్యాభివృద్ధి సెంటర్లను ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందని కొనియాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి 50 శాతం సబ్సిడీ రుణాలు ఇస్తూ ప్రోత్సహిస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు మెగా డిఎస్‌సిపై సంతకం, దీపం–2 కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి ఏటా 50 వేల మంది మహిళలకు టైలరింగ్‌లో రెండు నెలల శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. 10వ తరగతిలో ప్రతిభ చూపిన పేద విద్యార్థులకు కురుబ సంఘం తరుపున ఉన్నత చదువులు అభ్యసించడానికి ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ శ్రీభక్తకనకదాసు, వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయులని కొనియాడారు. అంతకుముందు రైల్వే గ్రౌండ్ నుండి ఎన్‌టిఆర్ సర్కిల్ మీదుగా కనకదాసు చిత్రపటాన్ని కురుబల సాంప్రదాయం ప్రకారం గొరవయ్యల నాట్యంతో వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారధి, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, కురుబ సంఘం రాష్ట్ర డైరెక్టర్ దేవేంద్రప్ప, టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్, సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్, ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, బళ్లారి డిప్యూటీ మాజీ మేయర్ శశికళ కృష్ణమోహన్, మున్సిపల్‌చైర్ పర్సన్ భవాని, జెడ్‌పిటిసి కదిరప్ప, కురుబ సంఘం జిల్లా అధికారప్రతినిధి కె.చంద్రశేఖర్, కౌన్సిలర్ లింగన్న, పాల మల్లికార్జున, కురుబ సంఘం పెద్దలు బసప్ప, లింగప్ప, మందారప్ప, తదితరులు పాల్గొన్నారు.

## 'నూర్‌బాషా'లకు మైనార్టీ హోదా కల్పిస్తూ రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి

### సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాజీ

**గుత్తి, నవంబరు 24 ప్రభాతవార్త:** రాష్ట్ర జనాభాలో దాదాపు 10 శాతం వున్న నూర్‌భాషా కులస్తులకు రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం మై




ఆదివారం జరిగిన నూర్‌బాషా ఆత్మీయసమ్మేళనంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు బాజీ

నార్టీ హోదా కల్పించాలని నూర్‌భాషా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాజీ, జెడ్‌పి మాజీ చైర్మన్ చమన్ కుమారుడు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఉమర్‌ముక్తయారా, రాష్ట్ర కన్వీనర్ సిద్ధయ్య, కో ఆర్డినేటర్ కాసీం, మీడియా కో ఆర్డినేటర్ అబ్దుల్‌రజాక్ తదితరులు డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని నిజామి షాదీఖానాలో ఆదివారం నూర్‌భాష ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్ నుండి కర్నూల్ రోడ్డు మీదుగా షాదీఖానా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు చాంద్‌బాష అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారితో పాటు సోషల్ మీడియా కన్వీనర్ హుస్సేన్, చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, మాజీ చైర్మన్ గౌస్‌పీరా, రాష్ట్ర కో ఆర్డినేటర్ కాశీం, తదితరులు మాట్లాడుతూ నూర్‌భాషాలను ప్రతి రాజకీయ పార్టీ కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే పరిగణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన నూర్‌భాషాలను ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా గుర్తింపు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హోన్నూరు. హుస్సేన్‌పీరా, ప్రజ ఫజలుల్లా, ఖాజా, వరిగడ్డి షెక్షావలి, షాషావలి, బాష, మియా, పద్మవాణి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ యాక్టు సవరణకు వ్యతిరేకంగా విజయవాడలో నిరసనసభ

**విజయవాడ, నవంబరు 24, ప్రభాతవార్తప్రతినిధి:** వక్ఫ్ యాక్టు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో అన్ని ముస్లిం సంఘాలు, జమాత్ల మద్దతుతో చలో బెజవాడ 'వక్ఫ్ బచావో' నిరసన సభ ఆదివారం విజయవాడలోని ఎంబి భవన్‌లో నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనిసరావు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, సామాజిక కార్యకర్త వడ్డే శోభనాద్రీశ్వరరావు పలు ముస్లిం సంఘాల నేతలు, లౌకిక, ప్రజాస్వామ్యవాదులు పాల్గొన్నారు. వక్ఫ్ యాక్టు సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, సనాతన రాజకీయాలు మాని మానవతా రాజకీయాలు చేయాలని వడ్డే శోభనాద్రీశ్వరరావు హితవు పలికారు. లౌకిక రాజ్యాంగ వ్యవస్థకు అటంకం కలిగించే విధానాలను ఎన్డీఏ ప్రభుత్వం మానుకోవాలన్నారు. మతత్వ రాజకీయాలు అత్యంత ప్రమాదకరమైన అంశమన్నారు. వక్ఫ్ యాక్టు సవరణ బిల్లు ప్రతిపాదనను ఉప సంహరించాలన్నారు.




వక్ఫ్ యాక్టు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా జరిగిన సభలో మాట్లాడుతున్న నేతలు

# వేదోక్తంగా కార్తీకమాస పూజలు

**ఇంద్రకీలాద్రి, నవంబరు 24, ప్రభాతవార్త:** దుర్గమ్మ వారి ఆలయంలో వేదోక్తంగా ఆదివారం కార్తీక మాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. ఈ సందర్భంగా ఇఒ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 25, 26, 29 తేదీల్లో నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చుఅని ఇఒ రామారావు ప్రకటించారు.

**దుర్గమ్మ సేవలో డిజిపి ద్వారకా తిరుమలరావు:** దుర్గమ్మను ఆదివారం రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు దంపతులు, డిజిపి కుమార్తె సోనాక్షి దంపతులు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ వారి దర్శనఏర్పాట్లు చేసిన తరువాత దుర్గ మ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించి వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



డిజిపి ద్వారకా తిరుమలరావు దంపతులకు, దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**29న మల్లేశ్వరునికి అన్నాభిషేకం:** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకుపూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు.

**దుర్గమ్మవారికి బంగారు హారం :** దుర్గమ్మవారికి అలంకరణార్థం 35 గ్రాముల బరువైన బంగారు చైన్‌ను 2 సూత్రములను కానుకగా ఆదివారం విజయవాడకు చెందిన వై.నాగరాజు, కుటుంబ సభ్యులతో కలిసి అందించారు.



# తిరుమల సమాచారం



## నేడు విశాఖలో టిటిడి కార్తీకదీపోత్సవం

**తిరుమల, నవంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసం పురస్కరించుకుని ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆనవాయితీగా నిర్వహించే కార్తీకదీపోత్సవంలో సోమవారం(నేడు)విశాఖపట్నంలో చేపడుతున్నారు. నేటి సాయంత్రం 5గంటల నుండి 8గంటల వరకు విశాఖపట్నంలోని ఎంవిపి కాలనీలోని టిటిడి కల్యాణమండపంలో పవిత్ర కార్తీకదీపోత్సవం జరగనుంది. విశాఖపట్నంలోని భక్తులకు వేంకటేశ్వరుని అనుగ్రహం కలిగించేందుకు సంప్రదాయ వైదిక ఆచా రాలను అనుసరించి టిటిడి అర్చకులు పూజలు నిర్వహించనున్నారు. ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా టిటిడి అధికారులు అన్ని ఏర్పాట్లు కల్పించారు.

## 29న లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక అభిషేకం

**తిరుమల, నవంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలకు కాలినడకన వెళ్ళే భక్తుల దారిలో వెలసివున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 29వతేదీ శుక్రవారం ప్రత్యేక అభిషేకం తిరుమలతిరుపతిదేవస్థానం చేపట్టనుంది. కార్తీకమాసంలో స్వాతితిరునక్షత్రం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. ఆలయం లోపల మూలమూర్తికి శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాన్ని అర్చకులు నిర్వహిస్తారు.





## అంతా మంచి జరగాలని వేడుకున్నా

### శ్రీవారిసేవలో సినీనటుడు శివాజీ

**తిరుమల, నవంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు అంతా మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు సినీనటుడు శివాజీ తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన విఐపి బ్రేక్ లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల భక్తులను ఆప్యాయంగా పలకరించారు.



అరగొండ హైస్కూల్‌లో అండర్ 14 సాఫ్ట్‌బాల్ పోటీల్లో గెలుపొందిన విజేత జట్లు

## సాఫ్ట్‌బాల్ విజేతలు కడప, గుంటూరు జట్లు

**తవణంపల్లె, నవంబరు 24 ప్రభాతవార్త:** మండలంలోని అరగొండ జడ్పీ బాలురోన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌ల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన 68వ రాష్ట్రస్థాయి అండర్–14 బాల బాలికల సాఫ్ట్‌బాల్ పోటీల్లో వైఎస్సార్ కడప(బాలురు), గుంటూరు(బాలికలు) జట్లు విజేతలుగా నిలిచారు. ఈనెల 22 నుండి ప్రారంభమైన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన అండర్–14 బాల, బాలికల జట్లు పాల్గొన్నాయి. మూడు రోజుల పాటు వివిధ జిల్లాలకు చెందిన పోటీలు హోరాహోరీగా తలపడ్డాయి. ఈమేరకు ఆదివారం జరిగిన ఫైనల్ పోటీల్లో చిత్తూరు జిల్లా బాలుర జట్టుపై వైఎస్సార్ కడప జిల్లా బాలుర జట్టు విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచింది. అలాగే విజయనగరం జట్టు ద్వితీయస్థానాన్ని, చిత్తూరుజట్టు తృతీయ స్థానాన్ని, గుంటూరుజట్టు నాల్గవ స్థానంలో నిలిచాయి. అలాగే గుంటూరు జిల్లా బాలికల జట్టు తూర్పు గోదావరి జట్టుపై గెలిచి ప్రథమ స్థానంలో, విజయనగరం జట్టు వైఎస్సార్ కడప జిల్లా జట్టుపై గెలిచి ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే తూరు గోదావరి జట్టు తృతీయ స్థానాన్ని, వైఎస్సార్ కడప జిల్లా జట్టు నాల్గవ స్థానంలో నిలిచాయి. విజతలకు ఎంఈఓ త్యాగరాజులరెడ్డి చేతుల మీదుగా బహు మతులను ప్రదఆనం చేశారు. ఈకార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జె.వసంతవాణి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.కృష్ణ, హెచ్‌ఎంలు భువనేశ్వరి, మోహన్‌రెడ్డిలతో పాటు పలువురు పీడీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యుత్‌పై బాలినేని వ్యాఖ్యలు ఎవరూ హర్షించరు

### మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వెల్లడి




**ఒంగోలు, ప్రభాతవార్త:** విద్యుత్ ఒప్పందాలపై మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలను ఎవరు హర్షించరని మాజీ ఎమ్మెల్యే, ఒంగోలు వైఎస్సార్‌సీపీ పార్లమెంటు పరిశీలకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలినేని అబద్దాలు మాట్లాడటం చూస్తుంటే అబద్దాలు కూడా ఇంత గొప్పగా మాట్లాడగలరా అనిపిస్తుందని ఆయన ఆరోపించారు. రూ.4.50పైసలతో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు విద్యుత్ కొనుగోలు చేస్తే జగన్ సీఎం అయిన తరువాత రూ.2.48 పైసలకే ఒప్పందం చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. సంవత్సరానికి రూ.3,500 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా తక్కువ రేటుతో విద్యుత్ కొనుగోలు చేస్తే జగన్‌మోహన్‌రెడ్డి మీద నిందలు మోపడం హేయమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. పగటి పూట నిరంతరాయంగా కరెంటు సరఫరా చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని అన్నారు. 2021 సెప్టెంబర్ 15వ తేదీన సెకీ నుంచి విద్యుత్ కొనుగోలు చేయాలని, విద్యుత్ కొనుగోలుపై సంతకం మీరు చేయలేదా అని ప్రశ్నించారు. ఒక నెలలో రెండు సార్లు ఒప్పందంపై సంతకం చేశారని, ఇప్పుడు తమకు తెలియదు మాటమార్చడం ఎంత వరకు సబబు అని చెవిరెడ్డి ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోలులో ప్రభుత్వానికి లబ్ది చేకూర్చేలా చర్యలు తీసుకుంటే హర్షించేదిపోయి నిందారోపణలు చేయడం ఎంత వరకు సబబు అని ఆయన పేర్కొన్నారు. బాలినేని వాళ్ళ మెప్పు పొందడానికి ఇలా మాట్లాడి ఉండవచ్చని అన్నారు. ఎమ్మెల్సీ సీటు కోసం ఇప్పటికే కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారని అనుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. కష్టకాలంలో జగన్‌కు వెన్నంటి ఉంటామని కార్యకర్తలందరిని కాపాడుకుంటామని చెవిరెడ్డి పేర్కొన్నారు. తొలుత ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాల్లో అనారోగ్యానికి గురైన కార్యకర్తలను చెవిరెడ్డి పరామర్శించారు. ఈ విలేకర్ల సమావేశంలో వైఎస్సార్‌సీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ చుండూరి రవిబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ మాజీ చైర్మన్ కుప్పం ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు కటారి శంకర్, కొత్తపట్నం ఎంపీపీ లంకపోతే అంజిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

వార్త


ఇతరుల పట్ల మీకున్న విశ్వాసం, అవిశ్వాసం అన్నవి మీ పట్ల మీకున్న ఆత్మవిశ్వాసం, అపనమ్మకం అనే అంశాలకు సంబంధించి ఉంటాయి.

-ఖలీల్ జిబ్రాన్

# సంక్షోభంతో లిబరల్‌పార్టీ ఎదురీత!

జీవన వ్యయం పెరుగుతున్న కెనడా ప్రజల కోసం ఆ దేశ ప్రధాని జస్టిన్‌ట్రూడో అనేక ఉపశమన చర్యలు హఠాత్తుగా ప్రకటించడం ప్రజలను విస్మయానికి గురిచేసింది. ఈ ఉద్దీపనల వల్ల కొన్ని మిలియన్ల మంది కెనడా జాతీయులకు ఎన్నికలకు ముందు ఎంతో ఉపశమనం కలుగుతుందని ఆర్థికవేత్తల వాదన. అయితే వచ్చే ఏడాది అక్టోబరులో జరగాల్సి ఉన్న కెనడా పార్లమెంటు ఎన్నికల కోసమే ఈ ఉద్దీపనలన్నది ప్రతిపక్షాలకే కాదు దేశ ప్రజలకు కూడా తెలియంది కాదు. కెనడాలో జీవన వ్యయం రానురాను పెరిగిపోతున్నది. దీనితో ప్రజల్లో తీవ్ర అసంతృప్తికూడా నెలకొంది. ఇప్పటికే అంతర్గత సంక్షోభం, సొంత పార్టీలోనే 25 మంది ఎంపిల తిరుగుబాటు, ప్రతిపక్షాల మూకదాడి వంటి వాటితోపాటు భారత్‌తో ఎదుర్కొంటున్న దౌత్య వైరం కూడా ట్రూడోను సమస్యల్లోకి నెట్టివేసిందనే చెప్పాలి. దీనితో కెనడా అధికార లిబరల్ పార్టీలోనే నాయకత్వ మార్పును సైతం కోరుతోంది. వీటన్నింటి దృష్ట్యా ప్రధాని ట్రూడో తన వ్యూహాలను ఎప్పటికప్పుడు మార్చుకుంటూ ముందు ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని పారద్రోలేందుకు పన్నులరాయితీని ప్రకటించారు. కొన్ని నిత్యావసరాలుగా భావించే ఉత్పత్తులపై రెండునెలల పాటు పన్ను మినహాయింపు ప్రకటించి ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసారు. తాత్కాలిక పన్ను విరామంతోపాటు 2023లో పనిచేసిన వారు ఎవరైతే సాలీనా 1.50 లక్షల కెనడా డాలర్లలోపు పొందుతున్నవారికి 250 కెనడా డాలర్లు అందుతాయని ప్రకటించారు. దీనివల్ల 18.7 మిలియన్ల మంది కెనడా దేశస్తులకు ఈ ప్రయోజనాలు లభిస్తాయి. అలాగే ఫెడరల్ వస్తుసేవల పన్ను కూడా వచ్చే డిసెంబరు నుంచిరానున్న ఫిబ్రవరి వరకూ మినహాయింపులిచ్చారు. పన్ను రాయితీలపరంగా చిన్నపిల్లల దుస్తులు వారికి అవసరమైన ఉత్పత్తులతోపాటు బీరు, వైన్ ప్రియులకు కూడా కొంత ఉపశమనం కల్పించారు. అదేవిధంగా క్రైస్తవ ఓటర్లను అక్కున చేర్చుకునే కార్యాచరణగా క్రిస్మస్ ట్రీలకు పన్ను రాయితీలు ప్రకటించారు. ఆహారం శీతల పానీయాలకు కూడా ఇదే వర్తిస్తుంది. వచ్చే ఎన్నికలకు తమ లిబరల్ పార్టీ తప్పకుండా సిద్ధం అవుతుందని, మెజార్టీ సీట్లు సాధించి మళ్లీ తానే అధికారంలోకి రాగలనన్న ధీమాతో ఉన్న ట్రూడో తమ పార్టీకి ప్రస్తుతం ప్రకటించిన పన్ను విరామాలు, తాత్కాలిక సాయం వంటివి అందుబాటులోకి వస్తాయని అంచనా. పదేళ్లపాటు కొనసాగిన కన్సర్వేటివ్‌ల పాలన తర్వాత ట్రూడోకు 2015లో తన తండ్రి నుంచి వచ్చిన లిబరల్‌పార్టీనాయకత్వ బాధ్యతల్లో ఆయన తిరుగులేని నాయకుడిగా ఎదిగిన సంగతి తెలిసిందే. ఉత్తర అమెరికా దేశంగా భాసిల్లుతున్న ఈ దేశంలో ఇటీవలి కాలంలో చెలరేగిన ఖలిస్థాన్ నినాదం ట్రూడోకు చిక్కులే తెచ్చిపెట్టింది. అయితే ఏ ఒక్క ప్రధాని కూడా కెనడాలో వరుసగా నాలుగు పర్యాయాలు గెలిచిన దాఖలాలు లేవు. తన తండ్రి పియరీ ట్రూడో తర్వాత సరాసరి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ట్రూడో నాలుగోసారి ప్రధానిగా ఎన్నికయ్యేందుకు అన్నివైపుల నుంచి ఆయనకు చిక్కులు ఎదురవుతున్నాయి. సొంత పార్టీలో ముసలం ఆయనకు తలనొప్పులే తెచ్చిపెట్టింది. కొవిడ్ మహమ్మారి కాలంలో జీవన వ్యయం మరింత దుర్భరం కావడం ప్రజల్లో ఆయన పట్ల అసంతృప్తిని మరింత రాజేసింది. ఇదే అదనుగా ప్రతిపక్షంలోని కన్సర్వేటివ్‌లు ఇప్పుడు ఈ అవకాశాలన్నింటినీ సద్వినియోగంచేసుకునే దిశగా ఉన్నారు. ఇదంతా వచ్చే ఏడాదిజరిగే ఎన్నికల జిమ్మిక్కులే అని చెపుతున్నారు. ఇటీవల నిర్వహించిన పోల్ సర్వేలో కన్సర్వేటివ్‌ల బలం 39 శాతం నుంచి 26శాతానికి క్షీణించింది. దీన్నిబట్టిచూస్తే కెనడాలో ఎంతటి సంక్షోభం ఉన్నప్పటికి లిబరల్ పార్టీనేతగా జస్టిన్ ట్రూడోకు బలం దండిగానే కనిపిస్తోంది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు ప్రకటిస్తే ట్రూడోకు ప్రతికూలత భారీగానే ఎదురవుతుంది. అందువల్లనే ప్రధాని ముందుచూపుతో పార్లమెంటు ఎన్నికలు వచ్చేఏడాది అక్టోబరు నాటికి నిర్వహించాలన్న ప్రతిపాదన తెచ్చారు. ఈలోపే తానుప్రకటించిన ఉద్దీపనలు, ప్రోత్సాహకాలు, తాయిలాలతో ప్రజలకు మరింత చేరువ కావచ్చన్న వ్యూహంతోనే విడతల వారీగా తాయిలాలు ప్రకటిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. ఇవన్నీ ఎలా ఉన్నా ఖలిస్థాన్ సిక్కునేతలతో ట్రూడో అంటకాగడం భారత్‌కు ఎంతమాత్రం నచ్చని విషయం. అంతేకాకుండా దౌత్యపరంగా ఇరుదేశాల్లోను కార్యాలయాలు మూతపడ్డాయి. ఇప్పుడున్న పరిస్థితులను చూస్తే కెనడా ఎన్నికల్లో విదేశీ జోక్యంకూడా కచ్చితంగా ఉంటుందన్నది తెలుస్తోంది. స్వదేశంలో ఎదురవుతున్న సంక్షోభంనుంచి బయటపడేముందు జస్టిన్‌ట్రూడో విదేశీ ప్రమేయంపై కూడా దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతోఉంది. ప్రత్యేకించి నిజ్జర్ హత్యకు సంబంధించి జస్టిన్‌ట్రూడో భారత్‌పైచేసిన వ్యాఖ్యలు ఆయనకు ప్రతికూలంగా మారాయనే చెప్పాలి. భారత్‌కు మద్దతిచ్చే దేశాలు సైతం ట్రూడో వ్యాఖ్యలను సమర్థించలేదు. అందువల్లనే ఇప్పుడు స్వదేశంలో ఉన్న ఓటుబ్యాంకును పటిష్టం చేసుకోవడంతోపాటు మెజార్టీ సిక్కు జనాభాను కూడా తనవైపునకు తిప్పుకునే చాణక్య వ్యూహాన్ని అనుసరించాలి. అంతకంటే ముందు ఇప్పుడు దేశంలో పెరుగుతున్న పక్కాగృహ సమస్యను కూడా అధిగమించాల్సి ఉంది. అందుకోసమే వలసదారులపై కఠిన ఆంక్షలు విధించడంతోపాటు విద్యార్థి వీసాలరుసుం కూడా భారీగా పెంచేసింది. వలసలు కట్టడి చేయగలిగినా, ద్రవ్యోల్బణం అదుపుచేయడం, ప్రజల జీవన వ్యయపెరుగుదల సూచీని నియంత్రించగలిగితే మరోసారి కెనడాకు జస్టిస్ ట్రూడోయే ప్రధాని కాగలరన్నది నిర్వివాదాంశం.

ఇతరులపై నీ ముందు నిందలు వేసేవాడు, పరుల వద్ద నీపై నిందలు వేయకుండా ఉండలేడు.



సోక్రటీస్

కష్టాల్లో ఉన్నాననీ, తాను హీనుడనీ, ఏమీ సాధించలేననీ, పగలూ రాత్రి అనుకుంటూ ఉండే మనిషి ఎందుకూ కొరగాడు.



వివేకానందుడు

# నేతల అంతరంగాలు వైవిధ్య జనజీవన గమనాలు

*ప్రస్తుతం దేశవ్యాప్తంగా అన్నివిధాలుగా నష్టపోతున్న వారు దేశంలో 54 శాతంపైగా జనాభా ఉన్న బిసిలు. వీరికి రాజ్యాంగపరంగా రాజ్యాధికారంలో ఎటువంటి వాటా కల్పించ బడలేదు. వీరి జనాభా 54శాతం ఉంటే వీరికి విద్య,ఉద్యోగాలలో కేవలం 27శాతం మాత్రమే రిజర్వేషన్లు రాజ్యాంగ పరంగా కల్పించబడ్డాయి. బిసిలందరూ చేతివృత్తుల ద్వారా జీవన మనుగడ సాగించేవారు. కార్పొరేట్ కంపెనీలు ప్రవేశించడంతో చేతివృత్తులు దాదాపు కనుమరుగయ్యే పరిస్థితిఏర్పడింది. పర్యవసానంగా బిసిలబ్రతుకులు దుర్భరంగా మారాయి.కనుక పాలకులు వివక్షత లేకుండా ప్రజలందరికీ అన్నింటిలో సమానావకాశాలు కల్పించి దేశంలోని అసమానతలు తొలగించినప్పుడే ప్రజలు,దేశం ఒకటిగా ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు.*

**కైలసాని శివప్రసాద్**

సమాజాన్ని ప్రభావితం చేసే అత్యంత శక్తివంతమైన ప్రముఖులు కొందరు ఇటీవల సమాజంలోని పలు అంశాలపై అంతర్గంగా ఉన్న తమ ఆలోచనలను బహిరంగపరచడం జరిగింది. ప్రజలను చైతన్య పరిచేందుకే నేతలు అనేక వినూత్న అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారనడంలో ఎటువంటి సందేహం లేదు. అవే అంశాలపై క్షేత్ర స్థాయిలో మాత్రం విభిన్న వాస్తవ పరిస్తితులు ఉండడం గమనార్హం. దక్షిణ భారతదేశంలో జనాభా పెరగవలసిన ఆవశ్యకత ఎక్కువగా ఉంది. కనుక ఇద్దరికంటే ఎక్కువ సంతానానికి జన్మనివ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని యువతీ యువకులకు ఇటీవల పిలుపునిచ్చారు. అందుకు అనుగుణంగా ఎప్పటి నుంచో ఉన్న ముగ్గురు సంతానం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు అనే పంచాయితీ రాజ్ చట్టంలోని నియమానికి మార్పులు చేసి దాని స్థానంలో ఎంతమంది పిల్లలు ఉన్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేయవచ్చు అనే నూతన నియమాన్ని అమలులోకి చంద్రబాబు నాయుడు తెచ్చారు. దేశవ్యాప్తంగా త్వరలో జనాభా ప్రాతిపదికన జరగబోయే పార్లమెంటు స్థానాల పునర్విభజనలో దక్షిణ భారత దేశం తక్కువ జనాభా కారణంగా ప్రస్తుతం ఉన్న అనేక పార్లమెంటు స్థానాలను కోల్పోవలసి వస్తుంది. అదే విధంగా రెండు తెలుగురాష్ట్రాలతో పాటూ దక్షిణ భారతదేశానికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులలో కూడా భారీగా గండి పడుతుంది. అదేసమయంలో యువత సంఖ్య కాలక్రమేణా అత్యధికంగా తగ్గే ప్రమాదమూ ఉంది. ఈ కారణంగానే రాష్ట్రంలో జనాభా పెంచాలని చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారు. చంద్రబాబు నిర్ణయం కచ్చితంగా అందరూ ఆహ్వానించదగిందే. భవిష్యత్తులో రాష్ట్రానికి జరగబోయే నష్ట నివారణ చర్యలలో భాగంగా రాష్ట్రంలోని యువతీ యువకులు కచ్చితంగా చంద్రబాబు ఆలోచనలకు తగ్గట్టుగా ఇద్దరికి పైగా సంతానానికి జన్మనివ్వవలసిన ఆవశ్యకత అత్యధికంగా ఉంది. కానీ ఒంటరి కాపురాలతో,వలస బ్రతుకులతో, ఉద్యోగ, ఉపాధి అవకాశాల లేమితో, చాలీచాలని జీతాలతో,ఒత్తిడితో కూడిన జీవనపోరాటం చేస్తున్న యువత చంద్రబాబు ఆశయాన్ని ఎంతవరకు నెరవేరుస్తారు అనేది అంతుచిక్కడం లేదు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు లక్షలలో జీతాలు వస్తున్నందు వలన ఇద్దరి కంటే ఎక్కువ సంతానానికి వారు సులభంగా జన్మనివ్వచ్చు అని ఇదేసందర్భంలోచంద్రబాబు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులలో అత్యధికంగా భార్య,భర్తలిరువురూ ఉద్యోగాలు చేస్తూ సుదూర ప్రాంతాలలో ఉంటారు. ఉద్యోగ రీత్యా భార్య ఒక ప్రదేశంలో, భర్త ఇంకొక ప్రదేశంలో ఉండే సందర్భాలు వీరిలో అనేకం కనిపిస్తాయి. దీంతో ఒకరు లేదా ఇద్దరి బిడ్డలకు జన్మనిచ్చి వారిని ప్రయోజకులు చేసేందుకే వీరు అనేక ఇబ్బందులు పడుతూ ఉంటారు. ఇటువంటి పరిస్థితులన్నీ క్షుణ్ణంగా పరిశీలిస్తే స్థానికంగానో లేదా దగ్గరి ప్రాంతాలలో యువతకు సరైన, సంతృప్తికరమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ప్రశాంతమైన జీవన మనుగడకు ప్రభుత్వం అవకాశం కల్పించినప్పుడే చంద్రాబాబు నాయుడు ఆశిస్తున్నట్లు రాష్ట్రంలో జనాభా పెరిగే అవకాశం అధికంగా ఉంటుందని చెప్పవచ్చు. యువత రాజకీయాలలోకి రావాలని యువతకు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్దిరోజుల క్రితం పిలుపునిచ్చారు.అందుకు అనుగుణంగా చట్టసభలకు పోటీచేసే వయస్సు 25నుంచి 21 సంవత్సరాలకు తగ్గించమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ శాసనసభలో తీర్మానం చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. యువత అధికంగా రాజకీయాలలోకి రావలసిన ఆవశ్యకత ప్రస్తుత పరిస్థితులలో అత్య



ధికంగా ఉంది. నేటి రాజకీయాలలో కుల,అర్థ,అంగ బలాల ప్రాబల్యం పెరగడం, నైతికవిలువలు లోపించడంతోయువత రాజకీయాలవైపు మొగ్గు చూపడంలేదనేది నిర్వివాదఅంశం. రాజ్యాంగ పరంగా చట్టసభల్లో రిజర్వేషన్లు ఉన్న వారి యువత వంశపారంపర్యంగా వచ్చేవారికి సంబంధించిన యువతే ప్రస్తుతం అధికంగా రాజకీయాలలోకి ప్రవేశిస్తున్నారు. కులం,డబ్బు, దౌర్జన్యాల ప్రాబల్యం రాజకీయాలలో నశింపజేసిన రోజు కచ్చితంగా యువత అధికంగా రాజకీయాల వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. యువతకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంపై కూడా పాలకులు దృష్టి సారించాలి. యువత రాజకీయాలలోకి రావలసిన ఆవశ్యకత గురించి తెలియజేస్తూ, రాజ్యాంగం ప్రాముఖ్యతను తెలియచేయడంతో పాటూ విలువలతో కూడిన సేవా తత్పరత బాల్యంలోనే కలిగించే విధంగా పాఠ్యాంశాలు రూపొందించవలసిన అవసరం కూడా ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వాలపై అత్యధికంగా ఉంది.సనాతన ధర్మంపైతద్వారా హిందూ మతంపై జరుగుతున్నదాడిని ప్రజలు ప్రశ్నించడంతో పాటూ సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ హిందువులంతా ఐకమత్యంగా ఉండాలని ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ పలు బహిరంగ సభల్లో హిందువులకు పిలుపు నిచ్చారు. అదేవిధంగా హిందూ దేశంలో హిందువులను చీల్చే కుట్ర జరుగుతుందని, దానిని అడ్డుకుని హిందువులంతా ఐకమత్యంగా ఉండాలని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ ఆర్.యస్.యస్.చీఫ్ మోహన్ భగవత్ ఇటీవల హిందువులకు సూచించారు. వీరివ్యాఖ్యలు అక్షర సత్యాలు. వీరి సూచనలను ప్రతి హిందువు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ప్రస్తుతం దేశంలో ఉంది. దేశంలో అత్యధికంగా ఉన్న హిందువులను బహిరంగంగా కొందరు నేతలుఎంతటి పరుష పదజాలంతో దూషించినా, హిందూ దేవాలయాలపై దాడులు చేసినా దోషులను ప్రశ్నించలేని, కనీసం వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోలేని రాజకీయ వాతావరణం దేశంలో తిష్టవేసింది. ఈ పరిణామాల వలనే దేశంలో హిందువుల ఐక్యతను నేతలు కోరుకుంటున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో 77శాతం వరకు బిసి, యస్.సి,యస్.టి వర్గాలకు చెందిన ప్రజలున్నారు. వీరంతా హిందువులే. వీరు హిందూ సాంప్రదాయాలను కచ్చితంగా పాటిస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు. దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి వీరి జనాభా అయితే పెరిగింది కానీ వారి జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగడం లేదు. వీరంతా పేద, మధ్యతరగతులకు చెందిన వారిగానే తమ మనుగడ సాగిస్తున్నారు. అనేక విషయాలలో నేటికీ ఈ కులాల వారు కేవలం కొన్ని కులాల ఆధిపత్యంతో దేశ వ్యాప్తంగా అణగదొక్కబడుతున్నారు.దీంతో దినదినగండంగా మారిన జీవన మనుగడ కొరకు ప్రతినిత్యం సతమతమవుతున్న వీరిలో మతం విషయంలో రోడ్డెక్కే పరిస్థితి లేదు. పాలకులు ఇప్పటికైనా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వీరి జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషిచేస్తే వీరికీ మతం విషయంలో ప్రశ్నించే వెసలుబాటు కలుగుతుంది. దేశ సంపద, రాజ్యాధికారం, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ప్రజలందరికీ సమానంగా కల్పించినప్పుడే కదా దేశ ప్రజలను తద్వారా దేశాన్ని ఒకే తాటిపై నిలిపేందుకు వీలు కలుగుతుంది. అలా జరగనంత కాలం అసమానతలతో దేశంలోని ప్రజలు అష్టకష్టాలు అనుభవిస్తూనే ఉంటారు. వాస్తవంగా మహిళలకు, యస్.సి, యస్.టిలకు రాజ్యాధికారం, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దాదాపు వారి జనాభాకు తగ్గట్టుగా వారికి రాజ్యాంగ పరంగా కల్పించబడ్డాయి. అగ్రవర్ణాల వారికీ ఆర్థికంగా వెనుకడిన వారిజాబితా క్రింద విద్య, ఉద్యోగాలలో 10 శాతం రిజర్వేషన్ రాజ్యాంగ పరంగా కల్పించబడింది. అగ్రవర్ణాల వారిలో విద్య,ఉద్యోగ రిజర్వేషన్లకు అర్హులైన వారు 10 శాతం మించే పరిస్థితి కనిపించడం లేదు. రాజ్యాంగంలో చట్ట ప్రకారం కల్పించకున్నా రాజ్యాధికారంలో దేశవ్యాప్తంగా అగ్రవర్ణాల వారిదే పై చేయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా అన్నివిధాలుగా నష్టపోతున్న వారు దేశంలో 54 శాతం పైగా జనాభా ఉన్న బిసిలు. వీరికి రాజ్యాంగ పరంగా రాజ్యాధికారంలో ఎటువంటి వాటా కల్పించబడలేదు. వీరి జనాభా 54శాతం ఉంటే వీరికి విద్య, ఉద్యోగాలలో కేవలం 27శాతం మాత్రమే రిజర్వేషన్లు రాజ్యాంగ పరంగా కల్పించబడ్డాయి. బిసిలందరూ చేతివృత్తుల ద్వారా జీవనమనుగడ సాగించే వారు. వీరి వృత్తులలోకి కార్పొరేట్ కంపెనీలు ప్రవేశించడంతో చేతి వృత్తులు దాదాపు కనుమరగు అయ్యే పరిస్థితి ఏర్పడింది. పర్యవసానంగా బిసిల బ్రతుకులు దుర్భరంగా మారాయి. కనుక పాలకులు వివక్షత లేకుండా ప్రజలందరికీ అన్నింటిలో సమానావకాశాలు కల్పించి దేశంలోని అసమానతలు తొలగించినప్పుడే ప్రజలు,దేశం ఒకటిగా ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ●

# ప్రపంచ ఆకలి కేకలు ఆగేదెన్నడు!

**బి. మధుపాళి**

ఐరాస ఎఫ్ఏఓ తాజాగా విడుదల చేసిన ఎస్ఓఎఫ్ఐ 2024 నివేదిక ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా 731 నుంచి 757 మిలియన్ల ప్రపంచ మానవాళి ఆకలి కేకలు పెడుతున్నారని, ప్రతి 11 మందిలో ఒక్కరు ఆకలి వలయంలో చిక్కి బక్కపడుతున్నారని తాజాగా ఐరాస ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ విడుదల చేసిన స్టేట్ ఆఫ్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ ఇన్ ది వరల్డ్ 2024 (ఎస్ఓఎఫ్ఐ2924)" నివేదిక స్పష్టం చేసింది. ఆహార అభద్రత, పోషకాహార లోపాలు ప్రపంచ మానవాళిని వెంటాడుతున్నాయని, ఆసియా ఖండంలోనే అత్యధిక పోషకాహార లోపంతో బాధపడుతున్న ప్రజలు ఉన్నారని తెలుస్తున్నది. 2023లో దాదాపు 2.33 బిలియన్ల ప్రపంచ ప్రజలు సాధారణ లేదా తీవ్రమైన ఆహార అభద్రతలో బతుకులు ఈడుస్తున్నారని పేర్కొనబడింది. తీవ్రమైన ఆహార అభద్రతలో 864 మిలియన్ల ప్రపంచ ప్రజలు ఉన్నారని, ప్రతి ఒక్కరికి రోజుకు సగటు ఆరోగ్యకర భోజన ఖర్చులు 3.96 డాలర్లు ఉందని నివేదిక తెలిపింది. దాదాపు 55.6 శాతం భారతీయులు ఆరోగ్యకర భోజనాలకు దూరంగా ఉంటున్నట్లు తెలుస్తున్నది. ఐదేళ్లలోపు పిల్లల్లో స్టంటింగ్, వేస్టింగ్ సమస్యలు తగ్గినట్లు, ప్రపంచవ్యాప్తం స్థూలకాయ సమస్యలు పెరుగుతున్నట్లు అర్థం అవుతున్నది. 15-40 ఏండ్లలోపు మహిళల్లో రక్తహీనత పెరుగుతూ ప్రజారోగ్యం సమస్యగా నిలుస్తున్నదని వర్ణించబడింది. భారత్‌లో ఆహార భద్రత, పోషకాహారం పెంచడానికి నిధులు పెంచినప్పటికీ ఇంకా ఎంతో ప్రగతి సాధించాల్సి ఉందని గమనించారు. ప్రపంచంలోనే అత్యధికంగా భారత్‌లో 194.6 మిలియన్ల



ప్రజలు పోషకాహార లోపాలతో గడుపుతున్నారని, దీర్ఘ కాలం పాటు ఆహార అభద్రత సమస్యలతో సతమతం అవుతూ 13 శాతం ప్రజలు తీవ్రమైన పోషకాహార లోప సమస్యలతో బాధపడుతున్నట్లు తేలింది. 2023 ప్రపంచ ఆకలి సూచీ" జాబితాలో భారత్ 111వ స్థానానికి దిగజారడం మన దుస్థితులను వివరిస్తున్నది. దక్షిణ ఆసియా దేశాల్లో ఇండియాలోనే అత్యధికంగా 18.7శాతం వేస్టింగ్, అధికంగా 31.7 శాతం స్టంటింగ్ సమస్యలు పిల్లల్లో ఎదురవుతున్నట్లు గమనించారు. పోషకాహార లోపం కలిగిన తల్లుల వల్ల 27.4 శాతం శిశువులు తక్కువ బరువుతో పుడుతున్నారని, ఇది ప్రపంచంలో అత్యధికమని వెల్లడించారు. భారతీయ మహిళల్లో 53 శాతం రక్తహీనత, 2.8 శాతం పిల్లల్లో/7.3 శాతం పెద్దల్లో స్థూలకాయం నమోదు అయ్యాయి. కోవిడ్19 సమయంలో ఆదాయం పడిపోవడం, జీవనోపాధులు తగ్గడం, ఆహార సరఫరా శృంఖలం గాడి తప్పడంతో ఆహార అభద్రత, పోషకాహారలోపం రెచ్చిపోయాని మనకు తెలుసు. ఎస్ఓఎఫ్ఐ2024 థీమ్‌గా ఆకలి, ఆహార అభద్రత, పోషకాహారలోపాలను అంతం చేయడానికి ఆర్థిక పెట్టుబడులు కావాలి" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ఈ లక్ష్యంతో వ్యవసాయ ఆధార పరిశ్రమల ఏర్పాటు లేదా బలోపేతం చేయడం, అసమానతల తొలగింపు, ఆహార భద్రతను గాడిలో పెట్టడం, పోషకాహార లభ్యతకు వనరుల కల్పన లాంటివి ఫలిస్తాయని ఆశిస్తున్నారు. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను 2030 నాటికి చేరడానికి కావలసిన ఆర్థిక వనరులను ఆయా ప్రభుత్వాలు ప్రాధాన్యతాక్రమంలో కేటాయించాలని, 2030 నాటికి ఆకలి కేకలు వినిపించరాదని ఐరాస కోరుకుంటున్నది. ●

# ప్రజావాక్కు



## టీచర్ల సెలవులపై ఆంక్షలు తగదు

**ఆంధ్రపదేశ్** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సెలవుల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. మండలం మొత్తం ఉపాధ్యాయుల సంఖ్యలో ఒకరోజులో గరిష్ఠంగా పది శాతం మంది ఉపాధ్యాయులు మాత్రమే సెలవులు వినియోగించవలసి ఉంటుందని, అలా కాకుండా ఎక్కువ మంది సెలవులు అప్లై చేసినప్పటికీ వారిఅవసరం, ప్రాధాన్యత ఆధారంగా పది శాతం వరకే సెలవులను మంజూరు చేయగలమనీ, మిగిలినవి రిజెక్ట్ చేయవలసి వస్తుందనీ మండల విద్యా శాఖాధికారులు తెలుపుతున్నారు.ప్రధానోపాధ్యా యులు, సహోపాధ్యాయులు ఎవరైనా మండల విద్యా శాఖాధికారులకు తెలియజేసి, ఆతర్వాత మాత్రమే సెలవుకు అప్లై చేయమంటున్నారు.ఉపాధ్యాయుల ఆరోగ్యరక్షణ దృష్ట్యా, వారి అవసరాల నిమిత్తం పెట్టుకొనే సెలవులపై ఆంక్షలు పెట్టి ఒత్తిడికి గురి చేయకూడదు.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## కఠిన చర్యలు తీసుకోవాలి

**పది సంవత్సరాలుగా** దేశ ప్రధానిగా కొనసాగుతున్న నరేంద్ర మోడీ ప్రతి సందర్భంలోనూ అవినీతిపరుల అంతు చూస్తామని గంభీరమైన ప్రకటనలు చేస్తున్నారు. తాజాగా ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతంఅదానీ నుంచి మాజీ ముఖ్యమంత్రి రూ.1750కోట్లు లంచంగా తీసుకున్న ఆరోపణలతో అమెరికా న్యాయస్థానంలో కేసు నమోదు అయింది.జగన్ మోహన్‌రెడ్డి నిర్వాకం వలన రాష్ట్రప్రజలపై ఒక లక్ష పది వేలకోట్ల రూపాయల భారం పడింది. మూడు సంవత్సరాల క్రితం ఒప్పందంచేసుకున్న సందర్భంలో పత్రికలు ఈ వాస్తవాన్ని ప్రచురించాయి.అదే ఈరోజు ధృవ పడింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## పాడిరైతుకు భరోసా ఇవ్వాలి

**రెండు** తెలుగు రాష్ట్రాల్లో కూడా లక్షల మంది పాడిని కుటీర పరిశ్రమగా చేపట్టి జీవనోపాధి పొందుతున్నారు. ఇందులో అధిక శాతం మహిళలు ఉన్నారు. అసంఘటిత రంగం కావడంతో బ్యాంకులు కూడా వీరికి రుణాలు అంత సులువుగా మంజూరుచేయడం లేదు. తీరా ఇన్ని ఇబ్బందులను ఎదుర్కొని పాలను ఉత్పత్తి చేసినా వారికి గిట్టుబాటు ధర లభించడం లేదు.

- ఎన్. పవన్‌కుమార్, సిద్ధిపేట జిల్లా

## దిక్కుతోచని స్థితిలో వలంటీర్లు!

**విజయవాడలో** రాష్ట్రంలో వలంటీర్లు లేరు, వలంటీర్ల వ్యవస్థ మనుగడలో లేదు" అని గ్రామ సచివాలయ శాఖ మంత్రి స్వయంగా అసెంబ్లీలో ప్రకటించటంతో, తమ భవిష్యత్ పై రాష్ట్ర వ్యాప్తంగా వలంటీర్లు ఆందోళన చెందుతున్నారు. తమ భవిష్యత్ అగమ్యగోచరమై దిక్కుతోచని స్థితిలో ఉన్న వలంటీర్లు అసలు ఈ వ్యవస్థే ఉనికిలో లేదన్న మంత్రి ప్రకటనతో దిగ్రాబ్రాంతికి గురయ్యారు. రాష్ట్రంలో గత వై.సీ.పీ హయాంలో వలంటీర్ వ్యవస్థ మొదలైంది. సంక్షేమ పథకాల విషయంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ వ్యవస్థను ప్రారంభించినట్లు అప్పటి వై.సీ.పీ ముఖ్యమంత్రి ప్రకటించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వాలంటీర్లకు న్యాయం చేసేలా ప్రస్తుత ప్రభుత్వం ప్రకటన చేయాలి. గత ప్రభుత్వం వలంటీర్ల నియామకాలు పద్ధతి ప్రకారం చేయకపోతే ఇచ్చిన హామీ ప్రకారం ఉన్న వలంటీర్లను కొనసాగిస్తూ వాళ్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి.

-దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం

## విస్తరిస్తున్న అవినీతి

**లక్షల కోట్ల** రూపాయలు సంపాదించి దేశంలోనే అత్యంత ధనవంతునిగా ప్రసిద్ధికెక్కిన గౌతమ్ అదాని తాను సికి కంపెనీకి అమ్మిన సౌర విద్యుత్తు ఎవరూ కొనకపోతే కొన్ని రాష్ట్రాధి నేతలకు లంచాలు యిచ్చి ఆయా రాష్ట్రాల చేత కొనిపించే ఏర్పాటు చేసుకున్నాడు.ఇందులో సింహభాగం 1750 కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి 2024 ఎన్నికల్లో ఘోరంగా పరాభవం పొందిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేనట. దేశంలో అత్యంతఅవినీతి పరునిగా వీరిని పత్రికలు ప్రచురించాయి.రాష్ట్ర పరువు ప్రతిష్టలు వీరిహయాంలో తుంగలోకి తొక్కబడ్డాయి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మొబైల్ ఫోన్లతో జాగ్రత్త

**మొబైల్** ఫోన్ అనేది నేడు మన జీవితంలో ఒక భాగం అయిపోయింది. ఇంట్లోనే కూర్చుని మొబైల్ ద్వారా మనకి కావలసినవి పొందుతున్నాం. మొబైల్ వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అంతే నష్టాలు కూడా ఉన్నాయి. మన అవసరమైనంతవరకు సరైన విధంగా ఈ మొబైల్‌ని వాడాలి. లేకపోతే చిక్కులోపడతాం. ఆర్థికంగా, మానసికంగా ఆరోగ్యపరంగా అనేక రకాలుగా ఇబ్బందులు పడతాం.

-సి.యాదగిరి, నల్గొండజిల్లా

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# దేశ రాజధాని మార్పు అవసరమా?

**సిద్ధగౌని సుదర్శన్**

దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అంతకంతకూ ప్రమాదకరంగా మారుతున్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా ఢిల్లీలో గాలి నాణ్యత సూచి500 మార్కుకు చేరిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కాలుష్యం తీవ్ర స్థాయికి చేరడంతో ప్రజలు కళ్లమంటలు, దురద, గొంతునొప్పితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేయడంతో కాలుష్యం పెరుగుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ప్రాంతమంతటా గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో దేశ రాజధాని నగరంలో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో కాలుష్యమయమైన ఢిల్లీని భారతదేశ రాజధానిగా కొనసాగించడం అవసరమా అని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ లేవ నెత్తిన అంశం చర్చకు దారి తీస్తోంది. ఢిల్లీ భారతీయ చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగిఉంది. మొఘల్ సామ్రాజ్యం నుండి బ్రిటిష్ హయాంలోనూ, స్వాతంత్ర్యనంతరం భారత రాజ్యాంగ రాజధానిగా కూడా ఢిల్లీ కేంద్రబిందువుగా కొనసాగింది. పార్లమెంట్, రాష్ట్రపతి భవన్, సుప్రీంకోర్ట్, ప్రధాన మంత్రి కార్యాలయం వంటి అత్యున్నత స్థాయి సంస్థలు ఢిల్లీలో ఉన్నాయి. రాజకీయ విధానాలు, దేశ పరిపాలనకు ఢిల్లీ నేరుగా ప్రభావితం చేస్తుంది. ఢిల్లీ ఇతర నగరాలతో పోటీ పడుతూ వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందింది. అంతర్జాతీయ సంబంధాల కోసం ఢిల్లీకీలకమైన పాయింట్. అయితే తాజా పరిస్థితుల నేపథ్యంలో రాజధాని మార్పుపై చర్చ కూడా మొదలైపోయింది. ప్రపంచంలోని కొన్ని దేశాలు రాజధానులను మార్చుకున్నాయి. ప్రతి రాజధాని ప్రతి మార్పు వెనుక ప్రత్యేక సామాజిక, ఆర్థిక, భౌగోళిక, లేదా రాజకీయ కారణాలు ఉన్నాయి. దేశాలు వాటి రాజధానుల మార్పులకు సంబంధించిన వివరాలను పునరావృతంగా పరిశీలిస్తే నైజీరియా పాత రాజధాని లాగోస్ నుంచి 1991లో రాజధానిగా అబుజాను ఎంపిక చేసుకున్నారు. కారణం పరిశీలిస్తే.. లాగోస్‌లో అధిక జనసాంద్రత, ట్రాఫిక్ సమస్యలు ఉండేవి. దేశానికి భౌగోళికంగా మధ్యలో ఉన్న అబుజా రాజధానిగా మార్చారు.ఇక 2006లో మయన్మార్ యాంగోన్ (రంగూన్) నుంచి నైపిడావ్‌ను రాజధానిగా మార్చుకున్నారు. భద్రత, పరిపాలన సామర్థం, యాంగోన్ నుండి దేశ అభివృద్ధిని విస్తరించాలనే కారణాలతో రాజధానిని మార్పు చేసుకోవాల్సి వచ్చింది. 1918లో రష్యా కూడా సెయింట్ పీటర్స్ బర్గ్‌కు బదులు మాస్కోను రాజధానిగా చేసుకుంది. మాస్కో దేశానికి వ్యూహాత్మకంగా మరింత భద్రత కలిగించే ప్రాంతమని రష్యా భావించింది. ఇక పొరుగు దేశం పాకి





స్థాన్ 1963లో రాజధానిగా కరాచీ నుంచి ఇస్లామాబాద్‌కు మార్చుకుంది. కరాచీ నగరానికి భద్రతా సమస్యలు, అధిక జనాభా దేశానికి కేంద్రీకృతంగా ఉన్న ప్రాంతంలో కొత్త రాజధానిని ఏర్పాటు చేసుకున్నారు. ఇక 1960లో బ్రెజిల్ రియో డి జనీరోనుంచి బ్రసిలియాకు మార్పు చేసుకున్నారు. దేశ అభివృద్ధిని లోతట్టు ప్రాంతాలకు విస్తరించాలని, మధ్య భాగంలో కొత్త రాజధాని స్థాపన ద్వారా సమతౌల్య అభివృద్ధి అవుతుందని భావించారు. కజకిస్థాన్ కూడా రాజధాని ఆస్థాన్ నుంచి అల్మాటీ నూర్‌కు 1997లో మార్పు చేసుకున్నారు. భద్రతా కారణాలు, దేశంలోని భౌగోళిక, రాజకీయ అవసరాలను తీర్చడానికి ఉపయోగపడే ప్రాంతమని ఆదేశం భావించింది. ఇక 1996లో టాంజానియా దేశం దారెస్ సలాం నుంచి డొడోమాకు రాజధానిని మార్చింది. దేశ వ్యాప్తంగా సమతౌల్య అభివృద్ధి కోసం దేశమధ్య ప్రాంతానికి తరలించారు. ఐవరీ కోస్ట్ దేశం అబిడ్జాన్ నుంచి 1983లో యముస్సుక్రోకు రాధానిని మార్చారు. కేంద్రీకృత పరిపాలనకు సరైన ప్రాంతంగా భావించారు. ఈ దేశాలు రాజధానుల మార్పు చేయడం వెనుక ప్రధానంగా భద్రత,అభివృద్ధి విస్తరణ, పరిపాలనా సామర్థ్యం, రాజకీయ అవసరాలు వంటి కారణాలు ఉన్నాయి. దేశానికి మధ్యలో ఉండటం వల్ల కొత్త రాజధాని విస్తరణకు అనుకూలంగా ఉంటుందని,పూణే,హైదరాబాద్, నాగ్‌పూర్ వంటి నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయడం కూడా పరిశీలించదగిన అంశమని పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఢిల్లీలో కొన్ని తక్షణ చర్యలు చేపట్టాలి. కాలుష్య నియంత్రణ చర్యల కోసం ఢిల్లీలో వాహనాల కాలుష్యాన్ని తగ్గించడం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.గ్రీన్‌బెల్ట్ అభివృద్ధి చేయాలి. పునరుద్ధరణ ఇంధన వనరులను వినియోగించాలి. పరిపాలనా కార్యాలయాలను ఇతర నగరాలకు విస్తరించాలి.ఈ క్రమంలో హైదరాబాద్ రెండో రాజధాని అంశం మరోసారి తెరపైకి వస్తుంది. ఇక్కడి మౌలిక వసతుల నేపథ్యంలో హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధానిగా చేయాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అప్పట్లోనే అన్నారని, ఆ అర్హత హైదరాబాద్‌కు ఉందని ఈ తరుణంలో కొందరు చర్చిస్తున్నారు. హైదరాబాద్‌లో కూడా కాలుష్యం పెరిగే అవకాశం ఉంటుందని, భాగ్యనగరంతో పాటు తెలంగాణలో పలు చోట్ల కూడా పరిపాలనా కేంద్రాలను నిర్మిస్తే బాగుంటుందనే విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. శశిథరూర్ లేవనెత్తిన ప్రశ్నపై చర్చ మొదలవ్వాలి. ఢిల్లీ వంటి నగరంలో పెరుగు తున్న కాలుష్యం, జనాభా, మౌలిక సదుపాయాల సమస్య లను పరిగణలోకి తీసుకుంటూ దేశానికి సరైన నిర్ణయాలను తీసుకోవాలి. రాజధానిని మార్చడం అనేది తక్షణ నిర్ణయం కాకపోయినా, భవిష్యత్తులో పరిశీలనీయమైన అంశం. అదే సమయంలో ఢిల్లీని పర్యావరణ అనుకూలంగా అభివృద్ధి చేయడం అత్యవసరం. ●

## శ్రీ మద్దులమ్మ తల్లి దేవాలయం వద్ద భక్తుల కిటకిట

**కంచికచర్ల నవంబర్ 24 ప్రభాతవార్త:** కంచికచర్ల మండల పరిధిలోని గొట్టుముక్కల గ్రామ అడవిలో వేంచేసి ఉన్న శ్రీ మద్దులమ్మ తల్లి దేవాలయానికి ఆదివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు



పోటెత్తారు. ఈ సందర్భంగా వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడం జరిగినది. కంచికచర్ల, ఇబ్రహీంపట్నం, వీరులపాడు మండలాల నుండి ప్రతి ఆదివారం ఈ దేవత దర్శనం కోసం ట్రాక్టర్లు ద్విచక్ర వాహనాలపై వందలాదిమంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. శ్రీ మద్దులమ్మ తల్లి దేవాలయం పక్కనే లోయలోకి దూకుతున్న జలపాతం భక్తులను అలరింపజేస్తుంది. ఆ జలపాతంలో పెద్ద చిన్న తేడా బేధం లేకుండా స్నానాలు చేస్తారు. గత సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షానికి అమ్మవారి దేవాలయానికి వెళ్లే రోడ్డు గండ్లు పడినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో భక్తులు ఈ దేవాలయం చేరటానికి తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. స్వయంభు అయిన శ్రీ మద్దులమ్మ తల్లి దేవాలయం దినదినం ప్రవర్ధ మానంగా విరాజిల్లుతుంది.

## శరవేగంగా జాతీయ రహదారి మరమ్మత్తు పనులు

**నందిగామ నవంబర్ 24 ప్రభాతవార్త:** నందిగామ మండలం ఐతవరం గ్రామ శివారులో ఆగస్టు నెలలో వచ్చిన భారీ వర్షాలకు మునేరు వరద నీరు పోటెత్తడంతో జాతీయ రహదారి కోతకు గురైన



విషయం విధితమే. ఈ సంఘటనపై రాష్ట్రప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య చొరవతో ఈ రోడ్డు మరమ్మత్తుపనులు త్వరత్వరగా నిర్మాణ పనులుచేపట్టడం జరిగినది. ఈ నేపథ్యంలో మరమ్మతులు పూర్తిస్థాయిలో పూర్తికావచ్చాయి. మరో వారం 10 రోజుల్లో రాకపోకలు సాగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులు వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలియజేశారు.

## వత్సవాయిలో 41 రోజులు పాటు అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

**వత్సవాయి నవంబర్ 24 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వత్సవాయి లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు శ్రీ అయ్యప్ప నిత్యఅన్నదానం సేవా సమితి వత్సవాయి వారి



ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాల ధారణ చేసిన అయ్యప్ప స్వాములకు మరియు ఎటువంటి దీక్ష చేపట్టిన మాల ధారణ చేసిన స్వాములకు 41 రోజులు పాటు నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు. జగ్గయ్యపేట వైరా ప్రధాన రహదారిలో ఉన్న ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఈ నెల నవంబర్ 6 నుండి డిసెంబర్ 18 వరకు 41రోజులు పాటు దాతల సహకారంతో ఈ నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం ఐదుగురు సభ్యులతో ప్రారంభమైన ఈ సమితిప్రస్తుతం పది మంది సభ్యులకు చేరుకొని వారి సేవలను కొనసాగిస్తున్నారు. ప్రతి రోజు ప్రస్తుతం 300మంది మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములు ఈ నిత్యఅన్నదాన కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ నెల 25 నుంచి మరికొంతమంది మాలధారణ గావించడంతో ఈ సభ్యులు మరో 300 మంది పెరుగుతున్నారు. ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాల పరిధిలోసమీప గ్రామాల్లో ఉన్న అయ్యప్ప స్వాములు ఈ నిత్యఅన్నదానంలో పాల్గొంటున్నారు. దూర ప్రాంతాల నుండి ఈ రహదారి గుండా ప్రయాణించే మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములు కూడా మార్గ మధ్యలో ఉన్న ఈ కళ్యాణ మండపంలో బస చేసి స్నానమాచరించి ఈ నిత్య అన్నదానంలో పాల్గొంటున్నారు. పేద ధనిక అను తేడా లేకుండా కులాలకు అతీతంగా గత మూడు సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగుతున్న ఈ నిత్యఅన్నదాన కార్యక్రమం మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. నిత్య అన్నదానం తో పాటు చివరిలో పెద్ద ఎత్తున పడిపూజ కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నారు. ఈ నిత్య అన్నదాన కార్యక్రమంలో మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములతో పాటు శివ స్వాములు, నరసింహ, తిరుపతమ్మ స్వాములు తదితరులు పాల్గొన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఇంతటి సౌకర్యాలు కల్పిస్తున్న వత్సవాయి అయ్యప్ప నిత్య అన్నదాన సేవా సమితి ని పలువురు అభినందిస్తున్నారు.

## అధ్వానంగా తయారైన గోపినేని పాలెం-మంగోలు పొలిమేర రహదారులు

**వత్సవాయి నవంబర్ 24 ప్రభాతవార్త:** వత్సవాయి మండలం గోపినేనిపాలెం మరియు మంగొల్లు గ్రామాల మధ్య పొలిమేర వద్ద రోడ్ల పరిస్థితి తీవ్రమైన ఇబ్బందిని కలిగిస్తోంది. అభివృద్ధి పనుల పేరుతో మట్టి వాహనాల



అధికంగా రాకపోకలు సాగించడం వల్ల రోడ్లకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ రోడ్లు పంట పొలాలకు వెళ్ళే ప్రధాన దారులుగా ఉన్నాయన్నది గుర్తించాల్సిన విషయం, వ్యవసాయ కూలీలు, రైతులు తమ పంటలను మార్కెట్లకు తీసుకెళ్లడానికి ఈ దారిని ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే రోడ్ల ధ్వంసంతో వారు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. గ్రామస్థుల అభిప్రాయం ప్రకారం రోడ్ల పునరుద్ధరణపై తక్షణ చర్యలు చేపట్టకపోతే ప్రజలకు మరింత ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. అభివృద్ధి పనులకు స్థానిక ప్రజల మద్దతు ఉన్నప్పటికీ మట్టి వాహనాల కారణంగా ఈ రీతిలో రోడ్లు నాశనం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇప్పటికైనా అధ్వాన్నంగా మారిన రాకపోకలకు అనువుగా ఉండే ఇబ్బందులను గురి చేస్తున్న ఈ రహదారులను త్వరితగతిన అభివృద్ధి చేయాలనిసిందిగా ఈ గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

## ధర్నాను జయప్రదం చేయండి

**వత్సవాయి నవంబర్ 24 ప్రభాతవార్త:** నవంబర్ 24 న ఆర్డీవో కేంద్రాల్లో జరిగే ధర్నా ప్రదర్శనలను జయప్రదం చేయాలని వత్సవాయి మండలం మంగొల్లు గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ వ్యవసాయ పంటలకు సరైన మద్దతు ధర లేనందున



మద్దతు ధరలు కల్పించాలని పలు నివేదికలు చెబుతున్న ఎమ్మెస్ స్వామినాథన్ కమిషన్ ప్రకారం పంటలకు మద్దతు ధర చట్టం తీసుకురావాలని ప్రకృతి వైపరీత్యాలు వైరస్ కారణంగా పంట నష్టపోతున్న పంటలకు పంటల వాతావరణ బీమాను అమలు చేయాలని రైతులకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం హామీ ఉండి ఇప్పించాలని వేలాదిమంది అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును పటిష్టపరిచే అమలు చేయాలని కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వీటి పరిష్కారం కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు కే.పాటేల్ పుల్లయ్య , అప్పారావు మున్నా, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెడు నడతను వీడనాడండి

**నందిగామ నవంబర్ 24 ప్రభాతవార్త:** నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో చెడు నడత కలిగి , వివిధ కేసులలో ఎదురీటారిపై ఇబ్బందులను గురిచేస్తూ ఉన్న వారందరికీ ఆదివారం పోలీసు వారు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో వారందరూ కూడా ఇకపై ఎటువంటి వివాదాలకు పోకుండా మంచిగా ఉంటామని ప్రమాణం చేసినారు. ఈ సందర్భంగా నందిగామ పోలీస్ వారు మాట్లాడుతూ నందిగామ టౌన్ మరియు మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేదని ఆటువంటి చర్యలు చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా నందిగామ టౌన్ సిఐ శ్రీ వైవి ఎల్ నాయుడు ఇతర సిబ్బంది కౌన్సిలింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విజయవాడ వార్త

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### -సర్కిల్-1 కార్యాలయంలో నిర్వహణ



**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 24,ప్రభాతవార్త:** ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను సర్కిల్-1 కార్యాలయంలో స్వయంగా మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారం లాగా సర్కిల్-1 కార్యాలయంతో పాటు సర్కిల్-2,3 మరియు కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులను తమ దగ్గర లోని కార్యాలయంలో ఫిర్యాదులను ధరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## జగ్గయ్యపేటలో ఘనంగా కార్తీక వనసమారాధనలు

**జగ్గయ్యపేట, నవంబర్ 24, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట ప్రాంతంలో ఆదివారం పలు కుల సంఘాల ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. పట్టణశివారులోని ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పక్కనగల అనఘా టౌన్షిప్‌లోని మామిడి తోటలో ఏర్పాటుచేసిన ఆర్యవైశ్య యువజన సంఘం: ఆధ్వర్యంలో జరిగిన వనసమారాధనలో స్థానిక ఎంఎల్‌ఏ, ఏపి పిఏసి సభ్యులు శ్రీరాం రాజగోపాల్-శ్రీదేవి దంపతులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రీసెర్చ్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ సుధాకర్ ద్వారా డాక్టరేట్ పొందిన వాగ్దేవి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ బుస్సా సురేష్-సరిత దంపతులను రాజగోపాల్‌తోపాటు సంఘ నేతలు ఘనంగా సన్మానించారు. అలాగే ఇటీవల అవార్డులు పొందిన ఉపాధ్యాయులు గార్లపాటి చంద్రశేఖర్, తూములూరి ప్రసాద్‌లను కూడా అభినందిస్తూ సన్మానించారు. కార్యక్రమాల్లో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



**నేత్రపర్వంగా పద్మశాలీ వనసమారాధన:** జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు శివారులోగల మామిడి తోటలో ఆదివారం పద్మశాలీ వనసమారాధన కార్యక్రమాలు ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగాయి. సంఘ అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళీ, సంఘ ప్రతినిధి బృందం భారతి జగన్, అల్లి రవిచంద్, చెరుపల్లి నాగరాజు, తదితర సభ్యుల ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని ఆచరించి వనదేవతను ఆరాధించారు. జెల్లా తిరుపతిరావు, మెటికల శ్రీనివాసులు, భారతి లక్ష్మీనారాయణ, గుడ్ల రామారావు, రచ్చా రామారావు, పెంటు శ్రీనివాసరావు, జి పాపారావు, ప్రవచన పాంచజన్య డాక్టర్ వడ్డేపల్లి శ్రీనివాసరావు, యరమాది రామచంద్రరావు తదితరులు కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. సంఘ రాష్ట్ర, జిల్లా నేతలు కూడా పాల్గొని సంఘ కార్యకలాపాలు, నిర్వర్తించాల్సిన కర్తవ్యాల గురించి సూచనలిచ్చారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకను అలరింపజేశారు.

## లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

**తిరువూరు, నవంబరు 24, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.18,74, 379/- చెక్కులను ఆదివారం తిరువూరు నియోజకవర్గ పరిధిలోని 26మంది లబ్దిదారులకు అందచేశారు.



## అదాని అక్రమాలకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం

### -పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి అనసూయ

**విజయవాడ, నవంబర్ 24, ప్రభాత'వార్త' :** అమెరికా న్యాయశాఖ బట్టబయలు చేసిన అదాని అవినీతిని, కుంభకోణాలపై వెంటనే సుప్రీంకోర్టు జడ్జి చేత సమగ్ర దర్యాప్తు జరిపించాలని, అదాని కంపెనీతో చేసుకున్న ఒప్పందాలన్నింటిని రద్దు



చేయాలని మోడీ ప్రభుత్వాన్ని పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి అనసూయ డిమాండ్ చేశారు. ప్రగతిశీల మహిళా సంఘం నగర జనరల్ కౌన్సెల్ సమావేశం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగాయి. ఈ కౌన్సెల్ కు ముఖ్య వక్తగా హాజరయిన అనసూయ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అదాని, అంబాని వంటి కార్పొరేట్ వ్యక్తుల పాదసేవలో మునిగి తేలుతుందని విమర్శించారు. 2023 జనవరిలో హిడెన్‌బర్గ్ అదాని అక్రమాలను బయటపెట్టినా, మోడీ ప్రభుత్వం వాటిపై చర్యలు తీసుకోలేదన్నారు. అమెరికాలోని న్యాయశాఖ సౌరవిద్యుత్ ఒప్పందాలకు సంబంధించి అదాని కంపెనీ గత జగన్ ప్రభుత్వానికి రు.1750కోట్లు, ఢిల్లీ అధికారులకు మరో రు.500 కోట్లు లంచాలిచ్చినట్లు చేసిందని, అదాని అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, అదానితో చేసుకున్న ఒప్పందాలన్నింటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పిఓడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి విజయ మాట్లాడుతూ సామ్రాజ్యవాద, ప్రపంచీకరణ యుగంలో స్త్రీని అంగడి సరుకుగా మార్చారన్నారు. మహిళలపై, విద్యార్థినులపై, చిన్నారులపై లైంగిక దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. మోడీ ఏలుబడిలో ప్రతిరోజు 88 మహిళలపై అత్యాచారాలు జరగడం సిగ్గుచేటన్నారు. సామ్రాజ్యవాద విషసంస్కృతి, డ్రగ్స్, గంజాయి యువతను నాశనం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలకు, ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ట్రూఅప్ చార్జిల పేరిట మోపిన రు.17వేల కోట్ల విద్యుత్ భారాలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. పిఓడబ్ల్యు నేత ఆసియా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగరనూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగరాధ్యక్షులుగా ఆసియా, ఉపాధ్యక్షులుగా షేక్ మస్తాబి, కార్యదర్శిగా షేక్ రమిజా, సహాయ కార్యదర్శిగా అనీల, కోశాధికారిగా షేక్ సాకీప లతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు గనిరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## భూపతిరాజు సూర్యనారాయణ చిత్రపటానికి ఘన నివాళి

**అమరావతి, నవంబర్ 24, ప్రభాత'వార్త' :** కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తండ్రి, స్వాతంత్ర్య సమరయోధులు భూపతిరాజు సూర్యనారాయణ రాజు మృతి చెందినందున కేంద్రమంత్రిని బీమవరంలోని ఆయన స్వగృహంలో రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మి నారాయణ తదితరులు ఆదివారం పరామర్శించారు. భూపతిరాజు సూర్యనారాయణ రాజుకు నివాళులర్పిం చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గుమ్మల జకరయ్య, భీమవరం డివిజన్ అధ్యక్షులు కెనడి, నర్సాపురం డివిజన్ అధ్యక్షులు కె సత్తిబాబు, అత్తిలి మండలం అధ్యక్షులు బాబులు, కొండబాబు తదితరులు కేంద్రమంత్రిని పరామర్శించిన వారిలో వున్నారు.



## హజరత్ అతావుల్లా బాబా సేవా మార్గమే తనకు స్ఫూర్తి : అతా నిజాబాబా వెల్లడి

**అమరావతి, నవంబర్ 24, ప్రభాత'వార్త' :** అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడుకు చెందిన హజరత్ బాబా అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా వారి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గుంటూరు జిల్లా జంపని ఎఎబిఎస్‌టిఎ దర్బార్ ఫౌండర్ బాబా వారి ప్రియ శిష్యుడు అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా వలి అల్లా వారి దివ్య ఆశీస్సులతో ఈ నెల 23 నుండి 25వరకు సుమారు 10వేలమంది పేదలకు ఉచిత గుండె కంటి పరీక్షల క్యాంప్ నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్లు కళ్లజోళ్లు గుండె సంబంధిత మందులు అన్న ప్రసాదం అందచేస్తున్నట్లు ఎఎబిఎస్‌టిఎ దర్బార్ నిర్వాహకులు అతా నిజాంబాబా ఆదివారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌లో ఢిల్లీకి చెందిన కార్డియాలజిస్ట్, డాక్టర్ డికె గుప్తా, గుంటూరు శ్రీ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్లు బివి నారాయణ రెడ్డి కంటి వైద్య పరీక్షలు ఆప్తమాలజిస్ట్ డాక్టర్ ఎస్ఎం లుక్మాన్ తదితర డాక్టర్లు పాల్గొని గుండె పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు.

## వైభవంగా లక్ష్మీ కుబేర వ్రతం

**నందిగామ నవంబర్ 24 ప్రభాతవార్త:** శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పల్లగిరి కొండపై అత్యంత వైభవంగా కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీ కుబేరవ్రతము ఆలయార్చకులు పవన్ కుమార్ శర్మ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. సుమారు 300 మంది జంటలు ఈ లక్ష్మీ కుబేర వ్రతంలో పాల్గొన్నారు విశిష్ట కార్తీక మాసంలో లక్ష్మీ కుబేర వ్రతం నిర్వహించటం ఎంతో శుభదాయకమని ఐశ్వర్యానికి అధిపతి కుబేరుడు ఈ వ్రతం ఆచరిస్తే సకల భోగభాగ్యాలు అష్టైశ్వర్యాలు కలుగుతాయని ఆలయ వేద పండితులు వెల్లడించారు. అనంతరం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.



## ఏలూరు కాలువలోపడి ఇద్దరు చిన్నారులు మృతి

**పెనమలూరు నవంబరు24 ప్రభాతవార్త :** ఏలూరు కాలువలోపడి ఇద్దరు చిన్నారులు మృత్యుకౌగిలిలోకి వెళ్ళడంతో ఆ గ్రామమంతా తీవ్రవిషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజిల్లా బాపులపాడు మండలం ఏ.సీతారామపురం గ్రామానికి చెందిన ఇరువురు బాలురు రెడ్డి.అజయ్(10),కోలా.యశ్వంత్‌కృష్ణ(10)ప్రాణస్నేహితులు.అజయ్‌తల్లి స్వప్న ఆదివారం ఏలూరుకాలువలో బట్టలు ఉతకడానికి వెళ్ళగా ఆమెతోపాటు వీరివురుకూడా వెళ్ళారు.ఆమె కాలువలోదిగి బట్టలు జాడిస్తుండగా ఒడ్డున ఆడుకుంటూ కాలుజారి కాలువలో పడి మృత్యువాత పడ్డారు.లోతు ఎక్కువగా ఉండడంతో పైకిలాగేలోపే వారు ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు అజయ్‌తల్లి స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏ.సీతారామపురం పోలీసులు కేసు నమోదుచేసారు.

## ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ సాధించిన జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్

**జగ్గయ్యపేట, నవంబర్ 24, ప్రభాతవార్త :** రాజమహేంద్రవరం (రాజమండ్రి)లో ఇటీవల జరిగిన ఏడవ ఆంధ్రప్రదేశ్ స్టేట్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ 22 మంది విజయదుంధుభి మోగిస్తూ మొత్తం 82 పతకాలతోపాటు వరుసగా నాల్గవసారి స్టేట్ ఛాంపియన్‌షిప్ సాధించటంపట్ల అభినందిస్తూ జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్-శ్రీదేవి దంపతులు ఆదివారం విజేతలను ఘనంగా సన్మానించారు. మాస్టర్స్ ఆక్వాటెక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈపోటీల్లో పాల్గొన్న 22 మందిలో 11 మంది మహిళా స్విమ్మర్లు విశేషంగా పతకాలు సాధించినట్లు డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు, మహిళా విభాగం కోచ్ పొట్టాబత్తిన లక్ష్మి, యువ కోచ్ పి సందీప్ తెలిపారు. స్వర్ణం 56, రజితం 16, కాంశ్యం 10 వంతున మొత్తం 82 పతకాలు సాధించటం జగ్గయ్యపేటకు గర్వకారణమని రాజగోపాల్ ప్రశంశించారు. విజేతలు గంజి మోహన్‌బాబు, కస్తాల ఏసుమణి, పొట్టాబత్తిన లక్ష్మి (కోచ్), యన్నాకుల రాంబాబు, యన్నాకుల ఉషారాణి, ఏనుగుల సీతరావమ్మ, యలగందుల భవాని, పరిణం రమాదేవి, కూరపాటి సరిత, తుమ్మడపు నాగమణి, కటికల జయపావని, అడ్డగొట్టు సౌజన్య, రాయపూడి నీహారిక, ఎస్‌కెబిఎస్ వర్మ, ఎన్ఎస్ వర్మ, కొండూరు యలమందరావు, కూచిపూడి శ్రీనివాసరావు, అడ్డగొట్టం రమేష్‌బాబు, యండ్రాతి రామారావు, గోపనబోయిన శ్రీనివాసరావు, పొట్టాబత్తిన పాండురంగారావు పతకాలు సాధించినట్లు జట్టు కోచ్ దంపతులు పాండురంగారావు-లక్ష్మి వివరించారు. కాగా కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శులు కలాలి నరేష్, తుమ్మడపు నారాయణ, ఉపాధ్యాయులు పర్స లక్ష్మణరావు, యలగందుల మార్కండేయులు పాల్గొన్నారు.



## కృష్ణవాటర్ సమస్యను మసిబూసి మారేడుకాయ చేసిన క్రింది అధికారులు

### - పర్యటనలో డిఎం అండ్ హెచ్‌వో డిపివో ఆగ్రహం

**ఎ కొండూరు, నవంబర్ 24, ప్రభాత'వార్త' :** రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఎ కొండూరు మండలంలో కిడ్నీ సమస్య త్రాగే నీటిలో ఫ్లోరైడ్ సిలికాన్ సమస్యకు వెంటనే పైప్‌లైన్ ద్వారా సరఫరాకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించిన కిడ్నీ సమస్యపై ఎన్‌టిఆర్ జిల్లా డిఎం అండ్ హెచ్‌వో సుహాసిని, జిల్లా పంచాయతీ ఆఫీసర్ (డిపివో) ఇతర అధికారులు మండలంలోని కృష్ణారావుపాలెం పంచాయతీ పరిధిలోని దీప్లానగర్, మాన్ తండా కిడ్నీ ప్రభావిత గిరిజన తండాలను సందర్శించి కింద స్థాయి అధికారులకు తాగునీటి సరఫరా పారిశుధ్య చర్యలపై తగు సూచనలు ఇచ్చి జాగ్రత్తలు పాటించాలని గిరిజన తండాల ప్రజలను చైతన్యవంతం చేశారు. ఈ సందర్భంగా దీప్లానగర్ మాన్‌తండా గిరిజనులు ప్రస్తుతం 3 రోజుల కొకసారి ట్యాంకర్ల ద్వారా సింటెక్ ట్యాంకులు సరఫరా చేస్తున్న కృష్ణ వాటర్‌ను ప్రతిరోజు సరఫరా చేయాలని 3 రోజుల కొకసారి సరఫరా చేసే నీరు సరిపోవడం లేదని దీప్లానగర్ తండాలో మరొక సింటెక్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరారు. ప్రస్తుతం ఉన్న సింటెక్ ట్యాంకులను ప్రతివారం క్లీన్ చేయాల్సి ఉండగా 15రోజులకొకసారి నెలకొకసారి క్లీనింగ్ చేస్తుండడం వల్ల నీటిలో చిన్న చిన్న పురుగులు వస్తున్నాయని, అలాగే సింటెక్ ట్యాంకులపై ఉన్న మూతలను కోతుల మూకలు పాడుచేయడం వల్ల మూతలు లేకపోవడంతో కృష్ణ వాటర్ శుద్ధిగా లేదని దీనివల్లఆర్వో ప్లాంట్ నుండి తాగునీరు కొనుగోలు చేసుకుని సేవిస్తున్నామని పలువురు కిడ్నీ గిరిజన బాధితులు ఆందోళన



చెందుతున్నారు. అలాగే కిడ్నీ రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్యం మందులు అందడం లేదని దీనివల్ల ప్రయివేట్ ఆసుపత్రుల్లో డబ్బులతో మందులు కొనుగోలు చేస్తున్నామని బాధితులు ఆవేదన చెందుతున్నారు. ఈ తండా గ్రామాల్లో పరిస్థితి తీవ్రతరంగా ఉండగా డిఎం అండ్ హెచ్‌వోకు, డిపివోకు కిందస్థాయి సిబ్బంది సచివాలయ సెక్రటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఆరోగ్యశాఖకు చెందిన ఎఎన్ఎంకు శనివారం అసలు సమస్యలు వివరించకుండా అంతా భేష్‌గా ఉందని తప్పుదారి పట్టించి సమస్యను మసిబూసి మారేడు కాయ చేశారని కిడ్నీ డయాలసిస్ బాధితులు కింద మండల స్థాయి గ్రామ స్థాయి సిబ్బంది చపలచిత్త వైఖరిని ఆక్షేపించారు. కృష్ణారావుపాలెం గ్రామంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి కిడ్నీ డాక్టర్‌ను నియమించాలని ఈ మండలంలోని దీప్లానగర్, మాన్‌సింగ్, మత్రియా తండా, చైతన్య నగర్, కుమ్మరికుంట్ల, రేపూడి తండా, గొల్లమందల తండా చీమలపాడు వెంకట తండా, పెద్ద తండా కేశా, గ్యామా తండా గ్రామాల కిడ్నీ బాధితులు గిరిజనులు క్షేత్రస్థాయిలో రాష్ట్ర డిసిఎం పవన్ కళ్యాణ్ పర్యటించి ఉద్దానం సమస్యలా మండలంలో ఈ సమస్యను పరిష్కరించాలని గిరిజనులు కోరారు.

## డా॥ బిఆర్ అంబేద్కర్ కళాశాల్లో జోన్-2 క్రీడా పోటీల్లో నిర్వాహణలో ప్రిన్సిపాల్ సిద్దయ్య సిబ్బంది పనితీరు బేష్

**ఎ కొండూరు, నవంబర్ 24, ప్రభాత'వార్త' :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పాఠశాల/కళాశాలలో ఈ నెల 14,15,16 తేదీల్లో ఉమ్మడి కృష్ణా ఈస్ట్ వెస్ట్ గోదావరి జిల్లాలకు చెందిన 600 మంది క్రీడా విద్యార్థులకు జోన్-2 జిల్లాల స్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ప్రారంభం రోజున తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు చీఫ్‌గెస్ట్‌గా పాల్గొని ఈ నెల 14న ప్రారంభించిన ఈ క్రీడలు ప్రశాంత వాతావరణంలో హోరాహోరీగా దిగ్విజయంగా నిర్వహించడం పట్ల స్థానిక ప్రజలు క్రీడ విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ రాజకీయ పార్టీల నేతలు ప్లేగ్రౌండ్స్ భోజనవసతి సౌకర్యాలు ఇంకా ఇతర సౌకర్యాల నిర్వాహణపట్ల స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ కె సిద్దయ్య తీరును ప్రశంసించారు. సువిశాలమైన ప్లేగ్రౌండ్స్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది క్రీడా విద్యార్థులకు ఎంతో ఉత్సాహాన్ని ఆశక్తిని పెంచిన ప్రిన్సిపాల్ సిద్దయ్య, పిడి రత్నకిషోర్‌ల శ్రమను పనితీరును ప్రజలు, క్రీడా విద్యార్థులు అభినందించారు. ఈ మూడు రోజుల జోన్-2 క్రీడా పోటీల్లో స్థానిక డా.బిఆర్ అంబేద్కర్ పాఠశాల / కళాశాల క్రీడా విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించి హ్యాండ్‌బాల్, ఖోఖో, రన్నింగ్ ఫుట్‌బాల్ తదితర క్రీడల్లో స్థాయికి ఎంపికై త్వరలో పశ్చిమ గోదావరి జిల్లా పెదవేగిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళాశాలలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు క్రీడా విద్యార్థులు విజేతలు సిద్దంగా ఉన్నారు. పెదవేగి కళాశాల ప్రిన్సిపాల్ ఎం వెంకటేశ్వరరావు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఆటస్థలాలు అన్ని వసతి సౌకర్యాలు భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తారని క్రీడా విద్యార్థులకు తెలిపారు.



# ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే యరపతినేని



గురజాల, నవంబరు 24 ప్రభాతవార్తః ఆర్యవైశ్యులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య వృద్ధాశ్రమంను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. శ్రీవాసవీ మాత అమ్మవారి చిత్రపటం వద్ద పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. నామినేటెడ్ పదవుల్లో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిందన్నారు. ఆర్యవైశ్యులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా రాణించాలన్నారు. ఎన్నో యేళ్లుగా ఎదురుచూస్తున్న ఆర్యవైశ్య వృద్ధాశ్రమంను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఏవైనా సమస్యలుంటే తనను నేరుగా సంప్రదించవచ్చన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి తానెప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నానని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలన్నారు. అనంతరం గాంధీబొమ్మ సెంటర్లోని మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. మహనీయుల త్యాగాలు ఎప్పటికీ మరువలేమన్నారు. దేశానికి వారు చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమన్నారు. మహనీయులు చూపిన మార్గంలో అందరూ పయనించాలన్నారు. వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆర్యవైశ్యులకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. అలాగే పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న పల్నాడు కాంబినేషన్ హాలులో నాయీ బ్రాహ్మణ మండల కమిటి ఎన్నికకు ఎమ్మెల్యే యరపతినేని హాజరయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనిఆసరావు, కౌన్సిలర్ బాలయ్య, చాగంటి శ్రీను, కొట్టే శ్రీను, మాజీ సర్పంచ్‌లు యేచూరి శ్రీనివాసరావు, గడిపూడి చెన్నయ్య, ఆర్యవైశ్య సంఘ నేతలు, వృద్ధాశ్రమ కమిటి సభ్యులు ఆకుల పిచ్చయ్య గుప్తా, దివ్వెల సాంబశివరావు, మన్యం ప్రసాద్, చింతా ప్రసాద్, పాదర్తి రాంబాబు, ఆత్మకూరు చిన్ని కొండలు, పుల్లారావు, మాడా రమేష్, పెరుమాళ్ల సాయి, మాజీ ఎంపీపీ పంతంగి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగేంద్రస్వామివారికి నైవేద్యాలు చెల్లింపు

**-భక్తుల రాకతో కిక్కిరిసిన దేవాలయం**

**-భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లు చేసిన కార్యనిర్వహణాధికారి**

**కట్టెంపూడి(పొన్నూరు), నవంబర్ 24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కట్టెంపూడి శ్రీ నాగేంద్రస్వామి దేవాలయం(పుట్ట) ఆదివారం భక్తుల రాకతో కిక్కిరిసిపోయింది. జీబీసి రోడ్డుకు ఆనుకొని ఉండడంతో ఈ రహదారిపై వివిధ ప్రాంతాలకు వెళ్ళే భక్తులు ఇక్కడ కొద్దిసేపు ఆగి స్వామివారిని దర్శించుకొని వెళ్ళారు.





భక్తులు పెద్ద ఎత్తున స్వామివారికి మొక్కులు చెల్లించారు. నాగేంద్రస్వామివారికి పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. కొంతమంది ఇక్కడే స్నానాలు ఆచరించి మడిబట్టలతో స్వామివారికి పొంగళ్ళను తయారు చేసి నైవేద్యంగా సమర్పించారు. దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు ఏర్పాట్లు చేశారు.

## కూచిపూడి, భరతనాట్యం పోటీలు విద్యార్థులకు వికాసాన్ని అందిస్తాయి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, నవంబర్24,ప్రభాతవార్త:** కూచిపూడి, భరతనాట్యం పోటీలు విద్యార్థులకు వికాసాన్ని అందిస్తాయని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి



పుల్లారావు అన్నారు. ఆదివారం నరసరావుపేట పట్టణంలో ఎన్ఈసి కాలేజీలో న్యూ మాంక్స్ కుంగ్ఫూ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 38వ సౌత్ ఇండియాన్ ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ చాంపియన్స్ అవార్డు డాక్టర్ విజయనిర్మల మెమోరియల్ సారధ్యంలో నిర్వహిస్తున్న కూచిపూడి పోటీలకు ప్రత్తిపాటి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరతనాట్యం, కూచిపూడి విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, మరియు వికాసాన్ని అందిస్తాయని, ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా తెలంగాణా, తమిళనాడు లో ఆర్ట్స్‌లో మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. 2014–19లలో కూచిపూడి, భరత నాట్యంపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ఆర్ట్స్ లో ప్రాధాన్యత కొరకు అనేక పోటీలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సాహించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ఎటువంటి అవకాశాలు కల్పించలేదని, మళ్లీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో భరతనాట్యం, కూచిపూడికి మంచి రోజులు వస్తాయని ఆశాభావాన్ని ప్రత్తిపాటి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తన వంతు కృషి చేస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్‌పి రాజశేఖమణి, ఎన్ఈసి కాలేజీ చైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అన్నాభిషేకం

**పొన్నూరు, నవంబర్ 24,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయం వేంచేసియున్న శ్రీ నాగేంద్రస్వామివారికి కార్తీక మాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో అన్నాభిషేకాన్ని నిర్వహించారు. కార్తీక మాసంలో స్వామివారికి అన్నాభిషేకాన్ని నిర్వహిస్తే సర్వసుఖాలు జరుగుతాయని ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్తీకమాసంలో చివరి ఆదివారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అర్చకస్వాములు తొలుత స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అన్నాభిషేకం నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాధ్ నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి కార్యనిర్వహణాధి కారి అమర్నాధ్ మాట్లాడుతూ దేవాలయంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు భక్తులు, దాతల సహకారాన్ని కోరుతున్నట్లు చెప్పారు. దాతలు నేరుగా కార్యాలయంలో స ంప్రదించి వివరాలాలను అందజేసి రశీదు పొందాలని కోరారు. ప్రభుత్వ సహకారంతోపాటు దాతల సహకారం ఉంటేనే దేవాలయాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయని చెప్పారు.



# ఎమ్మెల్యే నరేంద్రకు సముచితస్థానం కల్పించాలి

## -బ్రాహ్మణ మహాసభ తీర్మానం

**పొన్నూరు, నవంబర్ 24,ప్రభాతవార్త:** సుమారు నాలుగు దశాబ్దాలకు పైచిలుకు ధూళిపాళ్ళ కుటుంబం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తుందని,



అలాంటి కుటుంబానికి సముచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత పార్టీ అధినేతపై ఉందని బ్రాహ్మణ మహాసభ పూర్వాధ్యక్షుడు పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్ అన్నారు. స్థానిక గాయత్రీ మందిరంలో ఆదివారం జరిగిన బ్రాహ్మణ వన సమారాధన కార్యక్రమ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి హయాం నుంచి పొన్నూరు ప్రజలు ధూళిపాళ్ళ కుటుంబంపై ఎంతో అభిమానంగా ఉన్నారని, ప్రజలు ఏ విధంగా అభిమానంగా ఉన్నారో అంతకన్నా ఎక్కువ అభిమానం ప్రజలపై ధూళిపాళ్ళ కుటుంబం చూపించిందన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన నరేంద్రకుమార్‌కు ఈసారి మంత్రి వర్గంలో సముచిత స్థానం దక్కుతుందని తామంతా ఎంతో సంబరపడ్డామన్నారు. అయితే మంత్రి వర్గంలో కొన్ని సమీకరణల నేపథ్యంలో చోటు దక్కకపోవడంతో క్యాబినెట్ హోదాకు సంబంధించిన చీఫ్ విప్ పోస్టు అయినా దక్కుతుందేమోనని ఎంతో ఆశగా ఎదురు చూశామన్నారు. అయితే పార్టీ అధిష్ఠానం ఎమ్మెల్యే నరేంద్రకు ఎలాంటి సముచిత స్థానం కల్పించక పోవడంతో తామంతా ఎంతో మదనపడుతు న్నామన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌బాబులు ఆలోచన చేయాలని నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు. ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు సముచిత స్థానం కల్పించాలని కోరుతూ బ్రాహ్మణ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ తీర్మానపు కాపీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి పంపనున్నట్లు బ్రాహ్మణ మహాసభ నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు గణవరపు రామశాస్త్రి, ఎఆర్‌కెఎస్టీ సాయి, కొలను మంగనాథరావు, నాగలింగం హరిహరపంత్ శివాచార్య, దేశిరాజు బాల గంగాధర తిలక్, దేశిరాజు శ్రీనివాసరావు, తాండవకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రణవీరాంజనేయ బ్రాహ్మణ సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక

**యడ్లపాడు, నవంబర్ 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఆదివారం యడ్లపాడు మండల శ్రీ రణవీరాంజనేయ బ్రాహ్మణ సమాఖ్య 12వ వార్షిక కార్తీక మాస వనసమారాధన మరియు నూతన సమాఖ్య సభ్యులెన్నికలు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా వారు వివరిస్తూ సమాఖ్య గౌరవ



అధ్యక్షులు పి హనుమాచార్యులు, అధ్యక్ష,ఉపాధ్యక్షులు వైబివి శ్రీనివాసరావు, వి ప్రేమకుమార్, వర్కింగ్ ప్రెసిడెంటు వైవి రమేష్‌బాబు, జనరల్ సెక్రటరీ కెఎమ్‌వి హనుమాన్, కార్యదర్శులు కెవి హనుమంతరావు, వి సాయితేజ, పి శ్రీరామయ్య, కోశాధికారి పి రంగాచార్యులు, ముఖ్య సలహాదారులు వి అనంద్‌కుమార్ ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో భారీగా మండల బ్రాహ్మణ సభ్యులు మరియు చిలకలూరిపేట అదిత్య బ్రాహ్మణ సంఘ అధ్యక్ష,కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఏపి ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా దేగల ప్రమాణ స్వీకారం

**తాడేపల్లి, నవంబర్ 24,ప్రభాతవార్త :** ఆం ధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా దేగల ప్రభాకర్ బుధవారం 10గంటలకు గుంటూరు సిద్దార్ధ గార్డెన్స్‌లో ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా కాపు నాయకులు బాలిశెట్టి విజయ్ కూటమి నాయకులు ఈ కార్యక్రమానికి హాజరు కావాల ని మంగళగిరి నియోజక వర్గ



జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావును ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుమల శెట్టి కొండలరావు మంగళగిరి నియోజకవర్గ కూటమి నాయకులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేస్తామని వారికి తెలిపారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం


**యడ్లపాడు, నవంబర్ 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలో ఆదివారం స్థానిక పంచాయితీ కార్యాలయం వద్ద ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని టిడిపి మండల అధ్యక్షుడు కామినేని సాయిబాబు ప్రారంభించారు. కాటూరి మెడికల్ కళాశాల వైద్యులు సిబిరంలో పాల్గొని



రోగులను పరీక్షించారు. ఇందులో బీపి, షుగర్, గ్యాస్ట్రో, గుండెకు సంబంధించిన పరీక్షలు, ఇసిజి, శ్వాసకోస సంబంధిత పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరిగింది. కెఎమ్‌సీ వైద్యులు కె మాధవి, అంజనేయులు, బ్రాయన్, అమూల్య, క్యాంప్ నిర్వాహకులు జె నాగేంద్రబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ బుడే, పార్టీ నాయకులు శరత్, మస్తాన్ వలీ, షేక్ నాగూర్ వలీ, కిలారు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు నేషన్ బిల్డర్స్ అవార్డుల అందజేత

**మంగళగిరి, నవంబర్ 24,ప్రభాతవార్త :** మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లిటిల్ విలేజ్ హోటల్లో ఆదివారం రోటరీ ఇండియా లిటరసీ మిషన్‌లో భాగంగా నేషన్ బిల్డర్స్ అవార్డులను ఉత్తమ ఉపాధ్యాయులకు




అందజేయడం జరిగింది. మంగళగిరి, తాడేపల్లి మండలంలో గవర్నమెంట్ ఎయిడెడ్ హైస్కూల్స్ కి చెందిన 29మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపికచేయడం జరిగింది. ఈ ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా సర్వే చేసి విద్యార్థులు , హెడ్మాస్టర్ల సహకారంతో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులందరికీ అత్యంత ఘనంగా సనా ్మనం చేయడం జరిగింది. కార్యక్ర మానికి మంగళగిరి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గాజుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. హైదరాబాద్ నుంచి డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ ఎస్వీ రాంప్రసాద్ విశిష్టాతిధిగా, పిడిజి అన్నే రత్నప్రభాకర్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. అనిల్ చక్రవర్తి మండల ఎడ్యూకేషన్ ఆఫీసర్ ఎస్. బాబు, అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ వంశీకృష్ణ, రోటేరియన్ టివి నారాయణ, అతిధులుగా హాజరయ్యారు. క్లబ్ సెక్రటరీ అందే మురళీమోహన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాజెక్టు చైర మ్న్ రాజశేఖర్ ప్రగడ ఈ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. అనంతరం వివిధ స్కూల్ స్ కి చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను విశిష్ట అతిధులు, అతిధులు ఘనంగా సత్కరించారు. డాక్టర్ ఎస్.వి.రాం ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి ఎంతో విలువైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఒక సమాజ నిర్మాణానికి నిజాయతీపరులైన ఉపాధ్యాయులు తమ చక్కటి కృషితో విద్యార్థులు ఉన్నతంగా తీర్చిదిద్దడం వల్ల సమాజంలో విలువలు ఏర్పడతాయన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరూ ఓటు హక్కు పొందండి

## -రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్

**పొన్నూరు, నవంబర్ 24,ప్రభాతవార్త:** అర్హులందరూ ఓటు హక్కు పొందాలని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్ సూచించారు. మండల పరిధిలోని కసుకర్రు, వల్లభరావుపాలెం, చింతలపూడి తదితర గ్రామాలను పర్యటించి ఆయా పోలింగ్ కేంద్రాలలో బిఎల్వోలు ఏ మేరకు ఓటర్ల దరఖాస్తులు స్వీకరిస్తున్నారన్న విషయాలను పరిశీలించారు. కసుకర్రు గ్రామంలోపి పోలింగ్ స్టేషన్‌లో ఈ సందర్భంగా శ్రీనివాస్ ప్రజలతో మాట్లాడుతూ



18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలన్నారు. ఓటు హక్కు పొందడం ప్రతి పౌరుడి విధి అని చెప్పారు. ఎన్నికల కమిషన్ అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఇచ్చేందుకే ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తుందన్నారు. ప్రతి శని, ఆదివారాలలో పోలింగ్ స్టేషన్‌లో బిఎల్వోలు ఉండి దరఖాస్తులను స్వీకరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విఆర్వో శ్రీనివాసరావు తదితరులున్నారు.

# జొన్నాదుల వంశీకుల వన సమారాధన

**మంగళగిరి, నవంబర్ 24,ప్రభాతవార్త :** పెదవడ్లపూడి డిబిఎన్ గార్డెన్లో ఆదివారం మంగళగిరికి చెందిన జొన్నాదుల వంశీకుల వన సమారాధన మహోత్ సవం ఆనందోత్సాహల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తోటలో మహిలలు ఉసిరి పూజలు నిర్వహించారు. అనంతరం బాల బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా



జొన్నాదుల వంశీకుల్లో ప్రముఖులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జొన్నాదుల వంశీకుల ప్రముఖులు జొన్నాదుల చలపతిరావు, నాగేశ్వరరావు, వీర రాఘవులు, సాంబశివరావు, జొన్నాదుల బాలకృష్ణ, లక్ష్మీ పెరుమాళ్ళు, లెనిన్, జొన్నాదుల రత్నం, శ్రీనివాసరావు, రామాంజనేయులు పాల్గొన్నారు.

# డిసెంబరు 7న సుబ్రహ్మణ్య షష్ఠి

**పొన్నూరు, నవంబర్ 24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కట్టెంపూడి అడ్డరోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ నాగేంద్రస్వామి దేవాలయం(పుట్ట)లో వచ్చే నెల 7వ తేదీన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి షష్ఠి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు తెలిపారు. షష్ఠి సందర్భంగా ఉదయం 9గంటలకు స్వామివారి కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కళ్యాణోత్సవంలో పాల్గొనే భక్తులు ముందుకు రూ.3116/-చెల్లించి రశీదు పొందాలన్నారు. సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి సందర్భంగా జరిగే కళ్యాణోత్సవం ద్వారా సర్వసుఖాలు కలుగుతాయని, ఈతిబాధలు తీరుతాయని భక్తుల విశ్వాసమన్నారు. దేవాలయం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలన్నారు.

# పట్టణంలో 36వ వార్డులో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం

**చిలకలూరిపేట, నవంబర్24,ప్రభాతవార్త:** పట్టణంలోని పండరీపురం 36వ వార్డు 149వ బూత్ పరిధిలో టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా, వార్డు సీనియర్ నాయకులు రాయని శ్రీనివాస్, 149వ బూత్ కన్వీనర్ పోపూరి లక్ష్మీ, వార్డు సెక్రటరి పొదిలి కాసియా, ఊటుకూరు శ్రీను,



నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అమరా రమాదేవి తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాని పాలనకు నిదర్శనం మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు

**గుంటూరు విద్య, నవంబర్ 24,ప్రభాతవార్త :** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతాపార్టీ ప్రభంజనం సృష్టించిందని, ఇందుకు మేము గర్విసు ్తన్నామని బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.పాండురంగ విఠల్ పేర్కొన్నారు. దేశంలో కాంగ్రెస్‌పార్టీ ప్రజలను తాయిలాలను చూపించి సూపర్‌సిక్స్ పథకాలను కర్నాటక, తెలంగాణా రాష్ట్రాల్లో అమలు చేయలేని పథకాల ద్వారా మభ్యపెట్టాలని చూసు ్తందని ఆరోపించారు. జార్ ఖండ్ రాష్ట్రంలో సైతం భారతీయ జనతా పార్టీ కూటమి ఒక బలమైన శక్తిగా ఆవిర్భవించ బోతుందని తెలియజేస్తున్నామని వెల్లడించారు. దేశంలో ప్రధాని నరేంద్రమోడీ అనుసరిస్తున్న అవినీతి రహిత ప్రజారంజక పాలన చూసి ప్రజలు భారతీయ జనతా పార్టీని ఆదరిస్తున్నారని దీనికి ఉదాహరణ మహారాష్ట్ర ఫలితాలే తెలుపుతున్నాయన్నారు. ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించి ఓడించిన పార్టీల వారు ఓటమిని గౌరవంగా స్వీకరించాలే తప్ప ఓడినప్పుడు ఈవిఎంల ట్యాంపరింగ్ అని గెలిచినప్పుడు మా గొప్పతనం అని చెప్పుకోవడం ఫ్యాషన్‌గా మారిందని బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.పాండురంగ విఠల్ పేర్కొన్నారు.

# చిప్స్‌లో ఘనంగా ముగిసిన జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

**గుంటూరు విద్య, నవంబర్ 24,ప్రభాతవార్త :** నాగార్జున ఎడు ్యకేషన్ సొసైటీ వారి చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల సైన్సెస్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు, పరిసర ప్రాంతాల గ్రామాల్లో ఆరోగ్యం మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మొదటిరోజు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పరిసర గ్రామాలైన చోడవరం, దాసరిపాలెం, పొత్తూరు. నాయుడుపేటల్లో ఆరోగ్యం దాని ప్రాముఖ్యత గురించి కరపత్రాలను పంచుతూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. రెండోరోజు నుంచి విద్యార్థులకు క్రాస్ వర్డ్ ఫజిల్, వ్యాసరచన, ఫార్మా ఇన్నోవేషన్, ఫార్మా క్విజ్, పోటీలతోపాటు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అవడం ఎలా అనే విషయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చివరి రోజు ముగింపు వేడుకలకు ముఖ్యఅతిధులుగా డాక్టర్ కె.వెంకటరమణ ప్రెసిడెంట్, ఏసిటీఐ, ఏపి స్టేట్ బ్రాంచ్, డాక్టర్ పి.శ్రీనివాసబాబు, జనరల్ సెక్రటరీ ఐపిజిఏ ఏపి స్టేట్ బ్రాంచ్ మరియు డాక్టర్ ఎం.ప్రసాదరావు సెక్రటరీ ఐపిఎ ఏపి స్టేట్‌బ్రాంచ్ హాజరై ఫార్మసీ వారోత్సవాలు గురించి ప్రసంగించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికేట్లు అందజేయడం జరిగిందని ప్రిన్సిపాల్ చెప్పారు.

# కామ్రేడ్ బొంతా యేసు మృతి పార్టీకి తీరని లోటు : సిపిఐ నాయకులు

**చిలకలూరిపేట, నవంబర్24, ప్రభాతవార్త:** కామ్రేడ్ బొంతా యేసు మృతి పార్టీకి తీరని లోటు అని సిపిఐ సీనియర్ నాయకులు నాయుడు



శివకుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన కమ్యూనిస్ట్ నాయకుడు బొంతా యేసు మరణించారు. విషయం తెలుసుకున్న పార్టీ సీనియర్ నాయకులు వేలూరు గ్రామం వెళ్లి యేసు భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ యేసు తన రెండు కళ్లను ఐ బ్యాంక్‌కి దానం చేశారని తెలిపారు. తన రెండు కళ్లను దానం చేసి ఆదర్శనీయుడిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, మూసాబోయిన వెంకటేశ్వర్లు, బొంతా భగత్‌సింగ్, బొంతా చిట్టిబాబు, బొంతా రాజారావు, ఎపి ప్రజానాట్యమండలి నాయకులు బి భగత్‌సింగ్, బి చిట్టిబాబు, రాజారావు, అయ్యమ్మారావు, చైతన్య, శేషయ్య, భాగ్యారావు, నాగయ్య, వేలూరు గ్రామ సిపిఐ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

# 7,8తేదీల్లో ఆంధ్రరాష్ట్ర 3వ ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్

**గుంటూరు స్పోర్ట్స్, నవంబర్ 24,ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా క్యారమ్ సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర క్యారమ్ సంఘం పర్యవేక్షణలో, రెవెన్యూ భవన్ లో డిసెంబర్ 7,8తేదీల్లో ఆంధ్ర రాష్ట్ర మూడవ ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్ పురుషులు, స్త్రీలు, వెటరన్ పురుషులు, మహిళలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు రాష్ట్ర జట్టులో స్థానం కల్పించి జనవరి నెలలో జరిగే ఆలిండియా ఫెడరేషన్ కప్‌లో పాలొ ్గనే అవకాశం ఉంటుందని సంఘ ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ జలీల్ తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు డిసెంబర్ 1వ తేదీ సాయంత్రంలోపు, సెల్ నంబర్ 9951115678లో పేర్లు రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా కోరారు.

# ఎపి స్కిల్స్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**నాదెండ్ల, నవంబర్24,ప్రభాతవార్త:** డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ మరియు సీడాప్ ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29వ తేది మండలంలోని గణపవరం గ్రామంలో గల చుండి రంగనాయకులు కళాశాలలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్‌మేళాలో 4 ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని, మాష్టర్‌మైండ్స్, రుద్ర కార్పోరేట్ సర్వీస్ (చెక్‌పోస్ట్), సింధూజ, మైక్రో క్రెడిట్, కపిస్టన్ సర్వీసెస్ వంటి కంపెనీలు పాల్గొంటాయన్నారు. అభ్యర్థులకు జీతాలు షుమారు రూ 12వేలనుండి రూ 40 వేల వరకు వారివారి విద్యార్హతను బట్టి నిర్ణయిస్తారని తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్‌కు ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రి, బిటెక్, డిప్లొమా, ఫార్మసి మరియు పిజి విభాగముల వరకు చదువుకున్నటువంటి వారు 18–50 సంవత్సరంల వయస్సు కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు వారి యొక్క బయోడేటాతో హాజరుకావాలని తెలిపారు. పూర్తి వివరముల కొరకు జె సురేష్ 9100566582, వీరాంజనేయులు 9100566581, నెంబర్లను సంప్రదించవలెనని తెలిపారు. అంతేగాక ఔత్సాహిక యువతీ యువకులు నైపుణ్యం.ఎపి.జిఓవి.ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకోవలెనని వారు తెలిపారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోలేని వారు జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశంలో రిజిష్టర్ చేసుకోవచ్చునని వారు తెలిపారు. నిరుద్యోగ యువతీయువకులు ఆ జాబ్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# లివర్, జీర్ణకోశ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

**గుంటూరు కల్చరల్, నవంబర్ 24,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగిన ఆరోగ్యసభలో లివర్ జీర్ణకోశ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి డాక్టర్ సిద్దార్థరెడ్డి ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. సభకు సంస్థ సీనియర్ సభ్యులు కళ్యాణం చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. డాక్టర్ సిద్దార్థరెడ్డి మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారంలోని మసాలాలు, కారాలు, పచ్చళ్ళు, వేపుళ్ళు బాగా ఫ్రై చేసిన వివిధ రకాల శాఖాహార, మాంసాహార వంటకాల వలన గ్యాస్ట్రబుల్ సమస్యలు ప్రజల్లో చూస్తున్నామని కావున ప్రాసెస్డ్ ఫుడ్, ప్యాకెట్ ఫుడ్ ల వినియోగం బాగా తగ్గించాలన్నారు.

# ఆసక్తికరంగా కొనసాగుతున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు

కారంపూడి, నవంబరు 24 ప్రభాతవార్త: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 68వ రాష్ట్రస్థాయి బాలబాలికల ఖోఖో పోటీలు ఆదివారం కారంపూడిలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రెండోరోజు ఆసక్తికరంగా కొనసాగాయి. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. క్వార్టర్స్ ఫైనల్‌లో బాలుర విభాగంలో చిత్తూరు జట్టు గోదావరి జట్టుపై 10-6, గుంటూరు జట్టు కర్నూలు జట్టుపై 10-7, విశాఖ జట్టు విజయనగరం జట్టుపై 9-8, ప్రకాశం జట్టు కడప జట్టుపై 11-6 తేడాతో గెలుపొంది సెమీఫైనల్‌కు చేరుకున్నారు. బాలికల విభాగంలో చిత్తూరు జట్టు ప్రకాశం జట్టుపై 10-6, విజయనగరం జట్టు కడప జట్టుపై 8-4, శ్రీకాకుళం జట్టు నెల్లూరు జట్టుపై 9-3, విశాఖపట్నం జట్టు అనంతపురం జట్టుపై 9-8 తేడాతో గెలుపొంది సెమీఫైనల్‌కు చేరుకున్నారు. బాలుర సెమీఫైనల్లో చిత్తూరు-గుంటూరు, విశాఖ-ప్రకాశం బాలికల సెమీఫైనల్స్‌లో



చిత్తూరు-గుంటూరు, విశాఖ-ప్రకాశం బాలికల సెమీఫైనల్స్‌లో చిత్తూరు- విజయనగరం, శ్రీకాకుళం-విశాఖపట్నం జట్ల మధ్య పోటీలు జరగనున్నాయి. క్రీడలకు అబ్జర్వర్‌గా పట్టాభిరామ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి స్వర్ణరాజు, శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి



సురేష్, ఖోఖో రాష్ట్ర కార్యదర్శి సీతారామిరెడ్డి, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భద్రారెడ్డి, పుల్లయ్యలు పాల్గొనగా ఉపాధ్యాయులు మద్దినేని వెంకటకోటయ్య, పిన్నెల్లి వెంకటేశ్వర్లు, తెదేపా నేత బాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు కూటమి ప్రభుత్వంలో సముచితస్థానం

### -కార్తీక వన సమారాధనల్లో ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, నవంబరు 24 ప్రభాతవార్త: అన్ని సామాజిక వర్గాలకు కూటమి ప్రభుత్వం సముచితస్థానం కల్పిస్తోందని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కొండ మోడు సీతారాంపురంలోని సీతారామస్వామి దేవాలయంలో శ్రీకృష్ణదేవరాయ కాపు సేవా సమితి, దేవరంపాడు శ్రీనేతి వేంకటేశ్వం స్వామి ఆలయంలో దర్జీ, గౌడ, కాకతీయ కమ్మ సేవా సమితిల కార్తీక వన సమారాధనల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, విద్య ద్వారానే ఉన్నత స్థానాలు సాధ్యమని అన్నారు. అన్ని వర్గాల్లో పేదలు, ధనికులు ఉన్నారని, ఒకరికొకరు సాయం అందించుకుంటూ ఐక్యతతో మెలగాలన్నారు. కలిసికట్టుగా ఉంటేనే ఏదైనా సాధ్యపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగానే చూస్తూ తగిన గౌరవం అందిస్తుందన్నారు. వన సమారాధనల నిర్వహణతో సామాజిక వర్గాల ప్రజల్లో సఖ్యత, స్నేహ సంబంధాలు నెలకొంటాయన్నారు. అన్ని వర్గాల ప్రజలను సమాన దృష్టితో చూస్తూ గౌరవించాలన్నారు. వన సమారాధనల్లో పాల్గొనడం తనకెంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే యరపతినేని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా సామాజిక వర్గాల నేతలు పాల్గొన్నారు.

## త్రికోటేశ్వరస్వామికి ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు ప్రత్యేక పూజలు



నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామిని ఆదివారం దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి, ప్రముఖ సినీ టీవీ యాంకర్ శ్యామల దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు వారిని ఆహ్వానించారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలను వారికి అర్చకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, యాంకర్ శ్యామల మాట్లాడుతూ త్రికోటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పంటలు పుష్కలంగా పండి రైతు కుటుంబాలు సంతోషంగా ఉండాలన్నారు. దేశంలోనే ప్రముఖ శైవక్షేత్రంగా ఉన్న కోటప్పకొండను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎంతో మహిమ కలిగిన త్రికోటేశ్వరస్వామి దర్శనభాగ్యం కలగడం పవిత్రమైన కార్తీకమాసంలో వరంగా భావిస్తున్నట్లు వారు తెలియజేశారు. వారి వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## ఘనంగా కమ్మ కార్తీక వనసమారాధన

వినుకొండ, నవంబర్24,ప్రభాతవార్త: స్థానిక మార్కాపురం రోడ్డు నందు గల కాకతీయ కమ్మ హాస్టల్ నందు వన సమారాధన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే



జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, కాకతీయ సేవా సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఆటలు, పాటలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహ్లాదంగా పిల్లలు, పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆనందబాబు

అమృతలూరు, నవంబర్ 24, ప్రభాతవార్త: అమృతలూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మూడు కుటుంబాలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.2,15,540ల చెక్కులను మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆయా కుటుంబాల సభ్యులకు ఆదివారం అందజేశారు. ఇంటూరు గ్రామానికి చెందిన కోపూరి నిలాంబరం



కుటుంబ సభ్యులకు రూ.1,16,650లు, మోపర్రు గ్రామానికి చెందిన గోగినేని వెంకట సాంబశివరావు కుటుంబ సభ్యులకు రూ.37,205లు, పాంచాళవరం గ్రామానికి చెందిన బొడ్డు లక్ష్మి తిరుపతమ్మ కుటుంబ సభ్యులకు రూ.61,679ల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఆరోగ్య సమస్యతో బాధపడుతూ ప్రైవేటు హాస్పటల్‌లో చికిత్స చేయించుకొని వారి వైద్య ఖర్చుల బిల్లులను ఎమ్మెల్యే ఆనందబాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సిఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరై చెక్కులు రావడంతో కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాంచాళవరం గ్రామానికి చెందిన లక్ష్మి తిరుపతమ్మ చికిత్స పొందుతూ మృతి చెందడం బాధకరమని ఆవేదన వ్యక్తంచేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ పావులూరి హేమచంద్, నాయకులు వి.సుబ్బయ్య, కాట్రగడ్డ లక్ష్మీప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జాలాది సేవలు చిరస్మరణీయం

### -వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త మురళీకృష్ణ



పొన్నూరు, నవంబర్ 24,ప్రభాతవార్త: గ్రామ సర్పంచిగా జాలాది యానాదిరావు సేవలు చిరస్మరణీయమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో జరిగిన జాలాది యానాదిరావు సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. జాలాది యానాదిరావు సర్పంచిగా గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. గ్రామంలో ఏ కార్యక్రమం జరిగినా ముందుండేవారన్నారు. గ్రామ సచివాలయ సిబ్బందిని, రైతు భరోసా కేంద్రం సిబ్బందికి సర్పంచి హోదాలో సూచనలిస్తూ ప్రజలకు ఏమేరకు సహాయం చేయగలమో ఆ మేరకు చేయాలని ఆదేశించేవారన్నారు. ఇక పోతే సర్పంచి కాక ముందు వైకాపా పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో పార్టీ గెలుపుకు యానాదిరావు చేసిన సేవలు మరువలేనివన్నారు. యానాదిరావు మృతి పార్టీకి తీరనిలోటన్నారు. తొలుత యానాదిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లంకపోతు పిచ్చిరెడ్డి, కాలింత రమేష్, చింతలపూడి మురళీకృష్ణ, అక్కిరెడ్డి తదితరులున్నారు.

## శంకరమఠంలో కార్తీకమాస ప్రత్యేక పూజలు



పొన్నూరు, నవంబర్ 24,ప్రభాతవార్త: పట్టణంలోని బ్రాహ్మణ బజారులో వేంచేసియున్న శ్రీ శంకరమఠం ప్రాంగణంలో కొలువై వున్న శ్రీ గాయత్రీ అమ్మవారికి, ఆది శంకరాచార్యస్వామివారికి కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామునుంచే స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఉభయదాతలుగా పేర్లు నమోదు చేసుకున్న భక్తుల గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణ మహాసభ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సభకు సంబంధించిన పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గణవరపు రామశాస్త్రి, పూర్వాధ్యక్షుడు పివిఎస్ఎస్‌వి ప్రసాద్, ఎఆర్‌కెవిస్టీ సాయి, డి.బాలగంగాధరతిలక్, కొలను మంగనాథరావు, దేశిరాజు శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెడ్డి సామాజికవర్గ కార్తీక వనసమారాధన

### - హాజరైన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు, యాంకర్ శ్యామల

నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త : కోటప్పకొండ వద్ద రెడ్డి సామాజికవర్గ కార్తీక వన సమారాధన ఆదివారం ఘనంగా యోగి వేమారెడ్డి సత్రంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ప్రముఖ టీవీ, సినీ యాంకర్ శ్యామల, ప్రకాశం జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కులాన్ని గౌరవించుకుంటూ ఎదుటి కులాలను కాపాడుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. అన్ని వర్గాలకు మంచి చేసిన వైకాపా ప్రభుత్వానికి ఓటమి ఎదురు



కావడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం గత ఐదు నెలల్లో వైకాపా నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి కనీసం మహిళలు అని చూడకుండా దారుణంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు అనేది ఒకటి ఉంటుందని కూటమి నాయకులు మర్చిపోయారన్నారు. కష్టకాలంలో పేద ప్రజలకు అండగా నిలిచి ఐక్యంగా అన్యాయాలను ఎదుర్కోవాలన్నారు. అనంతరం కమిటీ సభ్యులు అతిథులను ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. 16 వేల మందికి పైగా అన్ని కులాల వారు అన్నదానంలో పాల్గొన్నట్లు కమిటీ సభ్యులు ప్రకటించారు.

## పిజి విద్యార్థి మృతి



నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణానికి చెందిన ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ విజయసాగర్ ఇంట్లో విషాదం నెలకొంది. ఆదివారం ఆయన కుమారుడు డాక్టర్ జవహర్ మృతిచెందినట్లు ఏలూరు నుండి వారికి సమాచారం వచ్చింది. మృతుడు డాక్టర్ జవహర్ ఏలూరు ఆశ్రమం మెడికల్ కళాశాలలో ఫైనల్‌ఇయర్ పి.జి.చదువుతున్నారు. ఉంటున్న హాస్టల్ రూమ్‌లోనే ఆయన మృతిచెందినట్లు కళాశాల వర్గాలు డాక్టర్ విజయసాగర్ కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. ఒక్కగాని ఒక్క కొడుకు మృతిచెందాడనే వార్తను కుటుంబసభ్యులు తట్టుకోలేకపోతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా డాక్టర్ విజయసాగర్ కుటుంబానికి పట్టణంలోని ప్రముఖ వైద్యులు సానుభూతిని తెలిపి డాక్టర్ జవహర్ మృతిపట్ల సంతాపాన్ని తెలియజేశారు.

## బిజేపి కేడర్‌లో ఆనందోత్సహాలు

గుంటూరు విద్య,నవంబర్ 24,ప్రభాతవార్త : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన ఘన విజయంపై బిజేపి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు హర్షం ప్రకటించారు. మహారాష్ట్ర



ఎన్నికల్లో బిజేపి మహాయుతి కూటమి 230సీట్లకు పైగా ఘన విజయం సాధించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో శంకర్‌విలాస్ సెంటర్‌లో పెద్దఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా బిజేపి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమానికి మహారాష్ట్రప్రజలు మద్దతుగా నిలిచారని, మహారాష్ట్ర ప్రజలు చూపిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు విశ్వాసంతో ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పు భారతదేశం అభివృద్ధి పథంలో ముందంజ వేస్తుందనే నమ్మకానికి సంకేతమని ప్రపంచదేశాల్లో భారతదేశాన్ని ముందువరుసలో నిలిపిన ప్రధాన నరేంద్ర మోడీ నాయకత్వానికి ఈ విజయమే నిదర్శనమన్నారు. కాంగ్రెస్‌పార్టీకి కాలం చెల్లింది దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బిహార్‌లలో మంచి విజయాలు నమోదు చేశాం దేశప్రజలు బిజేపి వెంట, ప్రధాని వెంట ఉన్నారు, ఆర్థిక రాజధాని మహారాష్ట్రలో బిజేపి విజయం సాధించడం గొప్ప పరిణామం మరాఠా ప్రజలు బిజేపి పక్షాన ఉన్నారనేదాని ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. కార్యక్రమలో ఈదర శ్రీనివాసరెడ్డి, యడ్లపాటి స్వరూపరాణి, శనక్కాయల ఉమాశంకర్, పాలపాటి రవికుమార్, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, నేరళ్ళ మాధవరావు, చరక కుమార్ గౌడ్, చెరుకూరి తిరుపతిరావు, వెలగలేటి గంగాధర్, నాగమల్లేశ్వరీ యాదవ్, కోలా రేణుకాదేవి, తోట శ్రీను, కంతేటి బ్రహ్మయ్య, నరేంద్ర షా, చంద్ర శేఖర్ గుప్తా, తాడువాయ్ రామకృష్ణ, ఆవుల రాము, కృష్ణచైతన్య, దేసు సత్యనారాయణ, కుమార్, సిద్దే సురేష్, సాంబమూర్తి, రాజు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## హాయిగా నవ్వుదాం.. నవ్విద్దాం...ఆనందంగా ఉందాం



గుంటూరు కల్చరల్,నవంబర్ 24,ప్రభాతవార్త : శారీరకంగా మానసికంగా ఎంతో ఆరోగ్యాన్నిచ్చి ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండేలా చేసే నవ్వుప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, మనసారా నవ్వుకుంటూ తమ చుట్టూ ఉన్నవారిని కూడా నవ్విస్తూ ఉండాలని అవగాహన హాస్యవల్లరి కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న లాఫింగ్ థెరపిస్ట్ డాక్టర్ ఇమ్రాన్ మాట్లాడుతూ అన్నారు. కార్యక్రమానికి హాస్యవల్లరి కోఆర్డినేటర్ వి.వి.రావ్ హాజరైనవారందరిచేత నవ్వుదాం..నవ్విద్దాం.ఆనందంగా ఉందాం అంటూ ప్రతిన చేయించారు. కార్యక్రమంలో రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మీ, రామకృష్ణారెడ్డి, ఎ.వి.రామారావు, డాక్టర్ రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

రొంపిచర్ల, నవంబర్ 24 ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారం నియోజకవర్గంలో పర్యటించారు. కోటప్పకొండ వద్ద ఆదివారం నిర్వహించిన వడియ రాజుల వన భోజన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అదే విధంగా మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో



నూతనంగా నిర్మించిన భ్రమరాంబ మల్లికార్జునస్వామి నూతన కల్యాణ మండపాన్ని ప్రారంభించారు. గ్రామంలోని వారు కుల, మతాలకు అతీతంగా కళ్యాణ మండపాన్ని నిర్మించుకోవడం సంతోషమన్నారు. గ్రామ అభివృద్ధికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. తొలుత కమిటీ సభ్యులు ఆయనను ఆహ్వానించి సత్కరించారు.

## తెదేపా తీర్థం పుచ్చుకున్న శేరెడ్డి గోపిరెడ్డి

విజయపురిసౌత్, నవంబరు 24 ప్రభాతవార్త: వైకాపా సీనియర్ నేత, మాజీ జడ్పీటీసీ సభ్యుడు శేరెడ్డి గోపిరెడ్డి వైకాపాకు గుడ్‌బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. మాచర్ల మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామ



పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. గోపిరెడ్డితోపాటు మరి కొంతమంది వైకాపా నాయకులు పార్టీలో చేరారు. మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తాళ్లపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఆంధ్ర-తెలంగాణ ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ముందుగా పసుపులేటి బ్రహ్మనాయుడు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసుపులేటి బ్రహ్మయ్య కుమారుడు పసుపులేటి రోహిత్‌నాయుడు, గుండాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కర్లపాలెం విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన



కర్లపాలెం,నవంబర్24,ప్రభాతవార్త: కర్లపాలెం శివాలయంలో విశ్వ బ్రాహ్మణం సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన నిర్వహించారు. కేదారేశ్వర స్వామి వ్రతము, పూజా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు. కర్లపాలెం మండల విశ్వ బ్రాహ్మణ సంఘం పెద్దలను కమిటీ అధ్యక్షుడు జిడుగు శ్రీనివాసరావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాడికొండ గాంధీ, జిడుగు శ్రీనివాసరావు, సన్నమూరి శ్రీనివాసరావు, జిడుగు వెంకటేశ్వరరావు, ముదినే నాగబాబు, జిడుగు బాల కోటేశ్వరరావు, వల్లభపురపు సాంబశివరావు, నూతలపాటి శ్రీనివాసరావు, నిజాంపట్నం శేఖర్, జిడుగు ఆచారి, జిడుగు భరణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాపు వనసమారాధనలో పేద కాపు విద్యార్థులకు విద్యాపురస్కారాలు

బాపట్ల, నవంబర్24, ప్రభాతవార్త: కాపు వనసమారాధనలో పేద కాపు విద్యార్థులకు విద్యా పురస్కారాలు అందించి ప్రోత్సహించడం



అభినందనీయమని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపిటిసి తాండ్ర సాంబశివరావు అన్నారు. ఆదివారం బాపట్ల నియోజకవర్గం సూర్యలంక సముద్రతీరాన కార్తీకమాసంను పురస్కరించుకొని కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో వన సమారాధాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త మాజీ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో ఉన్న పేద కాపు విద్యార్థులకు షుమారుగా 19లక్షల రూపాయల విద్యాపురస్కారాలు అందించి ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. కాపు పెద్దలు, సంఘీయులు భారీ ఎత్తున పాల్గొన్నారు. పురస్కారాలు అందుకున్న విద్యార్థిని విద్యార్థులు వివిధ హోదాలలో సభలో ఆశీసులైన పెద్దలను స్ఫూర్తిగా తీసుకుని సమాజానికి ఉపయోపడే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. బాపట్లలో కాపు జాతిని అభివృద్ధి పథంలో నడిపించటానికి తన శాయశక్తులా కృషి చేస్తున్న మాజీ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ మరియు బాపట్ల కాపు సేవా సంఘం కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించి ధన్యవాదాలు తెలిపారు. వనస మారాధన పేరుతో విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వితంతువులకు కుట్టు మిషన్‌లు కూడా అందించి చేయూత నివ్వడం హర్షిందగ్గ విషయంఅన్నారు. బాపట్లలో జరిగిన కాపు వనసమారాధనలో షుమారుగా ఐదువేల మందికి పైగా వన భోజనాలు ఏర్పాటు చేయటం బాపట్ల చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. అనంతరం నృత్యప్రదర్శన చేసిన చిన్నారులకు అన్నం సతీష్ ప్రభాకర్ చేతుల మీదుగ సన్మాన కార్యక్రమంను నిర్వహించి మెమోంటోలను అందించారు. కార్యక్రమంలో కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు, కాపు సంఘం పెద్దలు పి భాస్కరరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నరాల శెట్టి ప్రకాశరావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, కాపు పెద్దలు అంబటి మురళీ, కాకినాడ ఎక్సైజ్ కమీషనర్ చైతన్య మురళి, గుంటూరు, చీరాల మరియు బాపట్ల కు చెందిన వివిధ హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ వైద్యులు, గుండ్రెడ్డి సత్యనారాయణ, కొటికలపూడి సురేష్, పాలెం సుబ్బారావు, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సిబిజెడ్ చర్చి 9వ వార్షికోత్సవ ఆలయ ప్రతిష్ట ఆరాధన మరియు కోతకాలపు పండుగ

బాపట్ల, నవంబర్24, ప్రభాతవార్త: సిబిజెడ్ చర్చిలో 9వ వార్షికోత్సవ ఆలయ ప్రతిష్ట ఆరాధన కోతకాలపు పండుగ ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక సిబిజెడ్ చర్చి నందు సంఘ స్త్రీల సమాజం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సంఘ సెక్రటరీ జె క్రిస్టఫర్ సంఘ కాపరులు రెవరెండ్ ఎం పవిత్ర కుమార్ ప్రార్థన చేసి స్టాళ్లను ప్రారంభించారు. అనంతరం వాఖ్య సందేశకులు రెవరెండ్ ఆర్‌సి సజీవన్ పాస్టర్ సందేశములో ఆలయ ప్రాముఖ్యతను దేవుడి మందిరం గురించి వివరించారు. ఏసు ప్రభు ఈ స్థలము కొరకు తన ప్రాణాన్ని పెట్టియున్నారన్నారు. ఆయనకు విశ్వసించి రక్షించబడిన వారిని సంఘసహవసనలోకి చేర్చుకుంటారు. కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ మాణిక్యరావు, జి డేవిడ్ లివింగ్‌స్టన్, పాస్టర్ రెవరెండ్ రాహుల్ దేవ్, రెవరెండ్ కె జె వి శుభకర్ పాల్గొన్నారు.

## ఘనంగా అక్స్‌ఫర్డ్ స్మార్ట్‌కిడ్స్ ఫెస్టివల్ వేడుకలు

గుంటూరు విద్య, నవంబర్ 24, ప్రభాతవార్త : ఆక్స్‌ఫర్డ్ 26వ కిడ్స్ ఫెస్టివల్ వేడుకలు శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డిఈవో సి.వి.రేణుకాదేవి హాజరయ్యారు. గౌరవాతిథులుగా రమేష్ హస్పటల్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మమత రాయపాటి, బిగ్‌బాస్ షో సినీయాక్టర్ నాగులవల్లి మానస్‌లు కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడు తూ ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో పాఠశాలల యాజమాన్యాల పాత్ర ఘనంగా ఉంటుందన్నారు. ఉత్తమ పౌరులను గుంటూరు ఆక్స్‌ఫర్డ్



స్కూల్ మేనేజ్మెంట్ తయారు చేయడం ఎంతైన గర్వించదగ్గ విషయమని పేర్కొనానరు. బిగ్‌బాస్ ఫేమ్ మానస్‌మాట్లాడుతూ 26సంవత్సరాలు పూర్తిచేసుకున్న గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యాప్రగతి ఎనలేనిదన్నారు. విద్యారంగంలోని పోటీలను తట్టుకొని తల్లిదండ్రుల నమ్మకాలను విశ్వాసాలను నిలుపుకుంటూ 26సంవత్సరాలు పూర్తి చేసుకోవడం నిజంగా గర్వకారణం అని పేర్కొన్నారు. ఆక్స్‌ఫర్డ్ రానున్న కాలంలో 100సంవత్సరాల మైలురాయి దిశగా వెళ్ళాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధులను స్కూల్ డైరెక్టర్లు విజయ్ భాస్కర్‌రెడ్డి, జోసఫ్ రెడ్డిల చేతుల మీదుగా ఘనంగా సత్కరించి మెమోంటోలు బహుకరించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

తెర

# 28న 'గేమ్ ఛేంజర్' థర్డ్ సింగిల్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానా యకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఓ వైపు అభిమానులు, మరోవైపు సినీ ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. గేమ్ చేంజర్‌ను ఎస్వీసీ, ఆదిత్యరామ్ మూవీస్ సంస్థలు తమిళంలో విడుదల చేస్తుండగా హిందీలో ఏఏ ఫిలిమ్స్ అనిల్ తడాని రిలీజ్ చేస్తున్నారు. పక్కా ప్రమోషనల్ స్ట్రాటజీతో సినిమాపై అంచనాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌కు నెక్స్ట్ రేంజ్‌లో సినిమా ఉండేలా డైరెక్టర్ శంకర్ సినిమాకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఇప్పటికే గేమ్ చేంజర్ చిత్రం నుంచి వచ్చిన పాటలు సోషల్ మీడియాను షేక్ చేశాయి. 'జరగండి', 'రా మచ్చా'పాటలు యూట్యూబ్‌లో చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. ఇక మరోసారి శ్రోతల్ని, అభిమానుల్ని కట్టి పడేసేందుకు మూడో పాటను రిలీజ్ చేయబోతోన్నారు. న్యూజిలాండ్‌లో రామ్ చరణ్, కియారా అద్వానీలపై షూట్ చేసిన ఈ మెలోడీ గీతాన్ని నవంబర్ 28న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ మేరకు అప్డేట్ ఇస్తూ వదిలిన పోస్టర్లో రామ్ చరణ్, కియారా ఎంతో కూల్‌గా కనిపిస్తున్నారు. డిసెంబర్ 21న అమెరికాలో చరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి 'గేమ్ చేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్ అత్యంత భారీగా నిర్వహించబోతోన్నట్టుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. గేమ్ చేంజర్ టీజర్‌తో అంచనాలు పెంచిన చిత్రయూనిట్ ముందుందు మరిన్ని ప్రమోషనల్ కంటెంట్‌తో ఆడియెన్స్ ముందుకు రానుంది. రామ్ చరణ్ ఈ చిత్రంలో రెండు పవర్‌ఫుల్ పాత్రల్లో మెప్పించనున్నారు. కార్తీక్ సుబ్బరాజ్ కథను అందించారు. ఎస్.యు.వెంకటేశన్, వివేక్ రైటర్స్‌గా వర్క్ చేశారు. హర్షిత్ సహ నిర్మాత. ఎస్.తిరుణ్ణావుక్కరసు సినిమాటోగ్రఫీ, ఎస్.ఎస్.తమన్ సంగీతం అందిస్తుండగా సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాశారు. నరసింహా రావు.ఎన్, ఎస్.కె.జబీర్ లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఆర్ట్ డైరెక్టర్‌గా అవినాష్ కొల్ల, యాక్షన్ కొరియోగ్రాఫర్స్‌గా అన్బరివు, డాన్స్ డైరెక్టర్‌గా ప్రభుదేవా, గణేష్ ఆచార్య, ప్రేమ్ రక్షిత్, బాస్కో మార్టిస్, జానీ, శాండీ వర్క్ చేస్తున్నారు. రామ్ జోగయ్య శాస్త్రి, అనంత్ శ్రీరామ్, కాసర్ల శ్యామ్ పాటలను రాశారు. సరిగమ ద్వారా గేమ్ చేంజర్ ఆడియో రిలీజ్ అవుతోంది. నార్త్ అమెరికాలో గేమ్ చేంజర్ చిత్రాన్ని శ్లోకా ఎంటర్టైన్మెంట్స్ భారీ ఎత్తున రిలీజ్ చేయనుంది.

## మరింత వైభవంగా 'సినిమాటికా ఎక్స్‌పో' మూడో ఎడిషన్: పి.జి. విందా



2004 లో వచ్చిన అవార్డ్ విన్నింగ్ మూవీ గ్రహణంతో సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన పి.జి. విందా, తన అసాధారణ ప్రతిభతో అనతికాలంలోనే గొప్ప ఛాయాగ్రాహకుడిగా పేరు పొందారు. ది లోటస్ పాండ్ చిత్రంతో దర్శకుడిగానూ తనదైన ముద్ర వేశారు. రెండు దశాబ్దాలుగా సినీ రంగానికి సేవ చేస్తున్న పి.జి. విందా, ఎప్పటికప్పుడు నూతన సాంకేతికలను పరిచయం చేయడంలోనూ ముందుతుంటున్నారు. ఈ క్రమంలోనే సినిమా నైపుణ్యం, సాంకేతిక ఆవిష్కరణల గొప్ప వేడుక 'సినిమాటికా ఎక్స్‌పో'కు శ్రీకారం చుట్టారు. ఇటీవల హైదరాబాద్‌లోని నోవాటెల్‌లో వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సెక్రటరీ ఎస్. కృష్ణన్, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి, పరిశ్రమలు వాణిజ్యం ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఎందరో సినీ దిగ్గజాలు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. సరికొత్త సాంకేతికతను పరిచయం చేయడంతో పాటు, యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ.. హైదరాబాద్‌ను సినిమా, డిజిటల్ క్రియేటివిటీ కేంద్రంగా మలచడమే లక్ష్యంగా 'సినిమాటికా ఎక్స్‌పో' అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన పి.జి. విందా పలు ఆస్తికర విషయాలను పంచుకున్నారు. 2004 వచ్చిన గ్రహణం చిత్రంతో సినిమాటోగ్రాఫర్‌గా నా ప్రయాణం మొదలైంది. అప్పటి నుంచి మీడియా నాకు ఇస్తున్న సపోర్ట్‌ను మరువలేను. గ్రహణం సినిమాటోగ్రఫీకి నాకు ఎన్నో ప్రశంసలు దక్కాయి. నిజానికి ఆ సమయంలో డిజిటల్ అంతగా లేదు. ఇండియాలో తొలుత డిజిటల్ చిత్రీకరణ జరుపుకున్న సినిమాల్లో గ్రహణం ఒకటి. రాబోయే ఐదు, పదేళ్లలో డిజిటల్ దే హవా ఉంటుందని అప్పుడే చెప్పాను. నా అంచనానే నిజమైంది. నేను నిత్య విద్యార్థిని. కొత్త విషయం నేర్చుకోవడానికి ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటాను. ఏదైనా కొత్త టెక్నాలజీ వస్తే, దాని గురించి తెలుసుకోవడానికి దేశ విదేశాలు వెళ్తుంటాను. ముఖ్యంగా విదేశాల్లో కొత్త టెక్నాలజీని పరిచయం చేస్తూ ఎక్స్‌పోలు, ఎగ్జిబిషన్‌లు నిర్వహిస్తుంటారు. మన దేశంలో ప్రత్యేకంగా సినీ పరిశ్రమ కోసం ఆ స్థాయి ఎక్స్‌పోలు లేవు. అదే ఈ సినిమాటికా ఎక్స్‌పోకు బీజం పడేలా చేసింది. తెలుగు సినిమా పరిశ్రమ ఎంతో అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ ఎందరో గొప్ప దర్శకులు, ప్రతిభగల సాంకేతిక నిపుణులు ఉన్నారు. అలాగే హైదరాబాద్ సినీ రంగానికి అనువైన చోటు. షూటింగ్‌కి కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉన్నాయి, షూటింగ్ కోసం రావాలంటే అందరికీ అనువుగా ఉంటుంది. అయితే అన్నీ ఉన్నప్పటికీ కొన్ని కారణాల వల్ల సాంకేతికంగా వెనకబడిపోయాం. ముఖ్యంగా కొత్త కెమెరాలు, క్రేన్‌లు, ఇతర ఎక్విప్ మెంట్‌లు మనకు ఆలస్యంగా పరిచయమవుతున్నాయి. అందుకే ఈ సినిమాటికా ఎక్స్‌పో నిర్వహించాలని తలపెట్టాము. దీని వల్ల ప్రపంచ వ్యాప్తంగా త్వరలో మార్కెట్‌లోకి రాబోతున్న ఎక్విప్ మెంట్ గురించి ముందే తెలుస్తుంది. దాంతో సాంకేతికంగా ఇంకా మెరుగైన సినిమాలను అందించగలము. తెలంగాణ ప్రభుత్వ మద్దతుతో మేము నిర్వహించిన సినిమాటికా ఎక్స్‌పో మొదటి ఎడిషన్ కి గొప్ప స్పందన లభించింది. ఆ ఉత్సాహంతోనే రెండో ఎడిషన్‌ని మరింత అద్భుతంగా నిర్వహించాలని నిర్ణయించాము. దీనికి ఏకంగా విశేషస్పందన లభించి, ఏకంగా 38 వేల మంది హాజరు కావడం అనేది ఆసియాలోనే రికార్డు. తెలుగు సినీ ప్రముఖుల నుంచి ఎన్నో ప్రశంసలు లభించాయి. రామ్ గోపాల్ వర్మ గారు, సందీప్ రెడ్డి వంగా గారు సహా అందరి మద్దతు ఉంది. అలాగే ప్రభుత్వం, భాష, సాంస్కృతిక శాఖ మద్దతుతో ఈ సినిమాటికా ఎక్స్‌పోని మరో స్థాయికి తీసుకెళ్లాలి అనుకుంటున్నాము.

## 'విడుదల 2' పాట విడుదల



విజయ్ సేతుపతి పెర్ఫార్మన్స్ హైలెట్ గా రూపొందిన చిత్రం విడుదల2. ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్నారు ప్రముఖ నిర్మాత, శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు. కాగా ఈ చిత్రంలోని తొలి పాట ,"పావురమా పావురమా" అనే పాటను నిన్న విడుదల చేశారు.

ఈ సందర్భంగా నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ, సంగీత మాంత్రికుడు ఇళయరాజా స్వరపరిచిన ,"విడుదల 2" చిత్రంలోని తొలిపాటను నిన్న విడుదల చేయడం ఆనందంగా ఉంది. కాసర్ల శ్యామ్ కలం నుంచి వెలువడిన ఈ పాటను తెలుగు ప్రేక్షకులు ఇంత స్పీడుగా ఆదరిస్తున్నందుకు సంతోషంగా ఉంది. విజయ్ సేతుపతి, సూరి నటన హైలైట్ గా 'విడుదల2' ప్రేక్షకులను కనువిందు చేయబోతోంది. అలాగే ఏడు సార్లు నేషనల్ అవార్డు పొందిన ఏకైక దర్శకుడు వెట్రీ మారన్, ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించిన ఆర్ఎస్ ఇన్ఫోటైన్మెంట్ అధినేత ఎల్రెడ్ కుమార్‌తో కలిసి ఈ చిత్రాన్ని అత్యద్భుతంగా తెరకెక్కించారు. మంచి కమర్షియల్ వాల్యూస్ ఉన్న ఈ చిత్ర హక్కులను మేము దక్కించుకున్నందుకు సంతోష పడుతున్నాం. డిసెంబర్ 20న ఇండియన్ సెల్యూలాయిడ్‌పై ప్రేక్షకులంతా చూసి ఆశీర్వదించాలని కోరుకుంటున్నాం అన్నారు. విజయ్ సేతుపతి, మంజు వారియర్, సూరి, భవాని శ్రీ, గౌతమ్ వాసుదేవ్ మీనన్, సూర్య సేతుపతి, అనురాగ్ కశ్యప్,రాజీవ్ మీనన్, ఇలవరసు, బాలాజీ శక్తివేల్ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: ఇళయరాజా, డిఓపి: వేల్‌రాజ్, ఎడిటింగ్: ఆర్ : రామర్, పి ఆర్ ఓ: బి. వీరబాబు, దర్శకత్వం: వెట్రి మారన్, నిర్మాతలు: ఎల్ రెడ్ కుమార్, చింతపల్లి రామారావు (తెలుగు వెర్షన్ )

## 'బచ్చలమల్లి' నుంచి సాంగ్ లాంచ్



అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బచ్చల మల్లి పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించిన ఈ చిత్రం హై ఆక్టేన్ యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్‌గా వుండబోతోంది. 'బచ్చల మల్లి'ని డిసెంబర్ 20న విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ఇటీవల ప్రకటించారు. ఈ రోజు అన్ స్టాపబుల్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ఎస్ థమన్ మూవీ సెకండ్ సింగిల్ అదే నేను అసలు లేను సాంగ్‌ని లాంచ్ చేశారు.

అద్భుతమైన ట్రాక్స్‌ని అందించే స్టార్ కంపోజర్ విశాల్ చంద్రశేఖర్, బచ్చల మల్లిలో అల్లరినరేష్, అమృతఅయ్యర్ మధ్య బాండింగ్‌ని అందంగా ప్రజెంట్ చేసే మెలోడీని కంపోజ్ చేశారు. అల్లరి నరేష్, ఒకప్పుడు రగ్గడ్ గా ఉండే వ్యక్తి, అమృత అయ్యర్‌తో సోల్ ఫుల్ జర్నీతో తన క్యారెక్టర్‌లో వచ్చే మార్పును సాంగ్ చాలా బ్యూటీఫుల్ గా ప్రజెంట్ చేస్తోంది. కృష్ణకాంత్ లిరిక్స్ లీడ్ పెయిర్ ఎమోషనల్ జర్నీని పొయిటిక్ గా ప్రజెంట్ చేశాయి. ఎస్‌పి చరణ్ వోకల్స్ ట్రాక్‌కి యూనిక్ చార్మ్‌ని తీసుకొస్తే, రమ్య బెహరా ప్లజెంట్ వాయిస్ మెలోడీని బ్యూటీఫుల్‌గా కంప్లీట్ చేసింది. అల్లరి నరేష్, అమృత అయ్యర్ మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా వుంది. విజువల్స్ కంపోజిషన్‌ని మరింతగా ఎలివేట్ చేశాయి.

'బచ్చల మల్లి'లో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష కీలక పాత్రలు పోషిస్తున్నారు. మానాడు, రంగం, మట్టి కుస్తి వంటి చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎమ్ నాథన్ డీవోపీగా పని చేస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్,కథ, మాటలు సుబ్బు స్వయంగా అందించగా, విప్పర్తి మధు స్క్రీన్‌ప్లే, అడిషినల్ స్క్రీన్‌ప్లే విశ్వనేత్ర అందించారు.

దర్శకుడిగా ఎంతో మంచి పేరు సంపాదించుకున్న సముద్రఖని, ఇప్పుడు నటుడిగా కూడా అన్ని భాషల ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకుంటున్నారు. 'అల వైకుంఠపురములో', 'క్రాక్' నుంచి మొదలు పెడితే 'హనుమాన్' వరకు ప్రతి సినిమాలోనూ తాను ధరించిన పాత్రలకు నూటికి నూరు శాతం న్యాయం చేశారు. సముద్రఖని ఇప్పుడు 'మిస్టర్ మాణిక్యం' ద్వారా ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. సముద్రఖని ప్రధాన పాత్రలో నంద పెరియసామి దర్శకత్వంలో జీపీ రేఖా రవి కుమార్, చింతా గోపాలకృష్ణా రెడ్డి, రాజా సెంథిల్ ఈ 'మిస్టర్ మాణిక్యం' చిత్రాన్ని




## 'మిస్టర్ మాణిక్యం' ఫస్ట్ లుక్ విడుదల

నిర్మించారు. 'సీతారామం' ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం సమకూర్చారు. డిసెంబర్ 28న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ఏషియన్ సునీల్ నారంగ్ చేతుల మీదుగా సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్ డేట్ పోస్టర్ ఆదివారం నాడు జరిగిన ఒక కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సునీల్ నారంగ్ యూనిట్‌కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, నిర్మాతల్లో ఒకరైన రవి నాకు ఎంతోకాలం నుంచి మంచి స్నేహితుడు. అతను నిర్మించిన మొదటి సినిమా 'మిస్టర్ మాణిక్యం' ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాతలలో ఒకరైన రవి మాట్లాడుతూ, ఈ సినిమా కథ వినగానే సముద్రఖని ఎంతో ఎగ్జయిట్ అయి నటించడానికి అంగీకరించారు. మిస్టర్ మాణిక్యం సినిమాకి పనిచేసిన సముద్రఖని, నాజర్, భారతీరాజా... ఇలా ప్రతి ఒక్కరూ ఒక మంచి సినిమాకు పనిచేశామన్న సంతృప్తిని వ్యక్తం చేస్తురు. నిర్మాతగా ఇది నాకు మొదటి సినిమా. కథ బాగా నచ్చి సినిమా తీయాలన్న నా ఆసక్తికి చింతా గోపాలకృష్ణారెడ్డి, రాజా సెంథిల్ నుంచి ప్రోత్సాహం లభించడంతో మేం ముగ్గురం కలసి ఈ సినిమా నిర్మించాం అన్నారు.




## లాంఛనంగా ప్రారంభమైన 'వశిష్ఠ'



సుమన్ తేజ్, అనుశ్రీ హీరో హీరోయిన్లు గా నటిస్తున్న సినిమా 'వశిష్ఠ'. ఈ చిత్రాన్ని బేబి నేహా సమర్పణలో లిటిల్ బేబీస్ క్రియేషన్స్ బ్యానర్‌పై నోరి నాగప్రసాద్ నిర్మిస్తున్నారు. మైథలాజికల్ సోషల్ డ్రామా కథతో దర్శకుడు హరీశ్ చావా రూపొందిస్తున్నారు. 'వశిష్ఠ' మూవీ ఈ రోజు పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. తెలుగు టెలివిజన్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగబాల సురేష్‌కుమార్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్‌నివ్వగా, నిర్మాత లయన్ సాయివెంకట్ స్క్రిప్ట్ అందజేశారు. నటుడు గగన్ విహారి కెమెరా స్విచ్ఛాన్ చేశారు. యాడ్ ఫిలింమేకర్ యమున కిషోర్ ఫస్ట్ షార్ట్ డైరెక్షన్ చేశారు. ఈ సందర్భంగా డీవోపీ కార్తీక్ గరిమెల్ల మాట్లాడుతూ వశిష్ఠ సినిమాకు వర్క్ చేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. ఈ అవకాశం కల్పించిన దర్శకుడు హరీశ్, ప్రొడ్యూసర్ నాగప్రసాద్ గారికి థ్యాంక్స్. ఈ చిత్రంలో విజువల్స్‌కు మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. వశిష్ఠ సినిమా సినిమాటోగ్రాఫర్‌గా నాకు మంచి గుర్తింపు తీసుకొస్తుందని ఆశిస్తున్నాను అన్నారు. నిర్మాత లయన్ సాయివెంకట్ మాట్లాడుతూ వశిష్ఠ పోస్టర్ చూస్తుంటే హనుమాన్ సినిమా గుర్తుకు వస్తోంది. హనుమాన్ మూవీలాగే ఈ సినిమా కూడా బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నా. టాలెంటెడ్ టీమ్ ఈ సినిమాకు పనిచేస్తున్నారు. వారందరిలో కాన్ఫిడెన్స్, సంతోషం కనిపిస్తోంది. వశిష్ఠ మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అన్నారు. నిర్మాత నోరి నాగప్రసాద్ మాట్లాడుతూ మా వశిష్ఠ చిత్రం ఈరోజు లాంఛనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభం కావడం సంతోషంగా ఉంది. సాయివెంకట్ గారు, నాగబాల సురేష్ గారు అతిథులుగా వచ్చి బ్లెస్ చేశారు. పక్కా స్క్రిప్ట్ వర్క్ తో వశిష్ఠ చిత్రాన్ని నిర్మిస్తున్నాం. ప్రేక్షకులకు ఒక మంచి అనుభూతిని అందించే సినిమా అవుతుంది. స్క్రిప్ట్ వినగానే మా హీరో సుమన్ తేజ్‌గారు చాలా హ్యాపీగా ఫీలయ్యారు. టీమ్ అంతా ఉత్సాహంగా వర్క్ చేస్తున్నాం. ఒక సక్సెస్ ఫుల్ మూవీతో మీ ముందుకు వస్తాం. మీడియా మిత్రుల సపోర్ట్ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా అన్నారు. నాగబాల సురేష్‌కుమార్ మాట్లాడుతూ వశిష్ఠ సినిమా టీమ్ ఐకమత్యంగా పనిచేస్తున్నారు. సినిమా కంప్లీట్ అయి ప్రేక్షకుల ఆదరణ పొందేవరకు మీరంతా ఇలాగే టీమ్ వర్క్ చేయాలని కోరుకుంటున్నా. ఈరోజు థియేటర్స్, ఓటీటీ, యూట్యూబ్‌లో కాంపిటేషన్ బాగా పెరిగిపోయింది. మంచి మార్కెటింగ్ స్ట్రాటజీతో మీ సినిమాను ప్రేక్షకులకు రీచ్ చేయండి. తప్పకుండా సక్సెస్ అందుకుంటారు అన్నారు.

డైరెక్టర్ హరీశ్ చావా మాట్లాడుతూ విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే సోషల్ డ్రామా ఇది. ఔట్ అండ్ ఔట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ. కథ వినగానే సింగిల్ సిట్టింగ్‌లో మా హీరో సుమన్ తేజ్ గారు ఒకే చేశారు. మంచి టీమ్ నాకు సపోర్ట్ గా దొరికింది. టీమ్‌లో ఏ టెక్నీషియన్ కూడా ఇబ్బంది పెట్టకుండా కోపరేట్ చేస్తున్నారు. ఒక మంచి మూవీతో మీ ముందుకు వస్తాం. మీ అందరి సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నా అన్నారు.

హీరో సుమన్ తేజ్ మాట్లాడుతూ నేను ఇప్పటికే మూడు చిత్రాల్లో నటించాను. రంగస్థలం లాంటి బ్యాక్ డ్రాప్ మూవీలో నటించాలనే కోరిక ఉండేది. వశిష్ఠ మూవీ కథ విన్నప్పుడు నేను కోరుకున్న స్క్రిప్ట్ అనే ఫీల్ కలిగింది. డైరెక్టర్ హరీశ్ ప్రతిభ ఈ సినిమాతో అందరికీ తెలుస్తుంది. టైమ్ తీసుకోకుండా వెంటనే ఒకే చెప్పాను. అలాగే ఫ్రెండ్లీ అండ్ టాలెంటెడ్ టీమ్ దొరికారు. మేమంతా ఒక మంచి మూవీతో మీ ముందుకు రాబోతున్నాం. మీ అందరి సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నాం. తప్పకుండా వశిష్ఠ మూవీ సక్సెస్ మీట్‌లో కలుద్దాం అన్నారు.

## 'జీబ్రా' సక్సెస్ మీట్

టాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ నటించిన న్యూ ఏజ్ ఎంటర్ టైనర్ 'జీబ్రా' బొమ్మ సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిషినాటో హీరో యిన్స్‌గా నటించారు. నవంబర్ 22న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం



బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని అన్ని చోట్ల సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు.'జీబ్రా' బొమ్మ సూపర్ హిట్ సక్సెస్ మీట్‌లో హీరో సత్యదేవ్ మాట్లాడుతూ.. ముందుగా డైరెక్టర్ ఈశ్వర్ కార్తీక్‌కి థాంక్యూ. ఈ సినిమాతో నన్ను రాటుతేలేలా చేశాడు. మనిషిగా ఈ సినిమాతో చాలా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యాను. సినిమా రిలీజ్ అయిన తర్వాత ఇప్పటికీ దాదాపు 25 షోలకి వెళ్లాను. ప్రతి చోట హౌస్ ఫుల్స్ అవుతున్నాయి. ఆడియన్స్ నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది. మా సినిమాకి 80% పాజిటివ్ ఉంది. 20% మిక్స్డ్ రివ్యూస్ వచ్చాయి. ఈ 20కి కూడా మరొకసారి చూడమని కోరుతున్నాను. ఈశ్వర్ కార్తీక్ ఐదేళ్లు కష్టపడి తెలుగు నేర్చుకుని తెలుగులో సినిమా చేయాలని ఈ సినిమా చేశారు. తమిళ్, కన్నడలో కూడా సినిమా అద్భుతంగా ఆడుతుంది. మా నిర్మాతలు బాల, దినేష్,ఎస్ ఎన్ రెడ్డి గారికి థాంక్ యూ. ఈ సినిమా సూపర్ హిట్ చేసి మమ్మల్ని గెలిపించిన ఆడియన్స్‌కి థాంక్ యూ'అన్నారు. డైరెక్టర్ ఈశ్వర్ కార్తీక్ మాట్లాడుతూ.. థియేటర్స్‌లో ఆడియన్స్ రియాక్షన్స్ చూసాం. అందరూ సినిమాకి చాలా గొప్పగా కనెక్ట్ అవుతున్నారు. ఇంత సినిమాకి ఇంత మంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా ఉంది. రవి బస్రూర్ ఎక్స్ట్రార్డినరీ మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాలో పనిచేస్తున్న ప్రతి టెక్నికల్ టీం అందరికీ థాంక్యూ. నేను తెలుగు నేర్చుకుని కథని ఎంత హానెస్ట్‌గా చెప్పాలో అంత హానెస్ట్‌గా ఈ సినిమాను తీయడం జరిగింది. థియేటర్స్‌లో జనాలు ప్రతి సీన్‌ని ఎంజాయ్ చేస్తున్నారు. ఇలాంటి న్యూ ఏజ్ కంటెంట్‌ని సినిమాని నిర్మించిన నిర్మాతలకు థాంక్యూ సో మచ్. ఆడియన్స్ అందరూ థియేటర్స్‌కి వచ్చి సినిమా చూడాలని కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాత దినేష్ సుందరం మాట్లాడుతూ.. బాస్ చిరంజీవి బొమ్మ సూపర్ హిట్ అని రాశారు. ఆయన చెప్పినట్లే ఈ సినిమా బొమ్మ సూపర్ హిట్ అయింది. కథకి న్యాయం చేసే హీరో సత్యదేవ్. చాలా అద్భుతంగా నటించారు. డైరెక్టర్ ఈశ్వర్ కార్తీక్ ఈ సినిమా కోసం దాదాపు ఐదేళ్లు కష్టపడ్డారు. చిన్న చిన్న డీటెయిల్స్ కూడా చాలా అద్భుతంగా కథలో భాగం చేసి ఒక న్యూ ఏజ్ ఫిల్మ్ ని ప్రేక్షకుల ముందు తీసుకొచ్చారు. ఈ సినిమాకి ప్రేక్షకులు చాలా గొప్ప రెస్పాన్స్ ఇచ్చారు. సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ కాంబినేషన్ కంటిన్యూ చేయాలని కోరుకుంటున్నాం అన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యసాధనలో యువత కీలకం

## మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 24:** వికసిత్‌భారత్ లక్ష్య సాధనలో యువతపాత్ర ఎంతో కీలకమని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మన్‌కీబాత్ 116వ ఎపిసోడ్‌పరంగా ఆయన ఆదివారం దేశ ప్రజలకు పలు సందేశాలిచ్చారు. ఆదివారం ఎన్సీసీడే అని ఎన్‌సిసి అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని అన్నారు. ఈపేరు వింటేనే స్కూలు, కళాశాలల రోజులు గుర్తొస్తాయన్నారు. తాను ఎన్సీసీ విద్యార్థినేనని నాడు తాను పొందిన అనుభవం అమూల్యమైనదని మోడీ అన్నారు. ఎన్‌సిసి అనేది యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తుందన్నారు. విపత్తుల సమయంలో సాయం చేయడానికి ఎన్‌సిసి అభ్యర్థులు ఎల్లప్పుడూ ముందుంటారని ప్రతి విద్యార్థి ఎన్‌సిసిలో చేరాలని ప్రధాని విజ్ఞప్తి చేసారు. అభివృద్ధి చెందిన బారత దేశాన్ని నిర్మించడంలో యువత పాత్ర ఎంతోకీలకమని యువత ఒకే తాటిపైకి వచ్చి దేశభవిష్యత్తుగురించి ఆలోచిస్తే సత్వర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో స్వామి వివేకానంద స్మరించుకున్న ప్రధానిమోడీ వచ్చే ఏడాది స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాలు చాలా ప్రత్యేకంగా నిర్వహిస్తామన్నారు. జనవరి 11,12 తేదీల్లో ఢిల్లీలోని భారత్‌మండపమ్‌లో యంగ్ ఐడాయాస్ మహాకుంభ్ జరుగుతుందని, ఈకార్యక్రమంలో రెండువేలమంది యువత పాల్గొంటారన్నారు. ఎలాంటి రాజకీయ నేపథ్యంలేని యువతను



రాజకీయాల్లోకి రావాలని ఎర్రకోట బురుజునుంచి తాను ఇప్పటికే పిలుపునిచ్చానని, ప్రధాని గురుచేసారు.

గయానాలో తన పర్యటన ప్రస్తావించిన మోడీ భారత్‌కు వేల కిలోమీటర్ల దూరం లో ఉన్న గయానాలో ఒక మినీభారత్ ఉందని, కూలి పనులకోసం 180 ఏళ్లక్రితం ఎంతోమంది భారతీయులను అక్కడికి తీసుకెళ్లారని, అయితే నేడు విద్య,రాజకీయాలు, సంస్కృతి, వ్యాపారం ఇలా ఎన్నో రంగాల్లో భారత మూలాలున్న వ్యక్తులు తమదైన ముద్రవేస్తున్నారన్నారు. ఆయా రంగాల్లో నాయకత్వం వహిస్తున్నారని గయానా అధ్యక్షుడు మహ్మద్ ఇర్ఫాన్ ఆలీకూడా భారత్ సంతతి వ్యక్తేనని దేశ వారసత్వం పట్ల గర్వపడేలా కృషి చేస్తున్నారన్నారు. స్లోవేకియాలో కూడా భారత సంస్కృతి పరిరక్షణకు ప్రయత్నాలు ఎన్నో ఉన్నాయని మన ఉపనిషత్తులు తొలిసారిగా వారి భాషలోకి అనువాదం జరిగాయని, ఈప్రయత్నాలు ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సంస్కృతి ప్రభావాన్ని ప్రతిబింబిస్తున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. విదేశాల్లో కూడా కోట్లాదిమంది హృదయాల్లో మన దేశ సంస్కృతి సాంప్రదాయాలపట్ల ఉన్న అభిమానం మనందరికీ గర్వకారణం అని అన్నారు.

## పట్టణీకరణతో కనుమరుగవుతున్న పిచ్చుకలు

### ప్రధాని ఆందోళన



**న్యూఢిల్లీ, నవంబరు 24:** పట్టణీకరణ పెరుగుతుండటంతో పిచ్చుకలు కనుమరుగయి పోతున్నాయని ఇపుడు నగరాల్లో ఎక్కడా పిచ్చుకలు కనిపించడంలేదని ప్రధాని నరేంద్రమోడీ ఆందోళన వ్యక్తంచేసారు. మన్‌కీబాత్116వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లా డుతూ పిచ్చుకలు జీవవైవిధ్య నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తాయని, కాబట్టి పిచ్చుకల జనాభాను తిరిగిపెంచాల్సిన అవసపరం ఎంతో ఉందన్నారు. ఈ తరం పిల్లల్లో చాలా మందికి పిచ్చుకలను ప్రత్యక్షంగా చూసిన అనుభవం కూడా లేదని, కేవలం ఫోటోల్లో విడియోల్లో వాటిని చూపించే పరిస్థితి వచ్చిందని ప్రధాని అన్నారు. అలాంటి పిల్లలు పిచ్చు కలను ప్రత్యక్షంగాచూసే రోజు మళ్లీరావాలని ఆకాంక్ష వెలిబుచ్చారు. కలిసికట్టుగా ప్రయత్నాలు చేస్తే అది సాధ్యంకానిది కాదన్నారు. తమిళనాడు రాజధాని చెన్నైలోని కుడుగల్‌ట్రస్ట్ పిచ్చుకల జనాభా పెంపుకోసం చేస్తున్న కృషిని ప్రధానిమోడీ ప్రస్తావించారు. కుడుగల్‌ట్రస్‌న పిచ్చుకల జనాభా పెంచే ప్రయత్నంలో స్కూలు పిల్లలను భాగస్వాములను చేస్తున్నారన్నారు. రోజువారి జీవితంలో పిచ్చుకల ప్రాముఖ్యాన్ని గురించి వారు స్కూలు పిల్లలకు వివరిస్తున్నారని, పిల్లలు పిచ్చుక గూళ్లను నిర్మించేలా కుడుగల్‌ట్రస్ట్ సిబ్బంది శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. చిన్న చిన్న చెక్కగూళ్లను ఎలా నిర్మించాలో చూపిస్తున్నారన్నారు. పిచ్చుకలకు ఆవాసాలతోపాటు ఆహారాన్ని కూడా అందుబాటులో ఉంచేలా తర్ఫీదునిస్తున్నారని ప్రధాని అన్నారు.





# కాప్-29 ప్యాకేజిపై వర్ధమాన దేశాల అసంతృప్తి

**బాకు(అజర్‌బైజాన్), నవంబరు 24:** అజర్‌బైజాన్ రాజధాని బాకునగరంలో జరిగిన ఐక్యరాజ్య సమితి కాప్ 29 చర్చల్లో అంతర్జాతీయ ప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. వాతావరణంలో ప్రతికూల మార్పులపై పోరాడేందుకు వర్ధమాన దేశాలకు ధనికదేశాలు అందించాల్సిన ఆర్థికసాయం 300 బిలియన్ డాలర్లుగా నిర్ణయించారు. ఈ ఒప్పందంపై భారత్ తోపాటు మరికొన్నిదేశాలు అసంతృప్తిని వ్యక్తం చేసాయి. అభివృద్ధి చెందిన దేశాలు తమ బాధ్యతలను నెరవేర్చడానికి ఇష్టపడకపోవడం మమ్మల్ని తీవ్రనిరాశకు గురిచేసిందని, ఈ డాక్యుమెంట్ కేవలం భ్రమ తప్ప మరోటి కాదని చెప్పడానికే చింతిస్తున్నట్లు భారత ప్రతినిధి అన్నారు. 300 బిలియ్ డాలర్లు అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలు, ప్రాధాన్యాలను పరిష్కరించలేవని, ఈ నిధి స్వీకరించడానికి వ్యతిరేకిస్తున్నామని భారత ప్రతినిధిబృందం చీఫ్ చాందినీ రైనా అన్నారు. మరోవైపు నైజీరియా సైతం భారత్‌కు మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఒప్పందం ఆమోదానికి ముందు భారత ప్రతినిదులకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆమె అన్నారు. కాప్ 29 సదస్సుల్లో ధనికదేశాలు అందించే పర్యావరణ ప్యాకేజి 300 బిలియన్ డాలర్లుగా నిర్ణయించారు. అయితే దీనిపై వర్ధమాన దేశాలు అసంతృప్తిగా ఉన్నాయి. ఈ చర్చలు గత శుక్రవారంతో ముగియాలి. కానీ కొనసాగాయి.

తాజాగా ఒప్పందంపై 250 మంది అభ్యంతరం వ్యక్తంచేయడంతో ఆదివారం కూడా చర్చలు కొనసాగాయి. అసంతృప్తితో అసంపూర్తిగానే ముగిసినట్లు తెలుస్తోంది.

# ఇక ఉక్రెయిన్‌పై యుద్ధానికి రష్యాకోసం యెమెన్ పౌరులు

**సనా,(యెమెన్), నవంబరు 24:** ఉక్రెయిన్‌పై రష్యాచేపట్టిన యుద్ధంలో అందుబాటులో ఉన్న అన్ని వనరులను రష్యా వాడుకుంటున్నది. ఉత్తరకొరియా సేనలను రంగంలోకి దించిన మాస్కో ఇపుడు యెమెన్ వాసులను కూడా తీసుకొచ్చింది. వీరి నియామకాలకోసం హైతీలకు చెందిన ఒక కంపెనీని వినియోగించింది. రష్యా హుతీల బంధం మరింత బలపడుతుందనడానికి ఇదే నిదర్శనమని వెల్లడించింది. తొలుత యెమెన్ పౌరులను రష్యాకు తరలిస్తున్నారు. అక్కడినుంచి బలవంతంగాసైన్యంలోకి చేర్చుకుని వారిని సరిహద్దులకు తరలిస్తున్నారు. ఈ విషయాన్ని అక్కడ పనిచేస్తున్న యెమెన్ వాసులే వెల్లడించారు. తాము హౌతీలకంపెనీలో పనిచేసేందుకు మంచి జీతంతో ఉద్యోగం, రష్యా పౌరసత్వం ఇస్తామంటే వచ్చామని వారు చెపుతున్నారు. తాజాగా రష్యానుంచి హౌతీలకు ఆయుధ సరఫరాపై చర్చలుజరుగుతున్నట్లు అమెరికా తరపున యెమన్ ప్రత్యేక రాయబారి టిమ్ లెండెర్‌కింగ్ తెలిపారు. సనాలో ఉన్న కందరు రష్యన్లు సంబంధాలు పెంచుకోడానికి చర్చలు జరుపుతున్నారని మాకు తెలుసన్నారు.



ఎలాంటి ఆయుధాలకు సంబంధించి మంతనాలు జరుగుతున్నాయన్నదే ఆందోళనకరం. అవి ఎర్ర సముద్రంలో నౌకలపై మరింత మెరుగ్గా దాడులుచేస్తాయని అన్నారు. ఏనౌకలపై దాడులుచేయడానికి అవసరమైన శాటిలైట్‌డేటాను గతనెల రష్యా వారికి సరఫరా చేసిందన్న వార్తలున్నాయి. రష్యాకు సహకరించేందుకు ఉత్తరకొరియా ఇటీవలే పదివేలమందికిపైగా సైనికులను పంపిందని అమెరికా, దక్షిణకొరియాలు కూడా ప్రక టించాయి. అందుకు ప్రతిగా ఐదు లక్షల బ్యారెళ్ల చమురు, ఆయుధాలు, జంతువులు వంటి వాటిని కిమ్‌కు అందచేసారని రష్యా సైతం వెల్లడించింది.

# నాకు ముప్పు ఉందంటే అధ్యక్షుడినే చంపేస్తా

## అందుకు అన్ని ఏర్పాట్లు చేసా: ఫిలిప్పీన్స్‌వైస్ సారా డ్యుటెర్టే



**మనీలా, నవంబరు 24:** తన ప్రాణాలకు ముప్పు వచ్చిందంటే దేశాధ్యక్షుడిని చంపేందుకు ఏర్పాటు చేసి వచ్చానని ఉపాధ్యక్షురాలు హెచ్చరించారు. ఫిలిప్పీన్స్‌లోనే ఈసంఘటన జరిగింది. ఆదేశ వైస్‌ప్రెసిడెంట్ సారా డ్యుటెర్టె మీడియాతో మాట్లాడుతుండగా ఒక ఆన్‌లైన్ కామెంటేటర్ ఆమెను జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించాడు. ప్రత్యర్థి ప్రదేశంలో ఉన్నారు జాగ్రత్త అన్నాడు. ఆమె స్పందిస్తూ నేను కూడా ఒక వ్యక్తిని మాట్లాడి సిద్ధంగా ఉంచాను. ఎప్పుడు హత్యకు గురవుతానో అప్పుడే బిబిఎం అధ్యక్షుడు అంటే మార్క్రోస్ ఆయన భార్య లీజా, దేశ స్పీకర్ మార్టిన్‌ను కూడా మట్టుబెట్టాలని ఆదేశించాను. ఇది జోక్ కాదు. వారిని చంపేదాకా ఆగొద్దని కూడా చెప్పానన్నారు. అందుకు ఆతడు సైతం ఒకే అన్నాడని వెల్లడించింది. తన ప్రాణాలకు ఎలాంటి ముప్పు ఉందో మాత్రం వెల్లడించలేదు. ఈ బెదిరింపులతో ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు సెక్యూరిటీ కమాండ్ అప్రమత్తం అయింది. మార్క్రోస్ భద్రతను మరింత కట్టుదిట్టం చేసింది. అధ్యక్షుడి సురక్షితను మరింతగా పెంచామని వివరించింది. పోలీస్ చీఫ్ రోమెల్ ఫ్రాన్సిస్కో స్పందిస్తూ ఈ వ్యాఖ్యలపై దర్యాప్తు చేయాలని ఆదేశించామన్నారు. మరోవైపు సాయంత్రం మరోసారి ఉపాధ్యక్షురాలు సారా స్పందిస్తూ ఎంత ఆలోచించినా దానిని పసిగట్టలేరన్నారు. నా చావుపై దర్యాప్తు మొదలయిన తర్వాత మాత్రమే అది తెలుస్తుందని వారి చావులపై దర్యాప్తు ఆ తర్వాత ప్రారంభం అవుతుందని మరోమారు హెచ్చరించారు. ఫిలిప్పీన్స్ స్పీకర్, అధ్యక్షుడు, బంధువులు ఇటీవల ఉపాధ్యక్ష కార్యాలయ బడ్జెట్‌కు స్పీకర్ కోత విధించారు. దీనిపై సారా తీవ్రంగా స్పందించారు. అక్టోబరులో కూడా సారా ఇదేవిధంగా స్పందించి అధ్యక్షుడి తల నరకాలని తాను ఊహించుకున్నట్లు తెలిపారు. ఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు రోడ్రిగో డ్యూటెర్టే కుమార్తె సారా. తనవద్ద డెత్ స్క్వాడ్‌లు ఉన్నాయని నేరగాళ్లను చంపేందుకు వాడినట్లు ఆమె తండ్రే ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.



# న్యాయమూర్తుల నియామకం అత్యంత పారదర్శకం

## మాజీ సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

**న్యూఢిల్లీ, నవంబరు 24:** న్యాయమూర్తుల నియామకాలు అత్యంత పారదర్శకంగా ఉండాలని సుప్రీంకోర్టు మాజీ సిజెఐ డివై చంద్రచూడ్ అన్నారు. ఎన్డీటివి నిర్వహించిన సంవిధాన్75 కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడుతూ సుప్రీం హైకోర్టుల్లో జడ్జిల నియామకానికి ఉన్న కొల్లిజియం వ్యవస్థపై ఉన్న అపోహలు తొలగించాలన్నారు. కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థల మధ్య అధికార పంపిణీ స్పష్టంగా ఉండాలని అన్నారు. న్యాయమూర్తుల నియామకం చాలా సూక్ష్మస్థాయిలో వివిధ దశల్లో జరుగుతుందని చంద్రచూడ్ అన్నారు. కేవలం సుప్రీంకోర్టు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోదన్నారు. కొల్లిజియంకు లౌకిక వ్యవస్థలో వివిధ దశల్లో బాధ్యతలు అప్పగించారన్నారు. ఒక న్యాయమూర్తిని నియామక సమయంలో కేవలం ఇంటెలిజెన్స్ నివేదికలపైనే ఆధారపడబోమని సీఎంలు, గవర్నర్ల అభిప్రాయాలు సేకరించి వాటిని తుదినిర్ణయం కోసం సుప్రీంకోర్టుకు అందిస్తామన్నారు. సుప్రీంకోర్టు సైతం కొన్ని నిబంధనలు అమలుచేసిందన్నారు. వివిధ వర్గాలు, ప్రాంతాలకు ప్రాతినిధ్యం వారి సీనియారిటీ నిబద్ధత వంటి అంశాలను పరిగణన లోనికి తీసుకుంటారని తెలిపారు. కోర్టులు, ప్రభుత్వాలమధ్య అధికార విభజన మరో ప్రత్యేక అంశమని చంద్రచూడ్ వివరించారు. కాలక్రమంలో ఇది మారాల్సి ఉంటుందని అన్నారు. చాలాపాలసీల అవసరం ఉందన్నారు. ఇటీవలికాలంలో కొన్ని ప్రత్యేకరం గాల్లో నియంత్రణ సంస్థలే కోర్టు బాధ్యతలను నిర్వహించి వివాదాలుపరిష్కరిస్తు న్నాయని మాజీ సిజెఐ అన్నారు. అధికార విభజనపై సాంప్రదాయంగా ఉన్న ఆలోచనలకు పూర్తి భిన్నంగా జరుగుతున్నదన్నారు. ప్రజాస్వామ్యంలో అధికార వికేంద్రీకరణ ప్రాథమిక అంశమని, మన సమాజంలో ఇప్పటికీ సజీవంగానే ఉందన్నారు.

# ఇక నాటోదేశాలపై రష్యా సైబర్ దాడులు



**జెనీవా,నవంబరు 24:** రష్యా ఉక్రెయిన్‌లమధ్య ఉద్రిక్తతలు రానురాను మరింత తీవ్రస్థాయికి చేరుతున్నాయి. ఈ క్రమంలో ఉక్రెయిన్‌ను బలహీనపరిచేందుకు యుకెతో సహ దాని మిత్రదేశాలపై సైబర్ దాడులుచేసేందుకు మాస్కో సిద్ధం అవుతున్నట్లు కనిపిస్తోంది. వచ్చేవారం జరిగే నాటో సైబర్ డిఫెన్స్ సదస్సులో ఈమేరకు హెచ్చరికలు కూడా జారీచేయాలని నిర్ణయించినట్లు బ్రిటన్‌కు చెందిన ఒక మంత్రి అన్నారు. రష్యా చేస్తున్న సైబర్ యుద్ధం అస్థిరతను బలహీనతలను పెంచుతుందని, ఈదాడులు ఉక్రెయిన్‌తో రష్యాచేసే రహస్య యుద్ధం అని సైబర్ రంగంలో రష్యా అనూహ్యంగా దూకుడుగా ఉందని, దాని తీవ్రతను తక్కువగా అంచనా వేయకూడదని మంత్రి తెలిపారు. మరోవైపు సైబర్ దాడులకు దిగే విభాగాన్ని రష్యా యూనిట్ 29155గా గుర్తించారు. ఈసంస్థ రష్యా సైనిక గూఢచర్య విభాగమని గతంలోనే యుకెతోపాటు ఐరోపా అంతటా అనేకసార్లు సైబర్ దాడులు చేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు తెలిపారు. ఇటీవల ఉత్తరకొరియా సైనికులు రష్యా భూభాగంలో మోహరించినట్లు దక్షిణకొరియా అధికారులు పేర్కొన్నారు. ఆ తర్వాత దక్షిణకొరియాపై సైబర్ దాడులు జరిగినట్లు తెలిపారు. క్రెమ్లిన్‌కు చెందిన అనుకూల సంస్థలు ఈ దాడులు నిర్వహించినట్లు ఆయన ఆరోపించారు. రష్యా సైబర్ వ్యూహాలు ప్రభుత్వ సైనిక లక్ష్యాలకు మాత్రమే పరిమితం కాకుండా సంక్లిష్టమైన మౌలికవనరులు ప్రైవేటు వ్యాపారాలకు విస్తరించాయని సమాచారం. రష్యా సైబర్ దాడులను అడ్డుకునేందుకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని నిపుణులు కోరుతున్నారు. ఈ దాడులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ అధికారులు వ్యాపారులు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు మధ్య సహకారం పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు.

# మసీదు సర్వేను అడ్డుకున్న స్థానికులు

## రాళ్లదాడిలో గాయపడ్డ పోలీసులు

**లక్నో, నవంబరు 24:** మసీదు సర్వేను స్థానికులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగాయి. పోలీసులతో ఘర్షణ సందర్భంగా రాళ్లుకూడా రువ్వారు. పలు వాహనాలకు నిప్పుపెట్టారు. దీనితో ఆందోళన కారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. ఈ హింసలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. పోలీసులతో సహ 30 మందికిపైగా గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో ఈసంఘటన జరిగింది. మొఘల్ కాలంనాటి జామా మసీదుపై ఒక వ్యక్తి స్థానిక కోర్టును ఆశ్రయించాడు. హిందూ ఆలయాన్ని కూల్చి అక్కడ మసీదు నిర్మించినట్లు ఆరోపించాడు. దీనితో సర్వేచేయాలనికోర్టు ఆదేశించింది. మంగళవారం తొలి సర్వే జరపాలని నిర్ణయించడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఆదివారం ఉదయం ఏడు గంటలకు అడ్వకేట్



కమిషనర్ నేతృత్వంలోని సర్వేబృందం ఆ మసీదు వద్దకుచేరింది. పోలీసులు కూడా భారీగా మొహరించారు. అయితే సుమారు వెయ్యి మందికి పైగా స్థానికులు సర్వేబృందాన్ని అడుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులతో జరిగిన ఘర్షణలో స్థానికులు రాళ్లుకూడా రువ్వారు. అంతేకాకుండా అక్కడకు వచ్చిన పలు వాహనాలకు నిప్పుపెట్టారు. మరోవైపు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించారు. టియర్ గ్యాస్‌షెల్స్ ప్రయోగించడంతోపాటు లాఠీఛార్జిచేసారు. ఈ హింసలో నయీమ్, బిలాల్, నౌమాన్ అనే ముగ్గురు మరణించారు. సుమారు 20 మందికిపైగా పోలీసులతో సహా 30 మందికిపైగా గాయపడ్డారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలుమరింతపెరగడంతో పోలీసులు భారీ సంఖ్యలో మొహరించారు.

# 'జరాంగ్' ఫ్యాక్టర్ ఎన్నికల్లో పనిచేయలేదా?

**ముంబయి, నవంబరు 24:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహారాష్ట్రలో ఓ పేరు మారుమోగింది. ఆయనే మనోజ్.జరాంగే పాటిల్. మరాఠా వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆయన చేపట్టిన ఉద్యమం కారణంగానే లోక్‌సభ ఎన్నికల్లో మరాఠ్వాడా ప్రాంతంలో 'మహాయుతి' కూటమికి ఎదురుదెబ్బ తగిలినట్లు విశ్లేషణలు వినిపించాయి. అసెంబ్లీ ఫలితాలకు వచ్చే సరికి పరిస్థితి మారిపోయింది. మరాఠ్వాడాలోనూ మహాయుతి సత్తా చాటింది. అయితే, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తన ప్రభావం కనిపించలేదనే వాదనలను ఆయన కొట్టిపారేశారు. 'ఈ ఎన్నికల్లో నేను పోటీ చేయలేదు. పైగా ఎవరికీ మద్దతు ఇవ్వలేదు. అలాంటప్పుడు జరాంగే ఫ్యాక్టర్ విఫలమైందని ఎలా చెప్పగలరు?నేను మరాఠా సమాజాన్ని రాజకీయ



పార్టీల చెర నుంచి విడిపించాను. దీంతో వారితో స్వేచ్ఛగా ఓటేశారు. నా దృష్టంతా మరాఠాలకు సాధికారత కల్పించడంపైనే ఉంది' అని జరాంగే తెలిపారు. అసెంబ్లీకి ఎన్నికైన 288 మంది ఎమ్మెల్యేలలో 204 మంది మరాఠాలే ఉన్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటికి తానూ అభ్యర్థులను బరిలోకి దించనున్నట్లు గతంలో ప్రకటించిన మనోజ్ తర్వాత తన ప్రయత్నాన్ని విరమించుకున్నారు. విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జరాంగే నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతంగా సాగాయి. చివరకు రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి ఆయనతో చర్చలు జరిపింది. మరాఠ్వాలో లోక్‌సభ ఫలితాలపై ఉద్యమ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని అసెంబ్లీ ఎన్నికల వేళ ఆయన మద్దతు కోసం వివిధ పార్టీల క్యూ కట్టాయి. చివరకు మహాయుతి విజయం సాధించింది. ఉద్యమానికి కేంద్రంగా ఉన్న జాల్నాలోని మొత్తం అయిదు స్థానాలు, మరాఠ్వాడా ప్రాంతంలోని 46 సీట్లలో 40 స్థానాలను అధికారి కూటమి గెలుచుకోవడం గమనార్హం.



# పశ్చిమబెంగాల్ రాజ్‌భవన్‌లో గవర్నర్ సొంత విగ్రహ విష్కరణ

## మళ్లీ వార్తల్లోకెక్కిన ఆనంద్‌బోస్

**కోల్‌కతా, నవంబరు 24:** పశ్చిమబెంగాల్ గవర్నర్ ఆనంద్‌బోస్ మరోసారి వార్తల్లోకెక్కారు. గవర్నర్‌గా రెండేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన చేసిన పని వివాదాస్పదమైంది. స్వయంగా ఆయన విగ్రహాన్ని ఆయన రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసుకుని ఆవిష్కరించుకున్నారు బోస్. గవర్నర్‌గా ఓ పక్క ఇంకా పదవిలో ఉండగానే సొంత విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని ఆవిష్కరించుకోవడమేమిటలని అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. విగ్రహవిష్కరణ విడియోలు సోషల్‌మీడియాలో ట్రోల్ అవుతున్నాయి. గవర్నర్ బోస్‌పై నెటిజన్లు తెగ విమర్శలు చేస్తున్నారు. అయితే దీనిపై రాజ్‌భవన్ స్పందించింది. గరవ్నర్ తన విగ్రహాన్ని తాను ఆవిష్కరించుకోలేదని అది ఆయనకు బహుమతిగా వస్తే తెర తీసి చూసుకున్నారని తెలిపింది. బోస్ చర్యపై అధికార తృణమూల్ కాంగ్రెస్ విమర్శలు ఎక్కుపెట్టింది. సొంత విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఎక్కడా వినలేదని తృణమూల్ నేతలు గవర్నర్ బోసును ఎద్దేవా చేశారు.

# ఎన్ఐహెచ్‌కు డైరెక్టర్‌గా జైభట్టాచార్య

## ఆసక్తి చూపిస్తున్న కొత్త అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, నవంబరు 24:** అమెరికాలో వైద్యపరిశోధనలు పర్యవేక్షించే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కు కొత్త డైరెక్టర్‌గా భారత మూలాలున్న జైభట్టాచార్యను నియమించాలని ట్రంప్ ఆలోచిస్తున్నారు. రేసులో మొత్తం ముగ్గురు వ్యక్తులుంటే జై వైపే ట్రంప్ ఆసక్తితో ఉన్నట్లు తెలుస్తోంది. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో ఫిజీషియన్, ఆర్థికవేత్తగా శిక్షణ పొందారు. ట్రంప్ కార్యవర్గంలో ఆర్థిక మంత్రిగా ఎంపికయిన రాబర్ట్ ఎఫ్ కెఉన్నడీని జై గతవారం కలిసారు. ఎన్ఐహెచ్‌పై తన ఆలోచనలను ఆయనతో పంచుకున్నారు. దీనికి కెన్నడీ సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. దాదాపు 50 బిలియన్ డాలర్లవిలువైన ఈ సంస్థ అమెరికా బయోమెడికల్ రీసెర్చిని పర్యవేక్షిస్తోంది. ఇతర ఏజెన్సీలతోకలిసి ఇది అమెరికా వైద్యవిభాగంలోనే అనుసంధానంగా ఉంటుంది. ట్రంప్ ప్రభుత్వం అమెరికాలో సంస్కరణలు తీసుకురావాలని ఆలోచిస్తోంది. ఈక్రమంలో భట్టాచార్య కొత్త సృజనాత్మక అంశాలపై ఎన్ఐహెచ్ దృష్టి



సారించాలని వాదిస్తున్నారు. ఎప్పటినుంచో ఆ సంస్థలో పాతుకుపోయిన వారి పట్టు తొలగించాలని కోరుతున్నారు. కెన్నడీ సార్థ్యంలో హెచ్‌హెచ్‌ఎస్ ట్రంప్ కార్యవర్గానికి అత్యంత కీలకంగా మారుతోంది. ఇది అమెరికాలో వైద్య సేవలను చూసుకోవాలి. నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనమిక్ రీసెర్చిలో జై అసోసియేట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇక స్టాన్‌ఫోర్డ్‌లో ప్రస్తుతం ప్రొఫెసర్‌గా ఉన్నారు. సెంటరల్ఫర్ డెమోగ్రఫీ అండ్ ఎకనమిక్ ఆఫ్ హెల్త్ అండ్ ఏజినింగ్ డైరెక్టర్‌గా కూడా కొనసాగుతున్నారు.



# ఇమ్రాన్‌ను విడుదల చేయాలంటూ దేశవ్యాప్త నిరసనలు

**ఇస్లామాబాద్, నవంబరు 24:** పాకిస్థాన్ దేశవ్యాప్తంగా భారీ ఎత్తుననిరసనలు చేపట్టాలని మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్‌ఏ ఇన్సాఫ్ పార్టీ పిలుపునిచ్చింది. ఆయన్ను జైలునుంచి విడుదలచేయాలని డిమాండ్‌చేస్తూ ఆయన మద్దతుదారులురాజధాని నగరంలోనిరసనలు చేపట్టేందుకు సిద్ధం అయ్యారు. ఈ క్రమంలోనే ఇస్లామాబాద్‌లో భద్రత దృష్ట్యా లాక్‌డౌన్ విధించారు. అనేక కేసుల్లో వివిధ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇమ్రాన్‌ప్రస్తుతం జైలులోనే ఉన్నారు. ఆయన్ను విడుదలచేయాలని డిమాండ్‌చేస్తూ పిటిఐ మద్దతుదారులు నిరసనలుచేపట్టారు. ఇస్లామాబాద్‌లోని రెడ్‌జోన్‌లో ఉన్న డీచౌక్ ప్రాంత ప్రవేశద్వారం దగ్గర నిరసనలకు రావాలంటూ ఇమ్రాన్ సహాయకుడు ఖైబర్‌ఫక్తూన్‌క్వా సీఎం అలీ అమీన్ ప్రజలకు పిలుపునిచ్చారు. డిమాండ్లను నెరవేర్చేంతవరకూ అక్కడే ఉండాలని ఖాన్‌విడియోసందేశంలో పిలుపునిచ్చారు. ఇమ్రాన్‌తోపాటు పిటిఐ నేతలందరినీ విడుదలచేయడంతోపాటు ఎన్నికల్లో అవకతవకలు జరిగాయంటూ ఆరోపిస్తూ ప్రభుత్వ నేతలంతా రాజీనామా చేయాలంటూ డిమాండ్లు వినిపిస్తున్నారు. నిరసనల నేపథ్యంలోపోలీస్ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుచేసింది. రాజధానికి వెళ్లే మార్గాలన్నీ బ్లాక్‌చేసారు. కీలకనగరాల్లో పోలీసు బలగాలు, పారా మిలిటరీ సిబ్బందిని మోహ రించారు. మొబైల్‌ఫోన్ సేవలను నిలిపివేసారు. నిబంధనల ప్రకారం ఏవిధమైన సమావేశాలు నిర్వహించడం జనం గుమిగూడటంపై నిషేధం విధించారు. వాట్సాప్‌సేవలు పరిమితంచేసారు. గత ఏడాది అల్‌ఖాదిర్ ట్రస్టుకేసులో ఇమ్రాన్‌ను పోలీసులు అరెస్టుచేయగానే ఆయన పార్టీమద్దతు దారులు దేశవ్యాప్తంగా నిరసనలకు దిగారు. ప్రభుత్వ కార్యాలయాలపై దాడులకు దిగారు. ప్రభుత్వ ఆస్తులపై దాడులు విధ్వంసం సృష్టించారు.

# జోర్డాన్ ఇజ్రాయెల్ ఎంబసీ వద్ద కాల్పులు

**అమ్మన్, నవంబరు 24:** జోర్డాన్‌లోని ఇజ్రాయెల్ ఎంబసీ వద్ద కాల్పులు జరగడంతో ఉద్రిక్తత నెలకొంది. లెబనాన్ కేంద్రంగాపనిచేస్తున్న హెజ్‌బొల్లాను రూపుమాపడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ తీవ్ర దాడులకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం వద్ద పలువురు సాయుధులు కాల్పులకు పాల్పడటంతో భద్రతా బలగాలు అప్రమత్తం అయ్యాయి. దుండగులకు భద్రతా దళాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ఒక సాయుధుడు మరణించాడు. మరో ముగ్గురుపోలీసులు గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించామని, ఎంబసీ వద్ద భద్రతను కట్టుదిట్టం చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. దాడితో సంబంధం ఉన్న కొందరు ఆచూకీకోసం గాలింపుచేపట్టారు. స్థానిక ప్రజలు ఇళ్లనుంచి బయటికి రావద్దని సూచించారు. జోర్డాన్ పౌరులలో చాలామంది పాలస్తీనా మూలాలను కలిగి ఉండటంతో హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్‌దాడులకు నిరసనగా ఈప్రాంతంలోపలుమార్లునిరసనలు వెల్లువెత్తినట్లుపోలీసులు తెలిపారు. గత ఏడాది అక్టోబరు ఏడోతేదీ హమాస్‌దళాలు 1200 మంది ఇజ్రాయెలిదేశస్తులను హత్యచేయడంతో గాజా సంక్షోభం ప్రారంభం అయింది. అదే సమయంలో 251 మందిని కిడ్నాప్‌కూడా చేసింది. ఆ తర్వాత ఇజ్రాయెల్‌చేసిన ఎదురుదాడుల్లో 44 వేలమందిప్రజలు ప్రాణాలు కోల్పోయారని హమాస్ వెల్లడించింది. ఇజ్రాయెల్ మాత్రం తాము 17వేల మందిని మట్టుబెట్టామని ప్రకటించింది. కాగా ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ కోసం కొద్దికాలంగా చర్చలు జరుగుతున్నాయి.

25-11Pg6exHMNWJQE.qxd:25-11Pg6exHMNWJQE.qxd 01/01/01 9:55 AM Page 1



# విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్నది జగనే

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్



**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందంటూ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ చేసిన ట్వీట్ పై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఘాటు కౌంటర్ ఇచ్చారు. చిన్న పిల్లల చిక్కి డబ్బులు సైతం ఎగ్గొట్టిన వైఎస్ జగన్ తాను సుద్దపూసని అనడం విచిత్రంగా ఉందని ధ్వజమెత్తారు. గుడ్లు, చిక్కీలు మొదలుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వరకూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం అక్షరాలా రూ. 6వేల 500 కోట్లు తమ నెత్తిన పెట్టి పోయిందని మండిపడ్డారు. ఫీజు మొత్తం కడతానని చేతులెత్తేసిన చెత్త పాలన జగన్‌దని దుయ్యబట్టారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని మార్చి విద్యార్థుల భవిష్యత్తుతో ఫుట్ బాల్ ఆడుకుంది జగనే అని విమర్శించారు.

**ఇకపై నేరుగా కళాశాలలకే సొమ్ము:** అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతారాహిత్యంగా ఉండి ప్రతిపక్షంలోకి రాగానే విలువలు వల్లించడం జగన్ కే చెల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో 3 వేల 500 కోట్లు బకాయిలు పెట్టి మోసం చేసిన కారణంగానే సర్టిఫికెట్లు రాక లక్షలమంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను యువగళం పాదయాత్ర చేసిన సమయంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వ నిర్వాకాన్ని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని, వారికి ఇచ్చిన హామీ మేరకు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్య పరిష్కరించామన్నారు. గత ప్రభుత్వ బకాయిలను విడతలవారీగా చెల్లిస్తామని, విద్యార్థుల సర్టిఫికెట్లను తక్షణమే అందజేయాల్సిందిగా కళాశాలలను ఆదేశించామని, ఇకపై ఫీజురీఎంబర్స్‌మెంట్ సొమ్మును నేరుగా కళాశాలలకు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు ఇబ్బంది లేకుండా విద్యాదీవెన, వసతిదీవెన స్థానంలో పాత ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి తీరుతామని తేల్చిచెప్పారు. లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లు భ్రమింపజేసే కనికట్టు విద్యలో మాస్టర్స్ చేసిన జగన్‌కు విద్యారంగంలో తాము చేస్తున్న మంచిపనులు కన్పించకపోవచ్చని ఎద్దేవా చేశారు. ఎవరేమనుకున్నా రాబోయే ఐదేళ్లలో ఏపీ విద్యారంగాన్ని దేశానికే తలమానికంగా తీర్చిదిద్దాలని ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని, జగన్ లాంటి మారీచులు ఎంత తప్పుడు ప్రచారం చేసినా విద్యారంగ సంస్కరణల విషయంలో తమ అడుగు ముందుకే వేస్తామని స్పష్టం చేశారు.



# త్రీ వీలర్ ఆటోలన్నీ బ్యాన్ చేయండి

### రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి పది లక్షలు ఇవ్వండి

### తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**అనంతపురం, నవంబరు 24 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. గార్లదిన్నె మండలంలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై జెసి ప్రభాకర్‌రెడ్డి స్పందించారు. మృతుల కుటుంబాలను జెసి ప్రభాకర్‌రెడ్డి పరామర్శించిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. త్రీ వీలర్ ఆటోల వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ృతి నెల ఏదో ఒక చోట ప్రమాదం జరుగుతుందని పదులసంఖ్యలో చనిపోతున్నారని ఆయన ఆందోళన చేశారు. త్రీ వీలర్ ఆటోలను నడిపే సమయంలో డ్రైవర్‌తోపాటు ఇటు పక్కన కూలీలు, ప్రయాణికులను కూర్చో పెట్టుకుంటున్నారని, ఈ పరిస్థితుల్లో ఆటో డ్రైవర్ స్టిరింగ్ తిప్పలేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన వివరించారు. ఈ పరిస్థితిలో త్రీ వీలర్ ఆటోలన్నీ బ్యాన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గార్లదిన్నె మండలంలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాతోపాటు పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపరిహారం 5 లక్షలు సరిపోదని పది లక్షలు ఇవ్వాలని, ఆయన డిమాండ్ చేశారు. ఏం చేయాలి, నష్టపరిహారంతోపాటు బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్‌పై స్పందించకపోతే బాధిత కుటుంబాలు మొత్తం జిల్లా కలెక్టర్ దగ్గర ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో దీనిగురించి నేను కలెక్టర్‌ని కలుస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి టిడిపి నేత రవీంద్రారెడ్డి తదితరులు కూడా ఉన్నారు.

# విద్యార్థుల సంక్షేమ డబ్బు వెంటనే విడుదల చేయాలి: మాజీ సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మకు వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా వసతి దీవెన డబ్బులు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. నిధులు విడుదలచేయకుండా విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపించారు. మూడు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను పిల్లల చదువులకు చెల్లించకపోవడంతో చదువులు మానుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. విద్యార్థులపై కక్షకట్టినట్టు సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు. ఒంగోలు జిల్లా జె.పంగులూరులో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, ఫీజులు కట్టలేక పనులకు వెళ్తున్న విద్యార్థి కథనం తనకు ఆవేదన కలిగించిందన్నారు. చంద్రబాబు రాగానే అన్ని రంగాల్లోనూ తిరోగమనమే కనిపిస్తోందన్న జగన్, ముఖ్యంగా విద్యారంగాన్ని దారుణంగా దెబ్బతీశారన్నారు. అమ్మ ఒడిని, ఇంగ్లీష్ మీడియం, 3వ తరగతి నుంచి టోఫెల్, సబ్జెక్టు టీచర్లు, సీబీఎస్ఈ, ఐబీ తొలగించారన్నారు. 8వ తరగతి పిల్లలకు ట్యాబులు, బైజూస్ కంటెంట్, నాడునేడు ఇలా అన్నింటినీ రద్దుచేసి విద్యార్థులను, వారి తల్లులను దెబ్బతీశారన్నారు. ప్రభుత్వం వచ్చి 5 నెలలు దాటినా పైసా విడుదల చేయలేదు: వసతిదీవెన, విద్యాదీవెన నిలిపేసి డిగ్రీ, ఇంజినీరింగ్, డాక్టర్ చదువులు చదువుతున్న వారినీ తీవ్రంగా ఇబ్బందిపెడుతున్నారని ఆక్షేపించారు. జనవరి, మార్చి త్రైమాసికానికి సంబంధించి మే నెలలో ఇవ్వాల్సిన ఫీజు మొత్తాన్ని ఎన్నికల పేరుతో ఇవ్వకుండా కూటమి పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేసి ఆపేశారన్నారు. 2 వేల 800 కోట్ల రూపాయలకుపైగా ఫీజులు రీయింబర్స్ నిధులు, మరో రూ.1,100 కోట్లు వసతిదీవెన బకాయిలు కలిపి మొత్తంగా డిసెంబర్ నాటికి 3 వేల 900 కోట్లు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వచ్చి 5 నెలలు దాటినా పైసా విడుదల చేయలేదన్నారు.

# ఆవాసమేదైనా అందరం భారతీయులమే

### ఆదిశంకరాచార్యులే నాకు ఆదర్శం: నిర్మలా సీతారామన్

### నగరంలో ఘనంగా ముగిసిన లోక్‌మంథన్ భాగ్యనగర్-24




లోక్‌మంథన్‌లో పాల్గొన్న కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, నిర్మలా సీతారామన్, ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), నవంబరు 24, ప్రభాతవార్త:** మన నాగరికత వనవాసి, నగరవాసి, గ్రామవాసి ఇలావుండేదని ఆవాసమేదైనా మనమంతా భారతీయులమేనని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. జగద్గురు ఆదిశంకరాచార్యులు నాలుగు పీఠాలు స్థాపించారని, తన బాల్యంలో కంచిమఠం పరమాచార్య చంద్రశేఖరాచార్య సరస్వతి బోధనలు విన్నానని గుర్తుచేసుకున్నారు. నగరంలోని మాదాపూర్ శిల్పకళా వేదికలో గత నాలుగు రోజులుగా అత్యంత వైభవంగా కొనసాగిన లోక్‌మంథన్ భాగ్యనగర్-24 ఆదివారంతో ముగిసింది. ముగింపు వేడుకలకు ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్ కేంద్రమంత్రులు నిర్మలాసీతారామన్, గజేంద్రసింగ్ షెకావత్, కిషన్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ ఇప్పటికీ రాజకీయ ప్రస్తావన వచ్చినప్పుడు కొంతమంది బయటనుంచి వచ్చారనే చర్చ జరుగుతోందన్నారు. తమిళనాడులో ఉన్న కొన్ని సుబ్రహ్మణ్య క్షేత్రాల్లో వనవాసీలే నిర్వహిస్తు న్నారని, వనవాసిల పట్ల వివక్ష ఉందని కొందరు అక్కడక్కడ మాట్లాడుతున్నారన్నారు.

**ఇది సనాతన దేశం:మోహన్ భాగవత్**

భారతదేశం ఒక సనాతన దేశమని, ప్రపంచంలోని ఏదేశమూ మనదేశంతో సరతూగదని ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్‌భాగవత్ అభిప్రాయ పడ్డారు. వస్తువుల్లో ఉన్న సంతోషం ఎక్కువకాలం నిలవదని, ఆధ్యాత్మికతలో ఉన్న సంతోషంతో మరేదీ సరితూగదని పేర్కొన్నారు. మన పూర్వీకుల ద్వారా మనకు సంక్రమించిన సంస్కారాన్ని మనం కాపాడు కోవాలన్నారు. మన దేశంపైకి విదేశీయులు ఆక్రమణకు వచ్చి మన సంస్కృతిని చిన్నాభిన్నం చేసినా ఎదురొడ్డి నిలిచి మన ఉదాత్తమైన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకున్న గొప్పదేశం మనదన్నారు. మన ధర్మం చాలా గొప్పదని, ధర్మపరిరక్షణకు ప్రతి వ్యక్తి పాటుపడాలన్నారు. మనం వేరేవాళ్ల గ్రౌండ్ లోకి వెళ్లొద్దని, వాళ్లనే మన గ్రౌండ్‌లోకి పిలిచి మన సంస్కృతి గొప్పద నాన్ని తెలియ జెప్పాలని పిలుపునిచ్చారు.

**లోక్‌మంథన్ మంచి వేదిక: గజేంద్రసింగ్ షెకావత్**

సనాతన ధర్మ పరిరక్షణకు లోక్‌మంథన్ సరైన వేదికగా నిలుస్తోందని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాల్సిన అవసరముందని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పేర్కొన్నారు. భారతదేశ చరిత్ర చూస్తే వేలసంవత్సరాల ఇతిహాసం, సంస్కృతితో ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మన విజ్ఞానాన్ని అంతటినీ విదేశీయులు ధ్వంసం చేసినా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడ్డామన్నారు. మన రుషులు అమూల్యమైన సంపదను అందించారని, చెట్లకు, పుట్టలకు పూజలు చేయడంలోనూ ఒక శాస్త్రీయ కోణం దాగివుందన్నారు. గతంలో జరిగిన విధ్వంసం నుంచి భారతదేశం ఇప్పుడిప్పుడే కోలుకొనిపూర్వ వైభవం సంతరించు కుంటుందన్నారు.

**దేశభక్తే ధ్యేయంగా లోక్‌మంథన్: కిషన్‌రెడ్డి**

దేశ పౌరులకు మన సనాతన ధర్మం గొప్పదనాన్ని గుర్తుచేస్తూ వారిలో దేశభక్తిని నింపడమే ధ్యేయంగా లోక్‌మంథన్-24 కొనసాగిందని కేంద్ర మంత్రి,లోక్‌మంథన్ భాగ్యనగర్-24 రిసెప్షన్ కమిటీ చైర్మన్ కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశమే అన్నిటికన్నా శ్రేష్ఠమైనది అనే భావనతో లోక్‌మంథన్ ముందుకు సాగుతుందన్నారు. ఇదోక జాతీయవాద జాతీయ ఐక్యతకు సంబంధించిన కుంభమేళా లాంటిదన్నారు. ప్రజ్ఞావాహ ఆధ్వర్యంలో లోక్‌మంథన్‌ను ఏర్పాటు చేయడం గొప్పవిషయమని, దీనిని భాగ్యనగర ప్రజలంతా సద్వినియోగం చేసుకున్నారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కళాకారులు, మేధావులు, ఆర్టిస్టులు, ఆలోచనాపరులు, పద్మఅవార్డు గ్రహీతలు ఈకార్యక్రమంలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారని తెలిపారు.

# తెలంగాణలో కొత్త రైళ్ల కూత

### ఎక్స్ వేదికగా బిజెపి పోస్టు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్త రైళ్ల కూత అంటూ తెలంగాణ బిజెపి పేర్కొంది. ఈ మేరకు ఆదివారం ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. కొత్త స్టేషన్ల నిర్మాణంలో, కొత్త రైళ్లు తెలంగాణకు రావడంతో కేంద్రం కృషి, మోడీ సారథ్యంలో తెలంగాణ రైల్వే రూపురేఖలు మారాయని ఎక్స్‌లో పేర్కొంది. గత యూపిఏ ప్రభుత్వంతో పోల్చితే ఎన్‌డిఏ ప్రభుత్వంలో మెరుగైన వసతులు కల్పించినట్టు తెలిపింది. ఎన్‌డిఏ ప్రభుత్వం 2024-25 గాను రూ.5,071 కోట్లతో కొత్త లైన్ల నిర్మాణం, విద్యుద్దీకరణ, డబ్లింగ్ పనులు చేపట్టిందని పేర్కొంది. కాంగ్రెస్‌తో పోల్చితే ఎన్డీఏ హయాంలో పదేళ్లలో 20 శాతం బడ్జెట్ కేటాయింపులు పెరిగాయన్నారు. యేడాదికి సగటున 35 కిలోమీటర్ల కొత్త లైన్ల నిర్మాణం, ఆరు స్టేషన్లకు కొత్త భవనాలు, అధునాతనంగా 27 స్టేషన్లు, అందుబాటులోకి 73 కొత్త రైళ్లు అంటూ తెలంగాణ ఎక్స్‌లో పేర్కొంది.

# గ్లోబల్ వార్మింగ్, ఉద్గారాలను తగ్గించడమే ధ్యేయం

### చిత్రకూట్ గ్లోబల్ కాన్ఫరెన్స్ తీర్మానం

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** వాతావరణంలో వస్తున్న మార్పుల నేపథ్యంలో గ్లోబల్ వార్మింగ్, గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడమే ధ్యేయంగా చిత్ర కూట్ గ్లోబల్ కాన్ఫరెన్స్ తీర్మానించింది. వాతావరణ మార్పులను పరిష్కరించేందుకు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాను చేరుకోవడానికి మూడు కోణాల వ్యూహం కోసం గ్లోబల్ కాన్ఫ రెన్స్ పిలుపునిచ్చింది. వాతావరణ మార్పులను ఉద్దేశించి, చిత్రకూట్ గ్లోబల్ కాన్ఫరెన్స్ ఆన్ సస్టైయినబుల్ డెవలప్‌మెంట్ గోల్‌స (ఎస్‌డిజిలు) శక్తి సామర్థ్యాన్ని దూకుడుగా ప్రోత్సహించేందుకు పరివర్తన, త్రిముఖ వ్యూహాన్ని ఇందులో ఆవిష్కరించింది. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు అవసరమైన ప్రపంచ ప్రయత్నాల్లో 40 శాతం పైగా ఇంధన సామర్థ్యం దోహదపడుతుందని సదస్సుల్లో పాల్గొన్న నిపుణులు నొక్కి చెప్పారు. దాని సామర్థ్యం పెంచుకోవడానికి సమావేశం పలు వ్యూహాలను ప్రతిపాదించింది. సమగ్ర శక్తి సామర్థ్య విధానాల్లో భాగంగా ఇంధనం, గ్రామీణాభివృద్ధి, రవాణా, వ్యవసాయం, గృహ నిర్మాణం, పట్టణ ప్రణాళికలను లక్ష్యంగా చేసుకుని నిర్దిష్ట విధానాలు అమలు చేయడం, బడ్జెట్‌లో కనీసం 10 శాతం నిధులను గ్రీన్ ఫండింగ్‌గా కేటాయించడం, సమయానుకూలమైన ప్రణాళికలను అమలు చేయడం, పురోగతి కోసం ఉన్నత స్థాయి మెకానిజమ్‌లను ఏర్పాటు చేయడం, శక్తి సమర్థవంతమైన పరిష్కారాలను విస్తృతంగా స్వీకరించేలా చేయడం, బలమైన కమ్యూనికేషన్ ద్వారా పబ్లిక్ ఎంగేజ్‌మెంట్, స్థిరమైన పద్ధతులను అవలంబించడంలో కమ్యూనిటీలను ముఖ్యంగా మహిళలు, యువతను సమీకరించడానికి ప్రచారం చేయడం, ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించడం, ఇంధన సమర్థవంతమైన ఉపకరణాలు, పునరుత్పాదక ఇంధనం వంటి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

అలాగే స్థిరమైన అభివృద్ధి, వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి ఉద్దేశించిన ఇంధన సామర్థ్య కార్యక్రమాలను అమలు చేయడంలో తెలంగాణ చేస్తున్న కృషిని సమావేశం ప్రత్యేకంగా ప్రశంసించింది. ఈ సదస్సుల్లో మధ్యప్రదేశ్ డిప్యూటీ సీఎం రాజేంద్ర సుక్లా, దక్షిణాది రాష్ట్రాలు, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిసెన్సీ మీడియా అడ్వైజర్ చంద్రశేఖర్‌రెడ్డి, గ్లోబల్ కాన్ఫరెన్స్ కన్వీనర్ వసంత్ పండిట్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పర్యాటకం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తోంది. ఇందులో భాగంగా పది ప్రాంతాల్లో 10 సర్క్యూట్ల అభివృద్ధిపై దృష్టి సారించింది. ముఖ్యంగా హైదరాబాద్ వెలుపల ఉండే ఈ పది ప్రత్యేక ప్రాంతాల్లో పెట్టుబడులను ప్రోత్సహించనుంది. తెలంగాణ ఆవిర్భవించిన తరువాత తొలిసారిగా పర్యాటక పాలసీ పురుడుపోసుకుంటోంది. తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈ ముసాయిదాపై త్వరలో సమావేశం నిర్వహించనున్నారు. మార్పు చేర్పుల అనంతరం రాష్ట్ర మంత్రివర్గం చర్చించి పర్యాటక విధానాన్ని ఖరారు చేయనుంది. రాష్ట్రంలో గుర్తించిన పర్యాటక ప్రదేశాల్లో ప్రభుత్వ భూములతో పాటు ప్రైవేట్ భూముల్లోనూ ప్రాజెక్టులు చేపట్టేలా పాలసీ ఉంటుందని పర్యాటకాభివృద్ధి సంస్థ వర్గాలు చెబుతున్నాయి.

# ఎన్‌డిపిఎస్ కేసుల్లో నిందితులకు పెరిగిన శిక్షలు

### 226 కేసుల్లో 39 కేసుల నిందితులకు శిక్షలు

### నాలుగు కేసుల్లో 17 మంది నిందితులకు 20 యేళ్ల శిక్ష

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాదకద్రవ్యాలకు సంబంధించిన కేసుల్లో పోలీసు శాఖ తొలిసారిగా మెరుగైన ఫలితాలను అందు కుంది. ఈ ఏ డాది జనవరి నెల నుంచి అక్టోబర్ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 226 కేసులు కోర్టుల్లో విచారణకు రాగా ఇందులో 39 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయి. శిక్షల ఖరారు విషయంలో మహబూబాబాద్, కొత్తగూడెం, వరంగల్, ఖమ్మం, సైబరాబాద్, ఆసిఫాబాద్, కరీంనగర్ జిల్లాల పోలీసులు మెరుగైన ఫలితాలు సాధించినట్లు డిజిపి కా ర్యాలయం వెల్లడించింది. నాలుగు కేసుల్లో 17 మంది నిందితులకు 20 సంవత్సరాల జైలు శిక్ష పడగా ఒక కేసులో ఇద్దరు నిందితులకు 12 సంవత్సరాల జైలు శిక్ష పడింది. మరో 11 కేసుల్లో 19 మంది దోషులకు పది సంవత్సరాల జైలు శిక్ష పడగా ఇంకో కేసులో ఒక నేరగాడికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష పడింది. మరో కేసు లో ముగ్గురు నిందితులకు ఏడాది జైలు శిక్ష, ఇంకో ఘటనలో రెండు కేసులకు సంబంధించి ఎనిమిది మంది నేరగాళ్లకు ఆరు నెలల జైలు శిక్ష పడింది. మొత్తం మీద ఒక ఏడాదిలో పది నెలల వ్యవధిలో 39 కేసుల్లో నిందితులుగా వున్న 52 మంది డ్రగ్స్ స్మగ్లర్లకు శిక్షలు పడేలా చూడడం పోలీసు శాఖలో ఇదే తొలిసారి. మొత్తం మీ ద శిక్షల శాతం 17గా వుంది. గతంతో పోలిస్తే ఇది కొంత ఎక్కువగానే వుండడం గమనార్హం. ఇందులో 17 మందికి 20 ఏళ్ల జైలు శిక్ష పడడం కూడా ఇదే మొదటిసా రి. గతంలో కొందరు డ్రగ్స్ స్మగ్లర్లకు 10 నుంచి 15 ఏళ్ల జైలు శిక్ష పడిన పడిన ఉదంతాలున్నా 20 ఏ ళ్ల కారాగార శిక్ష పడడం కూడా ఇదే మొదటిసారిగా పోలీసులు చెబుతున్నారు.

డ్రగ్స్ స్మగర్ల విషయంలో పోలీసులు ఉక్కుపాదం మోపుతుండడంతో పాటు వారి విషయంలో కఠినంగా వ్యవహరించం వల్లే ఈ ఫలితాలు సాధించిన ట్లు డిజిపి జితేందర్ తెలిపారు. ఇందుకుగానూ ఆయా జిల్లాల పోలీసులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో శిక్షల శాతం నూటికి నూరు వుండేలా చూడాలని ఆయన ఆకాంక్షించారు.

# ఘనంగా స్పీకర్ కుమారుని బర్త్‌డే వేడుకలు



**అనకాపల్లి, నవంబరు 24, ప్రభాత వార్త :** స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు అట్టహాసంగా నిర్వహించారు. అన్ని చోట్లా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద పెద్ద నాయకులకు మాత్రమే నిర్వహిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా విజయ్ జన్మదిన వేడుకలు జరపడానికి కారణముంది. వైసీపీ హయాంలో ప్రజా సమస్యలపై గళం విప్పిన దేశం నాయ కులపై దాడులు, అక్రమ కేసులు బనాయిం చేవారు. పోరాడాలనే కసి ఉన్నప్పటికీ దన్నుగా నిలిచే నాయకులు లేని సమయంలో విజయ్ వారికి అండగా నిలిచారు. తెలుగు దేశం పార్టీ సోషల్ మీడియా సారథిగా కీలక బాధ్యత చేప ట్టారు. ఏ జిల్లాలో అయిన పార్టీ శ్రేణులపై దాడు లు జరిగితే సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకు వెడుతున్న విజయ్ వైసీపీ ప్రభుత్వానికి కంట్లో నలుసులా మారారు. ఎక్కడ నుంచి కార్యకలాపాలు జరుగుతున్నాయో ఆ జాడను వైసీపీ ప్రభుత్వం పసిగట్టలేకపోయింది. విజయ్ సాగించిన పోరాటం యువతలో పెద్ద క్రేజ్‌ను తీసుకువచ్చింది. విజయ్ సాగించిన పోరాటం చంద్రబాబు, లోకేష్ ను సైతం ఆశ్చర్యచకితులను చేసింది. రాష్ట్రంలో టీడీపీని బలోపేతం చేయ డమే కాక కష్టకాలంలో కేడర్‌కు పెద్ద దిక్కుగా మారిన క్రెడిట్ విజయ్‌దే. తెలుగు దేశం పార్టీ కోసం అయ్యన్న కుటుంబం పడిన కష్టాలు అందరికీ తెలిసిందే. ఎన్ని కేసులు నమోదు చేసినా తగ్గేదెలే అంటూ ఈ కుటుంబం చేసిన పోరాటం రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది. **రాష్ట్ర వ్యాప్తంగా జన్మదిన వేడుకలు** ఉత్తరాంధ్ర జిల్లాల్లో విజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే నంద్యాలలో పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు దూదేకుల నరేష్ బాబు ఆధ్వర్యంలో జరిగాయి. పీలేరు నియోజకవర్గంలో ఐటీడీపీ నియోజకవర్గం అధ్యక్షుడు ఎస్పీ సబ్బీర్ హూస్సేన్, షేక్ బాజీ ఆధ్వర్యంలో జరిగాయి. తిరువూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి అట్టహాసంగా నిర్వహించారు.

అనంతపురం జిల్లాలో కూడా టీడీపీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కమలాపురం నియోజకవర్గంలో ఐటీడీపీ టీం నాయకులు ఆది శివానంద, మదన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరిగాయి. అలాగే అనకాపల్లి జిల్లాలో చోడవరం, మునగపాక, పాయకరావుపేట, అనకాపల్లి, నక్కపల్లి, నర్సీపట్నం ప్రాంతాలలో జన్మదినం సందర్భంగా ఆసుపత్రులలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచారు. వృద్ధ ఆశ్రమంలో వృద్దులకు రగ్గులు, దుప్పట్లు, పండ్ల పంపిణీ చేశారు.

# రేపటితో ముగియనున్న తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫీజు గడువు

### అపరాధ రుసుంతో 27 నుంచి స్వీకరణ

### ఇప్పటివరకు 70 శాతం విద్యార్థులు ఫీజు చెల్లించారు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకి వార్షిక పరీక్ష ఫీజు చెల్లించడానికి రేపటి(మంగళవారం)తో గడువు ముగియనుంది. రూ. 100 అపరాధ రుసుంతో ఈ నెల 27 నుంచి పరీక్ష ఫీజును స్వీకరించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకి సంబంధించి వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షల ఫీజు చెల్లించడానికి ఈ నెల 5న షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు జారీ చేసింది. ఈ నెల 26 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా పరీక్ష ఫీజును చెల్లించడానికి అవకాశం కల్పించారు. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల పరీక్ష ఫీజును ప్రభుత్వమే భరిస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 1500 ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థులు ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని 424 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మొదటి, ద్వితీయ సంవత్సరంలో కలిసి సుమారు 1.80 లక్షల మంది మాత్రమే విద్యార్థులు ఉంటారు. వారు కాకుండా ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థులు సుమారు 4 లక్షలకిపైగా ఉంటారు. వారి నుంచి ఫీజు వసూలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 5న పరీక్ష ఫీజు చెల్లించడానికి ఇంటర్‌బోర్డు తేదిలను ప్రకటించింది. ఈ నెల 6 నుంచి 26 వరకు అపరాధరుసుం లేకుండా పరీక్ష ఫీజును చెల్లించడానికి అవకాశం కల్పించారు. అపరాధ రుసుం రూ. 100తో ఈ నెల 27 నుంచి డిసెంబర్ 4 వరకు, రూ. 500తో డిసెంబర్ 5 నుంచి 11 వరకు రూ. 1000తో డిసెంబర్ 12 నుంచి 18 వరకు అవకాశం కల్పించగా.. రూ. 2000 అపరాధ రుసుంతో డిసెంబర్ 19 నుంచి 27 వరకు చెల్లించడానికి అవకాశం కల్పించారు. అయితే ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 శాతం మంది విద్యార్థులు ఫీజు చెల్లించినట్లు తెలుస్తోంది. ఫీజు చెల్లించడానికి మరో రెండు రోజులే సమయం ఉండటంతో.. విద్యార్థులు ఫీజు చెల్లించడానికి గడువును పెంచే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరో వారం రోజులపాటు పెంచే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో సుమారు 9.50 లక్షల నుంచి 9.80 లక్షల మంది పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఆస్పత్రి అంటే భయం కాదు.. భరోసా

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్, నవంబరు 24, ప్రభా తవార్త:** ఆసుపత్రులంటే భయపడే పరిస్థితి ఉన్న ఈరోజుల్లో భయం వద్దు... ఆసుపత్రి అంటే భరోసా కల్పించేలా చూడాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం నగరంలో ఒక ప్రైవేటు ఆసుపత్రికి సంబంధించిన ఫ్యామిలీ కార్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్‌తో పాటు డాక్టర్ అనిల్ క్రిష్ణ, డాక్టర్ శరత్‌రెడ్డి, డాక్టర్ క్రిష్ణ ప్రసాద్, హరికృష్ణ, బుల్లితెర హీరో శ్రీరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రులకు సంబంధించిన ఫ్యామిలి కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఫ్యామిలి కార్డులు ఉన్న కుటుంబ సభ్యులందరికీ 15 నుండి 50 శాతం వరకు ఆసుపత్రి బిల్లులో డిస్కౌంట్ ఇస్తుండటం శుభపరిణామం. ఆసుపత్రికి భారమైనప్పటికీ రోగులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్న ఆసుపత్రి యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. 12 సంవత్సరాల క్రితం నాకు గుండెపోటు వచ్చి కుప్పకూలితే కరీంనగర్‌లో ఒక ఆసుపత్రికి తీసుకెళ్లారని అన్నారు. ఆ ఆసుపత్రిలో ఉన్న డాక్టర్ నేను బతకడం కష్టమని చెప్పారు. కానీ ఇక్కడున్న డాక్టర్ శరత్ నాకు ప్రాణం పోశారని అన్నారు. మళ్లీ పునర్జన్మ ఇచ్చారన్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ....నేను ఆయన పేషెంట్‌నే. ఈరోజు మీ ముందు నేను మాట్లాడుతున్నానంటే దానికి కారణం డాక్టర్ శరత్, డాక్టర్ సాహు కారణం అన్నారు. 2012లో కరీంనగర్‌లో ర్యాలీ చేస్తుండగా గుండెపోటు వచ్చింది. ఆసుపత్రికి తీసుకొస్తే మీ అబ్బాయి బతకడం కష్టం, ఇంటికి తీసుకెళ్లండని డాక్టర్లు మా అమ్మకు చెప్పారు. అప్పుడు మా సిస్టర్ డాక్టర్ సౌమ్య, డాక్టర్ శరత్‌కు ఫోన్ చేసి విషయం చెప్పింది. వెంటనే ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాహుతో మాట్లాడారు. 3, 4 గంటలపాటు కష్టపడి నన్ను బతికించారు. ఇది నాకు పునర్జన్మ. దీనికి కారణం డాక్టర్ శరత్, డాక్టర్ సాహుయే. చాలా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాలంటే ప్రజలు భయపడు తున్నారని అన్నారు. ఈరోజు కూడా నా దగ్గరకు నాకు తెలిసిన వ్యక్తి వచ్చి ఫలానా ఆసుపత్రిలో మా అమ్మను చేర్పించాను. తొలుత రూ.3 లక్షల ఖర్చయతదని చెప్పి, ఇప్పుడు 16 లక్షలు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు. ఆసుపత్రి సిఎండి, డైరెక్టర్ డాక్టర్ అనిల్ కృష్ణ, డాక్టర్ శరత్ రెడ్డి మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుండి వచ్చిన బండి సంజయ్ కష్టపడి పైకొచ్చిన నాయకుడు. మాస్ లీడర్ అన్నారు.

# కొత్తగా 1,389 బస్సులు కొనుగోలు చేసిన టిఎస్ఆర్టీసీ

### క్రమంగా పెరుగుతున్న మహాలక్ష్మిల సంఖ్య

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త :** గత ఏడాది డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు టీ ఆర్టీసీ 1389 కొత్త బస్సులను కొనుగోలు చేసింది. మొదటి విడతలో మహబూబ్‌నగర్, కరీనంగర్, ఖమ్మం, వరంగల్, ఉమ్మడి జిల్లాల్లోని మహిళల స్వయం సహాయక బృందాలకు అద్దె బస్సులను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లో మండల సమాఖ్యను ఒక్కటి చొప్పున అద్దె బస్సులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోనున్నారు. ఈమేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ టీజీ ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా కొత్త బస్సుల కొనుగోలు, లాజిస్టిక్స్, ఆర్థిక పరమైన అంశాలపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంను ఆర్టీసీ సమర్థంగా అమలు చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ పథకంలో భాగంగా ఈనెల 20 వరకు 111 కోట్ల జీరో టికెట్లను సంస్థ జారీ చేసింది. ఫలితంగా రూ.3747 కోట్లను మహిళలు తమ ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకున్నారు. ఈ పథకానికి సంబంధించిన మొత్తం నిధులను రీయింబర్స్‌మెంట్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం టీజీ ఆర్టీసీకి ఎప్పటికప్పుడు చెల్లిస్తోంది. కాగా, మహాలక్ష్మి పథకం కారణంగా గతంలో నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల్లోకి వెళ్లింది. ఈ పథకం అమలుకు ముందు 69 శాతంగా ఉన్న ఆక్యుపెన్సీ రేట్ ప్రస్తుతం 94 శాతానికి పెరిగింది.

25-11P[illegible]g7exHMNWJQE.qxd:25-11P[illegible]g7exHMNWJQE.qxd 01/01/01 9:53 AM Page 1



# వరి కంటే ఇతర పంటలే నయం

**తక్కువ పెట్టుబడి, సాగునీరు**
**రైతుకు ఎక్కువ నికరలాభం**
**ఉద్యాన శాఖ నివేదిక వెల్లడి**

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త :** తెలంగాణలో వరి పంట సాగు కన్నా ఇతర పంటలే రైతులకు కలిసివచ్చే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. వరి సాగుకు నీరు, ఖర్చులు, ఎరువులు, పురుగు మందులు తదితర వాటికి కింద ఎక్కువ ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని, అదే కూరగాయలు, వాణిజ్య పంటల సాగు అయితే అవన్నీ మిగులు తాయని ఉద్యాన శాఖ ఒక నివేదికలో వెల్లడించింది. ఎకరం పొలంలో వరి సాగుకు అవసరమయ్యే నీటితో సీతాఫలం పంటను 7.50 ఎకరాల్లో వేయవచ్చని ఉద్యాన శాఖ ఒక నివేదికలో వివరించింది. సీతాఫలం సాగుకు ఎకరానికి 57,900 రూపాయలు ఖర్చవుతుండగా, దిగుబడి అయితే 65 నుండి 75 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుంది. అయితే సీతాఫలంపై ఎకరం పొలానికి 2.80 లక్షల రూపాయల మేర ఆదాయం వస్తుంది.

దీంతో ఖర్చులు పోను నికర ఆదాయం రైతుకు ఎకరానికి 2.20 లక్షల రూపాయలు మిగులుతుంది. అదే వరి పంటను సాగు చేస్తే ఎకరానికి నికర ఆదాయం 12,500 రూపాయలు మాత్రమే వస్తుందని ఉద్యాన శాఖ పేర్కొంది.

వరి సాగుకు ఎకరానికి రోజుకు 60 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, 25 వేల రూపాయల వరకూ ఈ పంట సాగుకు ఖర్చవుతుంది. అలాగే పత్తి సాగుకు అయితే ఎకరానికి రోజుకు 28 వేల లీటర్ల మేర సాగు నీరు అవసరం ఉండగా, ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున ఖర్చవుతుంది. నికర ఆదాయం 14 వేల రూపాయలు రైతుకు మిగులుతుంది. అల్లం సాగుకు ఎకరానికి రోజుకు 32 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, సాగు వ్యయం 69 వేల రూపాయలు అవుతుందని, ఖర్చులు పోను నికర ఆదాయం 2,16,000 రూపాయలు ఉంటుందని, బెండకాయల సాగుకు ఎకరానికి 32 వేల లీటర్ల సాగు నీరు అవసరం ఉండగా, 50 వేల రూపాయలు ఖర్చవుతుండగా 1,03,000 రూపాయలు నికర ఆదాయం లభిస్తుంది.

ఈ విధంగా పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు వంటి ఏ ఇతర పంటలు తీసుకున్నా వరి పంట కన్నా తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం సంపాదించ వచ్చని తేల్చిచెప్పింది.

## రాష్ట్రంలో రూ.938కే విద్యుత్ మీటరు

**నెలాఖరుతో ముగియనున్న గడువు**



**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెలాఖరు నాటికి 938 రూపాయలకే విద్యుత్ మీటరు ఏర్పాటు చేసుకునే గడువు ముగియనుంది. రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలల క్రితం దారిద్య్ర రేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం ఉన్న భవనంలో మరో అంతస్తు నిర్మించుకున్నా, అదనంగా మరో విద్యుత్ మీటరు కావాలన్నా ఇప్పటి వరకూ దారిద్య్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాల వారు 1,518 రూపాయలు చెల్లించేవారు. అయితే పేదలకు ఇది భారం అవుతుందని భావించిన ప్రభుత్వం అటువంటి కుటుంబాలకు సంబంధించిన గృహాలకు ఈ స్వల్ప మొత్తానికే మీటరును సమకూర్చుతోంది. వాస్తవానికి ఈ గడువు నెల క్రితమే ముగిసినా, ప్రభుత్వం దీన్ని ఈ నెలాఖరు వరకూ పొడిగించింది. అయితే దీనిపై విద్యుత్ శాఖ అధికారులు వినియోగదారుల్లో విస్తృతంగా ప్రచారం చేయక పోవడంతో ఈ పథకం ఉన్నట్లే అత్యధిక శాతం మంది పేద వర్గాలకు తెలియని పరిస్థితి ఏర్పడింది.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్ఎంఎంఎస్ పరీక్ష

**32,942 మంది హాజరు.. ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు**

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆదివారం నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ ఎగ్జామినేషన్ ప్రశాంతంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 174 కేంద్రాల్లో ఎన్ఎంఎంఎస్ పరీక్షను నిర్వహించినట్టు ప్రభుత్వ పరీక్షల సంచాలకులు ఏ కృష్ణారావు తెలిపారు. రాష్ట్రంలో ఎన్ఎంఎంఎస్ పరీక్షకి 34,538 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 32,942 మంది హాజరైనట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా ఎటువంటి ఘటనలు జరగకుండా ప్రశాంతంగా పరీక్షను నిర్వహించినట్టు తెలిపారు. త్వరలో ఫలితాలను విడుదల చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్‌షిప్స్ కోసం ఈ పరీక్షను ప్రతి ఏడాది నిర్వహిస్తారు. పాఠశాల స్థాయి వరకు విద్యార్థుల కోసం ఈ పరీక్షను నిర్వహించారు.

## వేసవి విద్యుత్ డిమాండ్‌కై యాక్షన్ ప్లాన్

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రానున్న వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ భారీ పెరుగుతుందని సంబంధిత సంస్థలు అంచనా వేశాయి. ఈ నేపథ్యంలో దీన్ని అధికమించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించాయి. ఇందుకు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను రూపొందిస్తున్నాయి. డిమాండ్ పెరిగినా విద్యుత్ సరఫరాలో ఎక్కడా అంతరాయాలు లేకుండా ఉండేందుకు ఈహెచ్‌టి, 33/11 కెవి సబ్ స్టేషన్లలో పవర్ ట్రాన్స్‌ఫర్మర్ల సామర్థ్యం పెంచేందుకు విద్యుతన సంస్థలు సిద్ధమవుతున్నాయి. దీంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో కొత్త పిటిఆర్‌లు ఏర్పాటు చేయనున్నాయి. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది వేసవి కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 5 శాతం మేర డిగమండ్ పెరుగుతుందని అంచనా వేస్తోంది. గత ఏడాది మార్చి 30వ తేదీన అత్యధికంగా 15497 మెగావాట్ల మేర విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఈసారి ఇది 16000 మెగావాట్లకు దాటే అవకాశం ఉందని విద్యుత్ సంస్థలు అంచనా వేస్తున్నాయి.

## నాణ్యమైన విత్తనాల్లో ధ్రువీకరణ అధికారులే కీలకం

**రాష్ట్ర ఉద్యోగుల జెఎసి ఛైర్మన్ లచ్చిరెడ్డి**

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో తెలంగాణ విత్తన ధృవీకరణ సంస్థ అధికారులే కీలకమని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వి లచ్చిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఆదివారం తెలంగాణ విత్తన ధృవీకరణ సంస్థ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఇందులో తెలంగాణ విత్తన రంగ అభివృద్ధిలో విత్తన ధృవీకరణ అధికారుల పాత్ర, ఉద్యోగుల సమస్యలు, ఇతర బెనిఫిట్స్ తదితర వాటిపై చర్చించారు. అనంతరం ఇందులో పాల్గొన్న ఛైర్మన్ మాట్లాడుతూ రైతులకు మంచి విత్తనాలు అందించడంలో కీలక భూమికి వహిస్తున్న విత్తన సంస్థ అధికారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. సంస్థ అధికారులు, ఉద్యోగులకు ఏ సమస్యతు వచ్చినా జేఏసీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విత్తన ధృవీకరణ సంస్థ అనేది ఒక చిన్న సంస్థగానే ఉందని, అయితే రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడంలో పెద్ద పాత్ర పోషిస్తోందని, అటువంటి ఈ సంస్థ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తిరుపతినాయక్, తెలంగాణ విత్తన ధృవీకరణ అధికారుల అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి జయప్రకాశ్, పెబ్బేటి మహేష్, ట్రెజరర్ పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## అప్పులబాధతో రైతు దంపతుల బలవన్మరణం



యాదప్ప, జ్యోతి (ఫైల్)

**యాలాల, నవంబరు 24, ప్రభాతవార్త:** అప్పుల భారం మోయలేక రైతు దంపతులు పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డ సంఘటన యాలాల పోలీస్‌స్టేషన్ పరిధిలో నాగసమందర్‌లో ఆది వారం చోటుచేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగసమంద ర్‌కు చెందిన మాసుల యాదప్ప ('42), భార్య మాసుల జ్యోతి (38) వ్యవ సాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కూతురు శ్రీలత (20), కుమారుడు సందీప్ (12) ఉన్నారు. రెండేళ్ల క్రితం అప్పులు చేసి కూతురు వివాహం చేశారు. మరోవైపు వ్యవసాయం కోసం కొంత అప్పులు చేశారు. అప్పులబాధ ఆర్థిక భారాలు మోయలేక మనోవేదనకు గురై ఆదివారం ఉదయం పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. గమనించిన స్థానికులు తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కూతురు ఫిర్యాదు మేరకు యాలాల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## పోటీపరీక్షల అభ్యర్థులకు టి-శాట్ పాఠ్యాంశాలు

**నేటి నుంచి ప్రారంభం.. 5 నెలలపాటు కొనసాగింపు.. సిఇఒ వేణుగోపాల్‌రెడ్డి**

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోటీ పరీక్షలకి సిద్ధమ వుతున్న నిరుద్యోగులకి టీ-సాట్ ప్రత్యేకంగా పాఠ్యాంశాలను ప్రసారం చేయనుంది. నేటి(సోమవారం) నుంచి ప్రారంభించి 5 నెలలపాటు నిరంత రాయంగా కొన సాగించ నుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను టీ-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆదివారం విడుదల చేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు తెలంగాణ స్కిల్ అకడమిక్ ట్రైనింగ్(టీ-సాట్) నెట్వర్క్ అనునిత్యం అండగా నిలుస్తోందని... పోటీ పరీక్షలు ఏవైనా...వాటికి యువతను సమాయత్తం చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. అందులో భాగంగా జనరల్ స్టడీస్ ఫర్ ఆల్.. పేరుతో అన్ని పోటీ పరీక్షలకూ ఉపయోగపడే కంటెంట్ నేడు(25వ తేదీ సోమవారం) ప్రసారం చేయాలని నిర్ణయించినట్లు వేణుగోపాల్ రెడ్డి ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి పోటీ పరీక్షకూ కంటెంట్ అందిస్తున్న టిసాట్ కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వహించే పోటీ పరీక్షలకు ఎల్లవేళలా పోటీ పరీక్షల కంటెంట్ అందించిన ఏకైక సంస్థగా పేరుతెచ్చుకుందన్నారు. పోటీ పరీక్షల అవగాహన పాఠ్యాంశాల ప్రసారాల్లో భాగంగా ఆధునిక సాంకేతిక పరి జ్ఞానంతో కూడిన 10 సబ్జెక్టులకు సంబంధించి.. సుమారు 600 ఎపిసోడ్స్.. 500 రోజులు కంటెంట్ ప్రసారం చేస్తున్నామని సీఈవో ప్రకటించారు. టి సాట్ నిపుణ ఛానల్ లో మధ్యాహ్నం 12 నుండి ఒంటి గంట వరకు.. తిరిగి సాయంత్రం 3 గంటల నుండి 4 గంటల వరకు కొనసాగుతాయి. విద్య ఛానల్‌లో అదేరోజు రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు పునఃప్రసారమౌతాయని తెలిపారు. పోటీ పరీక్షల్లో ప్రధాన సబ్జెక్టులైన తెలంగాణ ఉద్యమం, ఇండియన్ హిస్టరీ, మ్యాథ్స్, జాగ్రఫీ, పాలిటీ వంటి సబ్జెక్టులతో పాటు సోషల్ ఎక్స్‌క్లూజన్, జనరల్ ఇంగ్లీష్ వంటి ప్రత్యేక సబ్జెక్టులకు సంబంధించిన కంటెంట్ ప్రసారం చేస్తున్నామని సీఈవో వివరించారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన తాము చేస్తున్న ఈ ప్రయత్నాలు విజయవంతం కావాలంటే పోటీ పరీక్షలకు హాజరయ్యే యువత తాము ప్రసారం చేసే పాఠ్యాంశాలను సరైన విధంగా ఉపయోగించుకోవాలని వేణుగోపాల్ రెడ్డి సూచించారు.

## రాజ్యాంగం ద్వారా బానిస బతుకులకు విముక్తి

**దాన్ని మార్చే కుట్రలను తిప్పికొట్టాలి**
**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**సంగారెడ్డి బ్యూరో, నవంబరు 24, ప్రభాతవార్త:** రాజ్యాంగం ద్వారా బానిస బతుకులకు విముక్తి కలిగిందని, అటువంటి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పికొట్టాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. టీజీవో నేత జెల్ల సుధాకర్, దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) మెదక్ జిల్లా కమిటీల అధ్వర్యంలో మెదక్‌లోని ఇందిరాగాంధీ స్టేడియంలో 75 యేళ్ల రాజ్యాంగ ఉత్సవం జరిగింది. ఈ ఉత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హజరై మాట్లాడారు. కుల వివక్ష, నేరాలకు భారత రాజ్యాంగం శిక్షలు వెస్తుందన్నారు. హైకోర్టు న్యాయవాది పొన్నం దేవరాజ్‌గౌడ్ మాట్లాడుతూ మనుధర్మ శాస్త్రం రాజ్యాంగంగా చెలామణి అయి బహుజనులను చదువుకు, ఉద్యోగాలకు, రాజకీయ అధికారం, సంపద లేకుండా చెసిందన్నారు. తోటిటి మనిషిని మనిషిగా చూడ నిరాకరించిందన్నారు. టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు నరేందర్ మా ట్లాడుతూ భారత నేటికి కుల, మత వివక్షలు కొన సాగుతున్నాయన్నారు. నిద్రలో వున్న బీసీలు మెల్కోని రాజకీయ అధికారాన్ని సాధించుకోవాలన్నారు. బీసీలకు విద్య, ఉద్యో గాలలో మాత్రమే రిజర్వేషన్‌లు అమలవు తున్నాయని, చట్ట సభలలో రిజర్వేషన్‌లు లేవన్నారు. ఈ డబ్ల్యుఎస్ రిజర్వేషన్ పేరుతో ఆధిపత్య కులాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల ఉద్యోగాలను దొచుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందన్నారు. భారత రాజ్యాంగం వెలుగులో సమ సమాజ నిర్మాణానికి పునాదులు వేయాలన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయన్ని భారత రాజ్యాంగం అందించిందన్నారు. 75 ఏళ్ల భారత రాజ్యాంగ ఉత్సవాన్ని పండుగులా నిర్వహించాలన్నారు. డాక్టర్ బీఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహ కమిటీ అధ్యక్షులు గంగాధర్, బహుజన నాయకులు రాచకొండ వెంకన్న, గౌడ సంఘం నాయకులు బాల్‌రాజ్ గౌడ్, తెలంగాణ సాంఘిక గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, గిరిజన గురుకుల విద్యాలయం ఉపాధ్యాయురాలు అర్చన కులకర్ణి, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, జిల్లా కార్యదర్శి దయా సాగర్, వివిధ సంఘాల నేతలు అహ్మద్, బ్యాగరి వేణు, గరుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు బీఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించారు. ఎస్టీ గురుకుల విద్యార్థినీలు సానియా, శ్రీలతలు రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చెయించారు. రాజ్యాంగంపై నిర్వహించిన వ్యాస, క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

## హైదరాబాద్ అల్లర్లు, కర్ఫ్యూలను నియంత్రించింది టిడిపియే

**ఎన్టీఆర్‌భవన్‌లో మైనారిటీ విభాగం సమావేశంలో బక్కని నర్సింహులు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 24:** హైదరాబద్ నగరంలో అల్లర్లను, కర్ఫ్యూలకు తెలుగుదేశం ప్రభుత్వం ఫుల్‌స్టాప్ పెట్టి నిజమైన స్వాతంత్ర్యాన్ని నగర ప్రజలకు తీసుకొచ్చిందని పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయపార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు పేర్కొన్నారు. ఆదివారం ఎన్‌టిఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం మైనారిటీ విభాగానికి చెందిన నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. సయ్యద్ మతీన్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం, రాబోయే రోజులలో మైనారిటీ విభాగాన్ని బలోపేతం తదితర అంశాలను చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బక్కని నర్సింహులు మాట్లాడుతూ మైనారిటీ కార్పొరేషన్, హజ్‌భవన్ ఏర్పాటు చేయడం, హజ్ యాత్రకు అవసరమైన సదుపాయాలను కల్పించడం వంటి కార్యక్రమాలను చేసింది తెలుగుదేశం పార్టీయేనని తెలిపారు. వాజ్‌పేయి హయాంలో మైనారిటీకి చెందిన ఒక సైంటిస్ట్‌కు ఉద్యోగ అవకాశం కల్పించే విషయంలో చంద్రబాబు చొరవే సంపూర్ణంగా ఉన్నదని అన్నారు. 1994 నుంచి 2004 వరకు చంద్రబాబు తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో పక్కా గృహనిర్మాణ పథకంలో మైనారిటీలకు 3 శాతం కేటాయించి ఇచ్చామన్నారు. అలాగే మైనారిటీలకు రోషినీ, దీపం వంటి పథకాలను అమలు చేశామని, చంద్రబాబు తెలంగాణ ప్రాంతంలో అభివృద్ధి చేస్తే.. కేసీఆర్ వచ్చి ఆ అభివృద్ధిని ఇంకా ముందుకు తీసుకెళ్లకుండా మాటల గారడీతో కాలం వెళ్లబుచ్చారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఏపీలో ముఖ్యమంత్రిగా 2047 విజన్‌ను అమలు చేస్తూ పేదవారిని కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో పని చేస్తున్నారు. హైదరాబాద్‌లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభం తీసుకొచ్చే విధంగా పని చేయాలని కోరుతు న్నామని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, సామ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో రూ. లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్నారంటే దానికి చంద్రబాబు, టిడిపి చేసిన అభివద్ధియే కారణమన్నారు. మన నాయ కుడు, మన పార్టీ చేసిన అభివృద్ధియే హైదరాబాద్ నగరంలో ఎక్కడకువెళ్లినా కళ్లకు కనిపిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ మత్స్య శాఖకు అవార్డు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణకు బెస్ట్ ఇన్ ల్యాండ్ ఫిషరీస్ స్టేట్ ఫర్ ది ఇయర్-2024 అవార్డు లభించింది. రాష్ట్రంలో మత్స్య శాఖ చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కేంద్ర పశు సంవర్థక, మత్స్య, పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్ చేతుల మీదుగా రాష్ట్ర మత్స్య శాఖ డైరక్టర్ ప్రియాంక ఈ అవార్డును అందుకున్నారు. కాగా రాష్ట్రంలో 5,901 మత్స్య సహకార సంఘాలు ఉండగా, అందులో 4,12,120 మంది సభ్యులు ఉన్నారు. గత డిసెంబరులో 225 కొత్త సంఘాలను ఏర్పాట్లు చేయడం ద్వారా మరో 8,069 మంది సభ్యులను చేర్పించడం జరిగింది. ఇక బీమా పథకంలో 4.16 లక్షల మంది మత్స్యకారులకు 139.77 లక్షల రూపాయల మేర ప్రీమియం చెల్లించి వారికి అండగా నిలబడింది. అంతేకాకుండా మత్స్య కుంటల నిర్మాణం కోసం 2,145.44 లక్షల రూపాయల వ్యయంతో 195.94 హెక్టార్లకు అనుమతులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇదే సమయంలో మంచిర్యాల జిల్లాలో కొర్రమీను చేపల సంరక్షణ కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఐసీఏఆర్ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ అక్వాకల్చర్ సహకారంతో ఏర్పాటు చేస్తోంది. అదేవింగా రంగారెడ్డి జిల్లాలో కోహెడ్‌లో 47.03 కోట్ల రూగపయల వ్యయంతో ఆధునిక మత్స్య మార్కెట్ నిర్మాణం చేప్టింది. ఇందిరా మహిళ శక్తి పథకంలో 32 మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్‌లెట్లను మహిళా సంఘాలకు 60 శాతం మేర అందచేయనుంది.

## అమెరికా న్యూయార్క్ కోర్టులో అదానీపై లంచం కేసు..

**చర్యలు తీసుకుంటేనే అమెరికా నిజాయితీ నిలబడుతుంది: సిసిఐ జాతీయ కార్యదర్శి నారాయణ**

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** అమెరికాలోని న్యూయార్క్ కోర్టులో భారతదేశ కార్పొరేట్ దిగ్గజమైన అదానీపై లంచం కేసు నమోదయిందని భారీ కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ చెప్పారు. భారతదేశంలోలా కాకుండా అమెరికాలో జాప్యం చేయకుండా కేసులను త్వరగా పూర్తి చేస్తారని.. అదానీ అవినీతి పర్వం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోందన్నారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నుంచి ఢిల్లీ దాకా పాకిందన్నారు. వ్యాపారవేత్త అదాని భారత ప్రధాని నరేంద్ర మోడీకి కుడి భుజం లాంటివాడని.. అతనిపై అమెరికాలో కేసు నమోదయిందన్నారు నారాయణ. ఈ కేసును అమెరికన్ గవర్నమెంట్ సీరియస్‌గా తీసుకుంటుందా లేక ఆదానికి మద్దతుగా మోడీ అడ్డంపడతారా వేచి చూడాల్సి ఉందన్నారు. అమెరికా ప్రభుత్వం ఆదానీపై చర్య తీసుకుంటే అమెరికా నిజాయితీ నిలబడుతుందని.. అలాగే ఈ కేసులో మోడీ అడ్డుపడకుండా ఉంటే మోడీకి స్వచ్ఛత వస్తుందన్నారు.

## సైబర్‌నేరాలపై సామూహిక అవగాహన సదస్సులు

**ఎస్‌బిఐ ఉద్యోగులతో వంద ప్రదేశాల్లో సదస్సులు**
**డిజిట్ అరెస్టు స్కామ్ అంటూ ఉండవని చైతన్యం**




**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా పార్కులు, రైల్వేస్టేషన్, ఇండోర్‌స్టేడియం రిటైల్ ఔట్‌లెట్‌లో పంచాయతీ కార్యాలయంలో పాఠశాలలు పెన్షనర్ అసోసియేషన్ వద్ద ఆదివారం స్టేట్ బ్యాంకు ఇండియా అధికారులు సైబర్‌నేరాలు డిజిటల్ అరెస్టులపై అవగాహన సదస్సులు నిర్వహించారు. వంద ప్రదేశాలలో వెయ్యి మంది సిబ్బంది పాల్గొని ప్రజలకు సైబర్ అరెస్టులు ఉండవని తెలిపారు. ఎస్‌బిఐ కమ్యూనికేషన్ జి రామకృష్ణ ఈ మేరకు ఒక ప్రతికాప్రకటన విడుదలచేస్తూ మోసపూరిత కాల్స్, సందేశాలకు స్పందించకూడదని ప్రజలకు పెద్దఎత్తున తెలిపారు. బ్యాంకు ఎవరి ఎటిఎం నెంబరు, ఆధార్‌కార్డు, ఒటిపి వంటివి అడుగవని ఎవరికి చెప్పవద్దని బ్యాంకు సిబ్బంది సూచించారు. డిజిటిల్ అరెస్టుపై ప్రధానమంత్రి మన్‌కి బాత్ ఆడియో విడియో క్లిప్పింగ్ ప్లే చేశారు. మోసపూరిత లింక్‌లు స్వీకరించకూదని మోసగాళ్ళ ఉచ్చులో పడకూడదని వారు తెలిపారు. సైబర్ బాధితులు 1930కు ఫోన్ చేయాలని కోరారు.

## మినీఅంగన్‌వాడీల సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలి

**మినీ అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మాజీమంత్రి కెటిఆర్ సమావేశం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 24:** మినీ అంగన్వాడీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మినీ అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఆదివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను తెలంగాణ మినీ అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మి నేతృత్వంలో సమావేశమైన ఈ బృందం మినీ అంగన్వాడీల సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలోని 3,989 మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, ఈ ప్రక్రియ పూర్తిగా అమల్లోకి రాలేదని కేటీఆర్‌కు సంఘం ప్రతినిధులు వివరించారు. జనవరి నెల నుంచి మినీ అంగన్వాడీ టీచర్లకు ప్రధాన అంగన్వాడీ టీచర్లతో సమానంగా రూ.13,650 వేతనాలు చెల్లించడం ప్రారంభించినప్పటికీ, మార్చి నెల నుంచి మళ్లీ పాత వేతనం రూ.7,800 మాత్రమే అందించడంలో అసమతుల్యత నెలకొందన్నారు. దీనివల్ల మినీ అంగన్వాడీ టీచర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మినీ అంగన్వాడీ టీచర్లు ప్రధాన అంగన్వాడీ టీచర్లతో పోలిస్తే ఎక్కువ పనులు చేయాల్సి వస్తోందని, ఒక్కరే టీచర్‌గా ఉండి ఆహార పంపిణీ, పిల్లల సంరక్షణ, విద్యా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, బీఎల్‌వో డ్యూటీలు, సర్వేలు, పల్స్ పోలియో వంటి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. ఇంతైనప్పటికీ, హెల్పర్ పోస్టులు ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయని, ఇది వారి పనిభారం మరింత పెంచిందని తెలిపారు. కేంద్రాలకు సంబంధించిన బకాయిలు కూడా సమస్యలలో కీలకమని సంఘ ప్రతినిధులు వివరించారు. అంగన్వాడీ కేంద్రాల కిరాయిలు, కూరగాయల బిల్లులు, ఇతర ఖర్చులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని.. ఈ ఆర్థిక సమస్యలు టీచర్ల జీవనశైలిని ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, మినీ అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారికి కేటీఆర్ హామీ ఇచ్చారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాలను ప్రస్తావించి తగిన చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు. మినీ అంగన్వాడీల అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి చేయడంతో పాటు వేతనాలు సమానంగా చెల్లించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## నర్సింగ్ ఆఫీసర్ల రాత పరీక్ష వివాదం

**మంచి ప్రాంతంలో పోస్టింగ్ కోసం మళ్లీ పరీక్ష రాసిన ఉద్యోగులు**

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా నర్సింగ్ ఆఫీసర్స్ రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 2322 పోస్టుల భర్తీ కోసం 42244 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 40423 మంది హాజరయ్యారు. అంటే 95.69 శాతం అటెండ్ అయినట్లు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. దీంతో ఈ పరీక్షకు భారీగా కాంపిటీషన్ ఏర్పడినట్లయింది. అయితే, గురుకులాల్లో ఇప్పటికే నర్సింగ్ ఆఫీసర్లుగా వర్క్ చేస్తున్న ఉద్యోగులు కూడా మళ్లీ ఎగ్జామ్ రాయడం కొంత వివాదాస్పదంగా మారింది. మంచి ప్రాంతంలో పోస్టింగ్ వస్తుందని ఇలా చేస్తారని అధికారులు చెప్పున్నారు. ఎగ్జామ్ రాసే ఉద్యోగులు ఆయా విభాగాల హెచ్‌వోడీల నుంచి ఎన్‌వోసి తీసుకుని పరీక్ష కంటే ముందు సబ్మిట్ చేయాల్సి ఉంటుందనీ, కానీ, చాల మంది ఈ రూల్ పాటించలేదని మెడికల్ బోర్డు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. నిబంధనల ప్రకారం వీళ్ల అభ్యర్థిత్వం రద్దయ్యే అవకాశం ఉంది. గతంలో 317 జీవో ద్వారా ఇతర ప్రాంతాలకు వెళ్లిన నర్సింగ్ ఆఫీసర్లు మళ్లీ కొత్తగా పరీక్ష రాశారు. వీళ్లు కూడా ఎన్‌వోసి తీసుకోవాల్సి ఉంటుంది. ఉద్యోగం వచ్చినోళ్లే మళ్లీ పరీక్ష రాస్తూ కాంపిటీషన్ తీసుకుని వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్సైపై మహిళ లైంగిక ఆరోపణలు

**అవాస్తవమంటున్న ఎస్ఐ**

**హైదరాబాద్ (హయత్‌నగర్), నవంబరు 24, ప్రభాతవార్త:** భార్య, భర్తల మధ్య వివాదం పరిష్కరించే విషయంలో ఎస్సైపై మహిళ లైంగిక ఆరో పణలు చేస్తుండగా... సివిల్ కేసు పరిష్కారం కోసం కోర్టుకు వెళ్లమని చెప్పడంతో ఆమె అసత్య ఆరోపణలు చేస్తోందని పోలీసులు చెబు తున్నారు. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలు.. మునుగనూర్ ద్వారకానగర్‌కు చెందిన గోరు కంటి పావని తన భర్త శ్రీకాంత్ కనిపించకుండా పోయాడంటూ గతనెల 22న హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై పోలీసులు విచారణ కొనసాగించి అతన్ని ఆంధ్రప్రదేశ్‌లో కనుకున్నారు. పావని రెండో భర్త అయిన శ్రీకాంత్ ఆమెతో తాను జీవితం కొనసాగించలేనని దీని కారణంగానే తాను ఇంట్లో నుంచి వెళ్లిపోయానని పోలీసులకు తెలిపారు. కాగా... తన భర్త నుంచి కారు, బంగారాన్ని ఇప్పించాలని పోలీసులను పావని కోరింది. తన తల్లిపేరున ఉన్న కారుకు తానే ఇన్‌స్టాల్‌మెంట్లు కడుతున్నానని శ్రీకాంత్ చెబుతున్నాడు. పోలీసులు కారును పావనికి ఇప్పించారు. కారుతో పాటు బంగారం కూడా ఇప్పించాలని, తాను న్యాయవాదినంటూ పావని పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చింది. సివిల్ తగాదాలను తాము పరిష్కరించలేమని న్యాయస్థానాన్ని ఆశ్రయించమని ఎస్సై సైదులు సూచించారు. ఈక్రమంలో ఎస్సై సైదులుపై పావని లైంగిక ఆరోపణలు చేస్తోంది.

**ఆరోపణలు అవాస్తవం..**

దీనిపై హయత్‌నగర్ సీఐ నాగరాజుగౌడ్ మాట్లాడుతూ... ఎస్సైపై పావని చేస్తున్న ఆరోపణలు అసత్యమన్నారు. కేసు విచారణలో భాగంగానే ఆమెకు ఫోన్లు చేసినట్లు వివరించారు. ఆమెకు కారును సైతం అప్పగించాడని, బంగారం కూడా ఇప్పించాలని ఒత్తిడి తీసుకువస్తోందన్నారు.

25-11pg10fB.qxd:25-11pg10fB.qxd 01/01/01 10:07 AM Page 1



ఐపిఎల్ మెగా వేలంలో..

# భారత్ యువ ప్లేయర్ రిషభ్‌పై కాసుల వర్షం

అత్యధికంగా రూ.27 కోట్లకు దక్కించుకున్న లక్నో




**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)- 2025కు సంబంధించిన మెగా వేలంలో ఫ్రాంచైజీలు కోట్ల రూపాయలు విరజిమ్మి అత్యధిక రేట్లకు ఆటగాళ్లను కొనుగోలు చేశాయి. ఐపీఎల్ మెగా వేలంలో భాగంగా తొలి రోజు ఆదివారం జరిగిన వేలంలో అత్యధికంగా భారత్ యువ ఆటగాడు రిషబ్ పంత్‌కు భారీ రేటు పలికి కాసుల వర్షం కురిసింది. రిషబ్‌ను సొంతం చేసుకునేందుకు పలు ఫ్రాంచైజీలు పోటీ పడటంతో అతనిపై భారీ రేటు పలికింది. పంత్ కోసం లక్నో సూపర్ జెయింట్స్, రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీలు పెద్ద ఎత్తున పోటీ పడ్డాయి. చివరకు లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ రిషభ్‌ను ఏకంగా 27 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర దక్కించుకున్న ఆటగాడిగా నిలిచాడు. ఇక టీమిండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కూడా భారీ ధర పలికాడు. శ్రేయస్‌ను పంజాబ్ కింగ్స్ 26.75 కోట్ల రూపాయలకు సొంతం చేసుకుంది. కనీస ధర 2 కోటన లరూపాయలు ఉన్న అతడి కోసం తొలుత కోల్‌కత్తా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ పోటీ పడ్డాయి. తర్వాత పంజాబ్ కింగ్స్ రేసులోకి వచ్చింది. చివరకు 26.75 కోట్ల రూపాయలకు పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేసింది. అలాగే కనీస ధర 2 కోట్ల రూపాయలుగా ఉన్న భారత్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను 18 కోట్ల రూపాయలకు పంజాబ్ కింగ్స్ దక్కించుకుంది. మొదట్లో చెన్నూ సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ అతడి కోసం తీవ్రంగా పోటీ పడ్డాయి. మధ్యలో గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, రాజస్థాన్ రాయల్స్ కూడా అతడి కోసం పోటీగా బిడ్లను దాఖలు చేశాయి. ఆ తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీలు రంగంలోకి దిగాయి. చివరకు ఆర్‌టిఎం కార్డును ప్రయోగించి పంజాబ్ రాయల్స్ 18 కోట్ల రూపాయలకు అర్ష్‌దీప్‌ను సొంతం చేసుకుంది. అదేవిధంగా భారత్ స్టార్ బౌలర్ హైదరాబాదీ మహ్మద్ సిరాజ్‌ను 12.25 కోట్ల రూపాయలకు గుజరాత్ టైటాన్స్ కొనుగోలు చేసింది. టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ షమీని 10 కోట్ల రూపాయలకు సన్‌రైజర్స్ హైదరాబాద్ సొంతం చేసుకుంది. కాగా దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడను 10.75 కోట్ల రూపాయలకు, ఇంగ్లాండ్ బ్యాటర్ జోస్ బట్లర్‌ను 15.75 కోట్ల రూపాయలకు గుజరాత్ టైటాన్స్ కొనుగోలు చేసింది. అలాగే దక్షిణాఫ్రికా హిట్టర్ డేవిడ్ మిల్లర్‌ను 7.5 కోట్ల రూపాయలకు లక్నో సూపర్ జెయింట్స్, కనీస ధర 2 కోట్ల రూపాయలు ఉన్న మహ్మద్ షమిని 10 కోట్ల రూపాయలకు సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీలు దక్కించుకున్నాయి.

# వెస్టిండీస్ భారీ స్కోర్

## టెస్టులో బంగ్లాదేశ్‌పై 450 పరుగులు

**ఢిల్లీ:** బాంగ్లాదేశ్‌తో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో వెస్టిండీస్ 459 పరుగులతో భారీ స్కోర్ చేసి సత్తా చాటింది. ఈ తొలి టెస్టు మ్యాచ్‌లో వెస్టిండీస్ ఆటగాడు జస్టిన్ గ్రీవ్స్ అజయ్ 115 పరుగులు చేసి శతకంతో కదం తొక్కాడు. ఓపెనర్ మికైల్ లూయస్ 97 పరుగులు చేసి మూడు పరుగుల తేడాతో సెంచరీని చేజార్చుకున్నాడు. ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన అలిక్ అథనాజ్ కూడా 10 పరుగుల తేడాతో సెంచరీని మిస్ చేసుకున్నాడు. ఆఖర్లో కీమర్ రోచ్ బంగ్లాదేశ్ బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. రోచ్ 144 బంతులు ఎదుర్కొన్ని 47 పరుగులు చేశాడు.. విండీస్ ఇన్నింగ్స్‌లో కవెమ్ హాడ్జ్ 25 పరుగులు, జాషువా డసిల్వ 14 పరుగులు, జడెన్ సీల్స్ 18 పరుగులు, షమార్ జోసఫ్ 11 పరుగలతో నాటౌట్‌గా రెండంకెల స్కోర్లు చేశారు. కెప్టెన్ బ్రాత్‌వైట్ 4 పరుగులు, అల్జరీ జోసఫ్ 4 పరుగలతో సింగిల్ డిజిట్ స్కోర్లకు పరిమితం కాగా, కీసి కార్తీ డకౌటయ్యాడు. ఈ నేపథ్యంలో 144.1 ఓవర్లలో విండీస్ 9 వికెట్ల నష్టానికి 450 పరుగులు చేసి ఇన్నింగ్‌సను డిక్లేర్ చేసింది. బంగ్లాదేవ్ బౌలర్లలో హసన్ మహమూద్ 3 వికెట్లు పడగొట్టగా, తస్కిన్ అహ్మద్ 2 వికెట్లు, మెహిది హసన్ మీరాజ్ 2 వికెట్లు, తైజుల్ ఇస్లాం ఒక వికెట్‌ను దక్కించుకున్నారు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన బంగ్లాదేశ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్లు నష్టానికి 40 పరుగులు చేసింది. మహ్మదుల్ హసన్ జాయ్ 5 పరుగులు, జకీర్ హసన్ 15 పరుగులతో ఔట్ కాగా, మొమినుల్ హక్ 7 పరుగులు, షాహదత్ హొసేన్ దీపు 10 పరుగులుతో కీజులో ఉన్నారు. విండీస్ బౌలర్లలో జేడెన్ సీల్స్, అల్జరీ జోసఫ్‌కు తలో వికెట్ దక్కింది. కాగా, రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్, 3 మ్యాచ్‌ల వన్డే సరీస్, 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ల కోసం బంగ్లాదేశ్ జట్టు వెస్టిండీస్‌లో పర్యటిస్తోంది. ఈ పర్యటనలో భగంగా ప్రస్తుతం తొలి టెస్టు జరుగుతోంది.

## ఐఎస్ఎల్ ఫుట్‌బాల్ టోర్నీలో మోహన్ బగాన్ గెలుపు

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) ఫుట్‌బాల్ టోర్నీ-2024లో మోహన్ బగాన్ సూపర్ జెయింట్ జట్టు 3-0తో జంషెడ్‌పూర్ ఎఫ్‌సీపై ఘన విజయం సాధించింది. టామ్ అల్ డ్రెడ్ 15వ నముషంలో, లిస్టన్ కొలాకొ 45+2వ నిముషంలో, జెమి మెక్‌లారెన్ 75వ నిముషంలోను తలా ఒక గోల్ చేశారు. తాజా విజయంతో మోహన్ బగాన్ జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. 8 మ్యాచ్‌లాడిన ఈ జట్టు మ్యాచ్‌ల్లో గెలుపొంది, ఒక దాంట్లో ఓడింది. మరో 2 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. కాగా మరో మ్యాచ్‌లో నార్త్ ఈస్ట్ యునైటెడ్ జట్టు 2-1 స్కోరుతో పంజాబ్ ఎఫ్‌సీపై గెలుపొందింది.. నార్త్ ఈస్ట్ జట్టులో గులెర్మో ఫెర్నాండెజ్ 15వ నిముషంలోను, నెస్టర్ అల్బియక్ 18వ నిముషంలో చెరో గోల్ చేశారు. పంజాబ్ తరపున ఇవాన్నఒవొసెలెక్ 88వ గోల్‌ను సాధించాడు.

# సాత్విక్, చిరాగ్ జోడీకి చుక్కెదురు

**ఢిల్లీ:** చైనా మాస్టర్స్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో సెమీఫైనల్లో భారత్ అగ్రశ్రేణి డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టిలకు చుక్కెదురైంది. పారిస్ ఒలింపిక్స్ తర్వాత తొలిసారి బరిలోకి దిగిన ఈ జంటకు పరాజయం ఎదురైంది.



చైనాలోని షెన్‌జెన్‌లో జరిగిన ఈ టోర్నీలో నిలకడైన అటతీరు కనపరిచిన ప్రపంచ మాజీ నంబర్ వన్ భారత ద్వయానికి అనూహ్యంగా అన్‌సీడెడ్ కొరియన్ జంట చేతిలో ఓటమి కలిగింది. సాత్విక్, చిరాగ్ జోడీ 18-21, 21-14, 16-21తో కొరియా జంట జిన్ యంగ్-సియో సంగ్ జె చేతిలో పరాజయాన్ని చవి చూసింది. గంటా 14 నిముషాల పాటు జరిగిన ఈ పోరులో భారత్ ద్వయం పై చేయి సాధించినా, కీలక దశలో మాత్రం వరుసగా పాయింట్లు కోల్పోయి మూల్యం చెల్లించుకుంది. తొలి గేమ్‌లో 11-10తోను, తర్వాత 15-12తో ఆధిక్యం కనపరిచిన సాత్విక్-చిరాగ్‌లు తర్వాత వెనుకబడి గేమ్‌ను కోల్పోయారు. కానీ రెండో గేమ్‌లో అద్భుతంగా ఆడి ప్రత్యర్థులను ఓడించినప్పటికీ నిర్ణయక మూడో గేమ్‌లో కొరియన్ జోరు ముందు నిలువలేకపోయింది. కాగా గత సీజన్‌లో చైనా మాస్టర్స్ టోర్నీలో ప్రపంచ మాజీ నంబర్ వన్ డబుల్స్ జోడీ ఫైనల్ చేరి రన్నరప్‌తో సరిపెట్టుకోగా, ఈ సారి మాత్రం సెమీ ఫైనల్లోనే కంగుతింది.




# పట్టు బిగించిన భారత్

## బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో.. 161 పరుగులతో విధ్వంసం సృష్టించిన యశస్వి జైస్వాల్

## ఆస్ట్రేలియా ముందు 522 పరుగుల లక్ష్యం

**ఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా భారీ స్కోరు చేసి ప్రత్యర్థి జటు ముందు లక్ష్యానుంచింది. ఈ తొలి టెస్టులో ఆసీస్‌కు 534 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. దీన్ని అధిక మించాలంటే ఆస్ట్రేలియా 522 పరుగులను చేయాల్సి ఉంది. అయితే రెండో ఇన్నింగ్స్‌లో మూడో రోజు ఆట ముగిసే నాటికి 3 వికెట్లు నష్ట పోయి 12 పరుగులు చేసింది. కాగా ఓవర్ నైట్ స్కోరు 172/0తో మూడో రోజు ఆదివారం ఆటను కొనసాగించిన భారత్ రెండో ఇన్నింగ్స్‌ను 6 వికెట్లు నష్టానికి 487 పరుగుల స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. యశస్వి జైస్వాల్ సెంచరీ, అర్ధ సెంచరీలతో 297 పరుగులతో 161 పరుగులు, 15 ఫోర్లు, 3 సిక్స్‌లు చేసి దంచి కొట్టి మరీ విధ్వంసం సృష్టించాడు. ఇక విరాట్ కోహ్లీ 143 బంతుల్లో 100 పరుగులు చేసి 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో సెంచరీని సాధించాడు. ఇక కేఎల్ రాహుల్ 176 బంతుల్లో 77 పరుగులు, 2 ఫోర్లు చేశాడు. అలాగే నితీశ్‌రెడ్డి 27 బంతుల్లో 38 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో ఆకట్టుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ లైయన్ 2 వికెట్లు, స్టార్క్ హేజిల్ వుడ్, కమిన్స్, మిచెల్ మార్ష్ తలో వికెట్ పడగొట్టారు కోహ్లీ 16 నెలల తర్వాత టెస్టుల్లో శతకం బాదడం విశేషం. కాగా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియాకు భారత్ పేసర్లు ఆరంభంలోనే వరుస షాక్‌లు ఇచ్చారు తొలి ఓవర్‌లోనే మెక్స్వీనీ ఒక్క పరుగు కూడా చేయకుండానే బుమ్రా వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు నైట్ వాచ్‌మెన్‌గా వచ్చిన పాట్ కమిన్స్ 2 పరుగులతో సిరాజ్ బౌలింగ్‌లో స్లిప్‌లో కోహ్లీకి చిక్కాడు.
ఇక మార్నస్ లబుషేన్ 3 పరుగులు చేసే టప్పటికే బుమ్రా ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. దీంతో ఆస్ట్రేలియా 12 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాలో పడింది. దీంతో భారత్ ఈ మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించినట్లయింది. ఫలితంగా ఆస్ట్రేలియా గెలవాలంటే ఇంకా 522 పరుగులు చేయాల్సి ఉంది. కాగా భారత్ తొలి ఇన్నిగ్స్‌లో ఆలౌ ఔట్‌తో 150 పరుగులు, 2వ ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు నష్టానికి 487 పరుగులు చేసింది. ఇక ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో ఆలౌట్‌తో 104 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లు నష్టపోయి 12 పరుగులుతో కొనసాగుతోంది.

# ఐపిఒకు గజ కేపిటల్

**ముంబై, నవంబరు 24:** గజ కేపిటల్ కంపెనీ ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ఎంట్రీ ఇవ్వాలని చాలా కాలంగా వేచి చూస్తోంది. ప్రస్తుతం మార్కెట్లు అనుకూలంగా ఉండటంతో తన ఐపీవోను ఫ్లోట్ చేసేందుకు సెబి వద్ద దరఖాస్తుచేసుకుంది. ఆర్‌బిఐబ్యాంక్‌లో ఇది మొదటి ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడిదారు కావటం గమనార్హం. ఈ క్రమంలో కంపెనీ మర్చంట్ బ్యాంకర్‌గా ఐపీవోను ముందుకు తీసుకెళ్లటానికి సలహాలు, సూచనలు పొందటానికి ఐఐఎఫ్ఎల్ కంపెనీని ఎంచుకున్నట్లు తేలింది. రానున్న డిసెంబరుమాసంలో తన ఐపీవో కోసం కంపెనీ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేయాలని చూస్తున్నట్లు సమాచారం. చాలా మంది ఈ కంపెనీ ఐపీవోపై ప్రస్తు తం దృష్టిసారించారు. ఈ కంపెనీకి అనేక ప్రముఖ కంపెనీల్లో




పెట్టుబడులు ఉండటమే అందుకు కారణంగా తెలుస్తోం ది. దీనిని ఐటీ దిల్లీ పూర్వపు విద్యార్థి గోపాల్ జైన్ ప్రారంభించారు. అప్పటి నుంచి కంపెనీ నాలుగు ఫండ్స్ ద్వారా దాదాపు 500 మిలియన్ డాలర్లను సమీకరించింది. ఆ మొత్తాన్ని దాదాపు 24వివిధ కంపెనీ ల్లో పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. కంపెనీ పెట్టుబడులు పెట్టిన కొన్నికంపెనీల జాబితా ను పరిశీలిస్తే, సిఎల్ ఎడ్యుకేట్, టీమ్ లీజ్, ఆర్‌బిఐ బ్యాంక్, జాన్ డిస్టిలరీస్ ఉన్నాయి.2010లో టీమ్‌లీజ్‌లో కంపెనీచేసినరూ.75 కోట్ల పెట్టుబడిపై దాదాపు 10 రెట్లు రాబడిని అందు కుంది. 2010-2020 మధ్యకాలంలో దాదాపు మూడు సార్లు ఆర్బీఎల్ బ్యాంకులోవాటాలను గజకేపిటల్ కొను గోలు చేసినట్లు వెల్లడైంది. అలాగే జాన్ డిస్టిలరీస్‌లో వాటా లను సంస్థ అమెరికాలోని 4వ అతిపెద్ద ఆల్కహాల్ బెవరేజెస్ తయారీదారు సజెరాక్‌కు విక్రయించిందని తేలింది. దీని నుంచి కూడా భారాగానే లాభాలను ఆర్జించినట్లు సమాచారం. ఇటీవలి కాలంలో సైతం కంపెనీ అనేక కొత్తతరం కంపెనీ ల్లో భారీగానే తనపెట్టుబడులనుచేసింది. ముందు గా హోమ్‌ఫైనాన్స్ కంపెనీ వీవర్‌లో రూ.800 కోట్లు పెట్టుబడి పెట్టగా, స్టార్టప్ అంబర్‌లో రూ.175కోట్లను ఇన్వెస్ట్ చేసినట్లు వెల్లడైంది. అలాగే ఇ-కామర్స్ లాజిస్టిక్స్ సంస్థ ఎక్స్‌ప్రెస్‌బీస్‌లో మరో రూ.800కోట్లు పెట్టు బడి పెట్టినట్లు వెల్లడైంది. మంచి సంస్థలనుముందుగానే గుర్తించివాటిలో పెట్టుబడులుపెట్టడంద్వారా సంస్థ మంచి రాబడులను అందు కోవటం తో మార్కెట్లో చాలామంది ఈకంపెనీ ఐపీవో కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# 10 బ్యాంకుల్లో ఎఫ్‌డి వడ్డీ రేట్లు ఎక్కువే

**ముంబై, నవంబరు 24:** ప్రస్తుత కాలంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఇన్వెస్టర్లు విరివిగా వినియోగించాలని చూస్తున్నారు. ఇవి నిర్ధిష్ట గడువు కోసం డబ్బును పార్క్ చేయటం ద్వారా పెట్టుబడిదారులకు సురక్షితమైన రాబడిని అందిస్తాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యంలోని బ్యాంకులు అద్భుతమైన వడ్డీ రేట్లను ఆఫర్ చేస్తున్నాయి. బ్యాంకులు తమ సీనియర్ సిటిజన్ కస్ట మర్లకు అదనపు వడ్డీని కూడా అందిస్తూ ఆకట్టుకుంటున్న 10 బ్యాంకులు, వాటి వడ్డీ రేట్ల గురించి ఇప్పుడు తెలుసు కుందాం. ముందుగా ప్రైవేటు బ్యాంకింగ్ రంగానికి చెందిన డిసిబి బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు ఏడాది కాలానికి చేసి ఎఫ్‌డిపై 7.25 వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్ల కు 7.75 వడ్డీని ఆఫర్ చేస్తోంది. ఇదే క్రమంలో తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ ఒక సంవత్సరం ఎఫ్‌డిపై సాధారణ కస్టమర్లకు 7.25, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 7.75 వడ్డీని ఇస్తోంది. ఇది క్రమం లో ప్రభుత్వ యాజమాన్యం లోని కెనరా బ్యాంక్ ఏడాది కాలానికి చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్ల పై సాధారణ కస్టమర్లకు 7 శాతం వడ్డీతో పాటు సీనియర్ సిటిజన్ వినియోగదారులకు 7.5 శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. ఇక ఇదే క్రమంలో అధిక వడ్డీని ఆఫర్‌చేస్తున్న బ్యాంకింగ్‌సంస్థగా కర్ణాటక బ్యాంక్ కూడా చోటు దక్కించు కుంది. ఇది ఏడాది కాలానికి సాధారణ కస్టమర్లకు 7 శాతంతో పాటు సీనియర్లకు 7.40 శాతం వడ్డీ చెల్లిస్తోంది. 7 శాతం వరకు వడ్డీ ఆఫర్ ఇక్కడే.. ప్రైవేటు బ్యాంకింగ్ సంస్థ డ్యుయిష్ బ్యాంక్ తన సాధారణ సీనియర్ సిటిజన్ కస్టమర్లకు సంవత్సరం ఎఫ్‌డిపై 7 వడ్డీనే అందిస్తోంది. ఇక ఆర్‌బిఎల్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు 7 వడ్డీని, సీనియర్ సిటిజన్లకు 7.5 శాతం వడ్డీని ఏడాది కాలానికి చెల్లిస్తున్నట్లు వెల్లడైంది. పబ్లిక్ సెక్టార్ కంపెనీ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన సాధారణ కస్టమర్లకు ఏడాది నీదీపై 7 వడ్డీతో పాటు సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 7.50 వడ్డీని ప్రస్తుత సమయంలో అందిస్తోంది. ఇక పెట్టుబడిదారులకు రీజనబుల్ వడ్డీ రేట్లను ఆఫర్ చేస్తున్న బ్యాంకింగ్ సంస్థల జాబితాలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన సాధారణ కస్టమర్లకు ఏడాది ఎఫ్‌డిపై 6.80, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 7.30 వడ్డీని అందుబాటులో ఉంచింది. ఇదే క్రమంలో మరో పెద్ద బ్యాంకింగ్ కంపెనీ బ్యాంక్ ఆఫ్ బరోడా తన సాధారణ కస్టమర్లకు సంవత్సరం ఎఫ్‌డిపై




6.75 వడ్డీతో పాటు సీనియర్ సిటీజన్ కస్టమర్లకు 7.25 వడ్డీ రేటును ప్రకటించింది. ఇక అత్యధికంగా వడ్డీని ఆఫర్ చేస్తున్న కంపెనీల్లో చివరి స్థానంలో నిలిచిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సాధారణ కస్టమర్లకు 6.75 వడ్డీని సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 7.25 వడ్డీని అందిస్తూ ప్రజల నుంచి భారీగా డిపాజిట్లను ఆకర్షిస్తున్నాయి.

# యుపిఐ కస్టమర్లకు డేంజర్ బెల్స్




**న్యూఢిల్లీ, నవంబరు 24:** డిజిటల్ పేమెంట్స్‌లో అత్యధికం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయి. గూగుల్‌పే, ఫోన్‌పే, పేటీఎం ఇలా రకరకాల యాప్స్‌ను ఉపయోగిస్తున్నారు. అయితే అంతా బాగానే ఉంది కానీ.. యూపీఐ యాప్స్‌ను ఎక్కువగా ఉపయోగించం వల్ల చిక్కుల్లో పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ మొత్తంలో యూపీఐ లావాదేవీలు చేసే వారిపై ఆదాయపు పన్ను విభాగం నిఘా పెడుతోంది. బ్యాంక్ అకౌంట్‌లో పరిమితికి మించి నగదు జమ కావడం, ఎక్కువ మొత్తంలో విత్‌డ్రా చేసుకున్న ఆదాయపు పన్ను దేశ అధికారులు నిఘా పెడుతున్నారు. ఇలాంటి వారికి ఇన్‌కమ్ ట్యాక్స్ నోటీసులు పంపించే అవకాశం ఉంది. దీంతో పన్నులు, పెనాల్టీలు చెల్లించాలని అధికారులు నేరుగా ఇంటికి నోటీసులు పంపించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. రోజువారీ లావాదేవీలపై నిఘా పెట్టేందుకు ఇన్‌కమ్ ట్యాక్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగిస్తున్నారు. పరిమితికి మించి ట్రాన్సాక్షన్స్ చేసే వారిపై చర్యలు తీసుకుంటున్నారు. సాధారణంగా సేవింగ్స్ అకౌంట్‌లో ఒక ఏడాది 10 లక్షల రూపాయిల లిమిట్ ఉంటుంది. ఈ లిమిట్ దాటితే వెంటనే వివరాలు ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగానికి వెళ్తాయి. ఆదాయపు పన్ను చట్టం 1961 లోని సెక్షన్ 285 బీఏ కింద బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేసేందుకు పరిమితి ఉంటుంది. అలాగే ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేసే సమయంలో సేవింగ్స్ ఖాతాలో జమ అయిన డబ్బుల వివరాలు సరిపోకపోతే మీకు ఐటీ శాఖ నోటీసులు జారీ చేస్తుంది.

మీ ప్రతిభను చూపించండి రూపొందించండి
VIKSIT BHARAT Young Leaders Dialogue
NATIONAL YOUTH FESTIVAL 2025
11, 12 January Bharat Mandapam, Delhi
మీ మాట వినిపించండి, మీరే భవిష్య నిర్ణేతలుగా
15-29 సంవత్సరాల మధ్య వయస్కుల కోసం
వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ - వికసిత భారత్ కోసం మీ ఆలోచనలను ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఎదుట ఉంచేందుకూ, దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం దార్శనికత పత్రాన్ని రూపొందించేందుకూ - మీకు లభిస్తున్న ఓ అవకాశం.
MINISTRY OF YOUTH AFFAIRS AND SPORTS GOVERNMENT OF INDIA
నడిపించడానికి
ఏమి కావాలి?
వికసిత భారత్ క్విజ్ పోటీ
25వ నవంబర్ - 5వ డిసెంబర్
cbc 47107/13/0005/2425



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 ,Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14